


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 21 మార్చి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 146

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం శుద్ధ ద్వాదశి తె.5.33, ఆశ్లేష రా.2.29 వర్జ్యం మ.2.19 నుంచి 4.03 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.10 నుంచి 10.58 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.43 వరకు

## రాజకీయాల్లో రాహుల్

# రిపీటెడ్ లాంచర్



- స్టార్టప్‌ల మాదిరిగా తయారైన కాంగ్రెస్
- థీమ్ భారత్ ఇన్నోవేట్స్ స్టార్టప్ మహాకుంభ్ అనేది దేశంలో అతిపెద్ద మొదటి స్టార్టప్

ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఒక వెంచర్ పని చేయకపోతే ఇతర మార్గాల్లోకి వెళ్లే స్టార్టప్‌ల మాదిరిగా కాకుండా.. రాజకీయాల్లో కొందరిని రిపీటెడ్‌గా లాంచ్ చేయాల్సిన అవసరం ఉంటుందని రాహుల్‌ని ఉద్దేశిస్తూ సెటైర్లు వేశారు. స్టార్టప్ మహాకుంభ్‌లో ఆయన మాట్లాడుతూ.. స్టార్టప్‌లను చాలామంది ప్రారంభిస్తారని, రాజకీయాల్లో ఆ సంఖ్య చాలా ఎక్కువగా ఉందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శనాస్త్రాలు సంధించారు.



6లో



## తెలంగాణ గవర్నర్‌గా

# సీపీ రాధాకృష్ణన్

- రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాదె
- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ
- ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా పనిచేస్తున్న రాధాకృష్ణన్

వివరాలు-3లో

## ప్రజా సేవ జనం యావ



- రాజ్‌భవన్ నుంచి రాజకీయాల్లోకి...
- దటీజ్ తెలంగాణ మాజీ గవర్నర్

వివరాలు-3లో

## పదికి తగ్గితే.. పరేషానే



3లో

- 13 ఎంపీ స్థానాలపై కాంగ్రెస్ చర్చ
- ఇప్పటికే 4 సీట్లను ప్రకటించిన అధిష్టానం
- నేడో..రేపో మిగతా అభ్యర్థుల ప్రకటన

## ఎంపి అభ్యర్థుల ఎంపికలో

# రేవంత్ మార్క్

- గెలుపు గుర్రాలపై ముఖ్యమంత్రి నజర్
- పూర్తి స్వేచ్ఛను ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టాన వర్గం
- అన్ని స్థానాలలో కాంగ్రెస్ విజయానికి కొత్త వ్యూహాలు
- కార్యకర్తలు, నేతల అభీష్టం మేరకే అభ్యర్థుల ఎంపిక
- గ్రేటర్ హైదరాబాద్‌లో విజయానికి బాటలు వేసే ప్రణాళిక
- ఓడిన చోటే గెలుపుకు సీఎం రేవంత్ ప్రయత్నాలు



3లో

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో కాంగ్రెస్ తెలంగాణలో అభ్యర్థుల ఎంపికపై సీరియస్ గా దృష్టి సారించింది. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రభావితం చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తన ముద్రను చాటుకున్నారని తెలుస్తోంది.తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ ఎన్నికలను ఎదుర్కొనడానికి ముమ్మర కసరత్తు సాగిస్తోన్నాయి. గెలుపు గుర్రాల వేటలో పడ్డాయి.

## 'ఇండి' కూటమికే విరాళాలు ఎక్కువ

- రాహుల్‌కు అమిత్‌షా కౌంటర్
- గాంధీకి కూడా రూ.1,600 కోట్లు వచ్చాయి
- 'హఫ్తా వసూలీ' ఎక్కడి నుంచి వచ్చిందో వివరించాలి
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విమర్శలు




6లో

## లోక్‌సభ ఎన్నికల మొదటి విడత

# నోటిఫికేషన్ విడుదల

తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు ఎన్నికలు

బుధవారం నాడు లోక్‌సభ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్ విడుదల అయ్యింది. తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న జరగనున్న లోక్‌సభ ఎన్నికల తొలి దశకు బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. తొలి విడత నామినేషన్ దాఖలుకు చివరి రోజు మార్చి 27. ఈ నెల 28న నామినేషన్ల పరిశీలన ఉండనుంది.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జగన్ ఐదేళ్ల పాలన

# ప్రజలకు నరకం

- బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేశ్... కుంచనపల్లి అపార్ట్‌మెంట్ వాసులతో లోకేశ్ ముఖాముఖి
- మంగళగిరి నియోజకవర్గంలో జోరుగా ఎన్నికల ప్రచారం సాగిస్తున్న లోకేశ్
- జగన్ అరాచకపాలనతో ఏపీ బ్రాండ్ దెబ్బతిందని విమర్శ
- అభివృద్ధిలో భాగస్వాములైన ఉద్యోగులనూ వేధించారని ఆగ్రహం



2లో

ఏ సీఎం అయినా తమ పరిపాలనను అభివృద్ధి కార్యక్రమంతో ప్రారంభిస్తారని, కానీ జగన్ మాత్రం విధ్వంసంతో మొదలుపెట్టారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శిం చారు. తాడేపల్లిలోని అపర్ణ అపార్టుమెంట్ వాసులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన జగన్ పాలనలో ప్రజలు ఐదేళ్లు నరకం అనుభవించారన్నారు. కుప్పం నియోజకవర్గంతో పోటీపడేలా మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గంజాయిని రాష్ట్రమంతా విస్తరించిన ఎమ్మెల్సీ అనంతబాబును ముఖ్యమంత్రి జగన్ తన పక్కన పెట్టుకున్నారని.. దీన్నిబట్టి ఆయన ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో ప్రజలకు అర్థమవుతోందన్నారు.

## ఉస్తాద్ టీజర్‌కు అనుమతులు


# తప్పని సరి

- పవన్ సినిమాపై ఎన్నికల కమిషన్ స్పష్టీకరణ
- ఉద్యోగులు పార్టీ తరపున ప్రచారం చేస్తే వేటు తప్పదు
- టీజర్ పొలిటికల్ ప్రచారం తరహాలో ఉందన్న ఆరోపణలు
- ఏపీ సిఈఓ ముఖేష్ కుమార్ మీనా కీలక వ్యాఖ్యలు

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కళ్యాణ్ ), హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. రిసెంట్ గా విడుదలైన ఈ మూవీ గ్లిమ్స్ సినిమా పై మరింత హైప్ క్రియేట్ చేసేలా ఉంది.



2లో



## వైసీపీ కుట్రలు అడ్డుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలి

అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీని ఇంటికి పంపేందుకు పౌరులు బాధ్యత తీసుకుని ముందడుగు వేయాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. జనం నమ్మకం కోల్పోయిన జగన్ ఎన్నికల్లో అక్రమాలనే నమ్ముకున్నారని మండిపడ్డారు. వైసీపీ ఎన్నికల కుట్రలను అడ్డుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఏప్రిల్ 15 వరకు ఓట్ల నమోదుకు ఉన్న అవకాశాన్ని యువత వినియోగించుకోవాలన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులతో వైసీపీ అక్రమాలకు చెక్ పెట్టాలని సూచించారు. డబ్బు పంపిణీ, ఓటర్లను ప్రలోభ పెట్టడం, ప్రభుత్వ ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయించడం, ప్రత్యర్థి పార్టీలపై తప్పుడు ప్రచారం చేయడం వంటి కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి తప్పును యాప్ ద్వారా అత్యంత సులభంగా ఈసీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని చెప్పారు. యువత తమ భవిష్యత్ కోసం సమర్థవంతమైన నాయత్వాన్ని గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# ఉస్తాద్ టీజర్‌కు అనుమతులు తప్పని సరి

● పవన్ సినిమాపై ఎన్నికల కమిషన్ స్పష్టీకరణ ● ఉద్యోగులు పార్టీ తరపున ప్రచారం చేస్తే వేటు తప్పదు ● టీజర్ పొలిటికల్ ప్రచారం తరహాలో ఉందన్న ఆరోపణలు ● ప్రధాని పర్యటనలో భద్రతపై జిల్లా ఎస్పీలు వివరణ ఇవ్వాలి ● ఏపీ సిఈఓ ముఖేష్ కుమార్ మీనా కీలక వ్యాఖ్యలు



విజయవాడ.... : టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కళ్యాణ్ ), హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. రిసెంట్ గా విడుదలైన ఈ మూవీ గ్లిమ్స్ సినిమా పై మరింత హైప్ క్రియేట్ చేసేలా ఉంది. ముఖ్యంగా గాజు పగిలేకొద్దీ పదునెక్కుద్ది .. గ్లాస్ అంటే సైజు కాదు.. సైన్యం.. కనిపించని సైన్యం అని పవన్ కళ్యాణ్ చెప్పే డైలాగ్స్ ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించేలా ఉన్నాయి. అంతేకాదు ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు కూడా జనసైనికులు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే, తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా టీజర్ పై తాజాగా ఏపీ సిఈఓ ముఖేష్ కుమార్ మీనా కీలక వ్యాఖ్యలు చేశారు. టీజర్ పొలిటికల్ ప్రచారం తరహాలో ఉంటే ఈసీ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే పలు విషయాలను ప్రస్తావించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘన అంశాలను సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రభుత్వ స్థలాల్లో 1.99 లక్షల హోర్డింగులు, ప్రైవేట్ స్థలాల్లో 1.15 లక్షల హోర్డింగులు తీసేశామని వెల్లడించారు. గత మూడు రోజులుగా 3.39 కోట్ల విలువైన మద్యం, నగదు అక్రమ రవాణను అరికట్టామని.. వాటిని సీజ్ చేశామని తెలిపారు. నిన్నటి వరకు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన 46 మంది వలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. స్వయంగా ఏదైనా పార్టీకి అనుకూలంగా ఉద్యోగులు వ్యవహరిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ప్రధాని సభలో భద్రతా వైఫల్యం అంశం మా పరిధిలోకి రాదని వెల్లడించారు. తనకు వచ్చిన కంప్లైంటుని హోం శాఖ కార్యదర్శికి పంపానని.. ఆయన దర్యాప్తునకు ఆదేశించారని తెలిపారు. ప్రకాశం, నంద్యాల, పల్నాడు జిల్లాల్లో రాజకీయ హింస జరిగిందని.. ఆళ్లగడ్డ, గిద్దలూరులో హత్యలు జరిగాయని..మాచర్ల లో కారు తగుల బెట్టారని అయితే, ఈ మూడు జిల్లాల ఎస్పీ లను ఈ విషయాలపై వివరణ కోరామన్నారు. రేపు సాయంత్రం 4 గంటలకు ఈసీ కార్యాలయంలో సీఈవో వద్ద హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. హత్యలు, హింస ఎలా జరిగింది? ఎవరి పాత్ర ఉందనే దానిపై వివరణ తీసుకుంటామన్నారు. ఇలాంటి హింసకు ఇప్పుడే అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.

## చంద్రబాబు రాజకీయ వికలాంగుడన్న పెద్దిరెడ్డి
## అంత అహంకారమా?



గుంటూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి :టీడీపీ అధినేత చంద్రబాబు పొత్తులు లేకుండా నిలబడలేడని, చంద్రబాబు ఓ రాజకీయ వికలాం గుడు అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. చంద్రబాబు వికలాంగుడు అంటూ చేసిన వ్యాఖ్యలను పెద్దిరెడ్డి వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాఫియాల పొత్తు లేకుండా పెద్దరెడ్డి నిలబడలేడు అని విమర్శించారు. స్వేచ్ఛగా పోలింగ్ జరిగితే పెద్దిరెడ్డి పుంగనూరులో ఓడిపోతాడని వెల్లడించారు. హత్యాకాండ బాధితుల కారణంగా పెద్దిరెడ్డే వికలాంగుడౌతారేమో అని అచ్చెన్న వ్యాఖ్యానించారు. వైసీపీకి అంత సత్తా ఉంటే పొత్తులపై ఎందుకు విషం కక్కుతున్నారు? అని ప్రశ్నించారు. చంద్రబాబు రాజకీయ వికలాంగుడంటూ పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి అహంకార పూరితంగా నోరుపారేసుకున్నాడు. పెద్దిరెడ్డి ఎన్నో హత్యలు చేయించాడు. ఈ హత్యలకు బలైన కుటుంబాల చేతుల్లో ఎప్పుడో ఒకప్పుడు పెద్దిరెడ్డి వికలాంగుడౌతాడేమోనని అతని అంతరాత్మ చెబుతున్నట్టున్నది. అందుకే పెద్దిరెడ్డి తన స్థితిని చంద్రబాబుకు అంటగట్టి నోరుపారేసుకుంటున్నాడు. రౌడీలు, మాఫియాలు, కళంకిత పోలీసుల పొత్తు లేకుండా పెద్దిరెడ్డి పుంగనూరులో గెలవలేడనేది కొండంత సత్యం. అందుకే 700 మందిపై అక్రమ కేసులు పెట్టించాడు. ప్రతిపక్ష నేతల ఇళ్లు, కార్యాలయాలు ధ్వంసం చేయించాడు.

# పిఠాపురంలో జనసేనకు భారీ షాక్ : వైసీపీలోకి శేషకుమారి



గుంటూరు నుంచి 'సూర్య' ప్రధాన ప్రతినిధి : కాకినాడ జిల్లాలోని పిఠాపురంలో జనసేనకు భారీ షాక్ తగిలింది. జనసేన పార్టీ మాజీ ఇంచార్జి మాకినీడి శేషకుమారి వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఆమె వైఎస్సార్‌సీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో జనసేన తరపున పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శేషకుమారి పోటీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి. మిథున్‌రెడ్డి, పిఠాపురం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త వంగా గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాకినీడి శేషకుమారి మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికలలో 28 వేల ఓట్లు తనకు వచ్చాయని తెలిపారు. పవన్ పార్టీకి ఒక నిబద్ధతనేదే లేదు. పవన్‌ను జనం నమ్మే పరిస్థితి లేదు. జనసేనకి అసలు విధివిధానాలే లేవు. పిఠాపురం ప్రజల మనోభావాలను పవన్ అర్థం చేసుకోలేదు.

జనాసేనలో అనేక సమస్యలు, ఇబ్బందులు ఉన్నాయి. సీఎం జగన్‌తో అసలు పవన్‌ను ఎవరూ పోల్చుకోరు. సీఎం జగన్ స్థాయి వేరు. పవన్ చెప్పే సిద్ధాంతాలు మైకుల ముందే పరిమితం. ఆచరణలో ఏమీ చేయరని తెలిపారు.

***నన్ను జనసేనలోకి రమ్మనటం పవన్ అవివేకం : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత***

డబ్బులతో రాజకీయం చేయాలని పవన్ అనుకుంటున్నారని పిఠాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత అన్నారు. ఆమె బుధవారం మీడియాతో మాట్లాడారు. మేము గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసే ఓట్లేయమని అడుగుతాం. కావు కుల మహిళా నేతగా పిఠాపురంలో నాకు మంచి ఇమేజ్ ఉంది. నాకు బంధువులు, స్నేహితులు పిఠాపురంలో చాలా ఎక్కువ. నన్ను తన పార్టీలోకి రమ్మనటం పవన్ అవివేకం. పవన్‌ను కూడా నేను మా వైఎస్సార్‌సీపీలోకి రమ్మంటే బావుంటుందా?. సీఎం జగన్ మీద జనానికి నమ్మకం ఉంది. ఆయన్ను ఢీకొనలేక మిగతా పార్టీలన్నీ కలిసి పోటీ చేస్తున్నాయి. అయినా గెలుస్తామన్న నమ్మకమే వారికి లేదు. పవన్‌కు అసలు రాజకీయాలపై క్లారిటీ లేదు. జనం డబ్బులకు అమ్ముడు పోతారని పవన్ వ్యాఖ్యలు చేయటం సరికాదని వంగా గీత అన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన వంగవీటి నరేంద్ర : ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైఎస్సార్‌సీపీలోకి చేరికలు ఊపందుకున్నాయి. రోజురోజుకీ పార్టీలో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో రాధారంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు వంగవీటి నరేంద్ర వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్‌రెడ్డి, రాధా-రంగా మిత్రమండలి సభ్యులు షేక్ బాబు, ఇమ్రాన్ రజా, పి.నరేంద్ర, నాగశ్రీనివాస్ పాల్గొన్నారు.

***రంగాను హత్య చేసిన టీడీపీతో పవన్ వెళ్లడం ఏంటి : వంగవీటి నరేంద్ర***

పార్టీలో చేరిన అనంతరం వంగవీటి నరేంద్ర మీడియాతో మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు అనైతికమంటూ మండిపడ్డారు. కూటమి ఏర్పడింది ప్రజలు కోసం కాదు.. వారి స్వార్థం కోసం. ప్రజల సంక్షేమం కోసం టీడీపీ ఏనాడూ ఆలోచించలేదు. రంగాను హత్య చేసిన టీడీపీతో పవన్ వెళ్లడం ఏంటి?. పవన్ వెంట కాపులెవరూ ఉండరని వంగవీటి నరేంద్ర తేల్చిచెప్పారు.

## ఎస్సీ, ఎస్టీలే లక్ష్యంగా జగన్ మూక దాడులు



విజయవాడ నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలే లక్ష్యంగా చేసుకొని జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి మూకలు విచ్చలవిడిగా దాడులకు తెగబడుతున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ దళితులను భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా ఎన్నికల్లో ఫలితాలను తమకు అనుకూలంగా మలుచుకోవాలన్నది వైసిపి గూండాల ఆలోచనగా కన్పిస్తోందని, ఎన్నికల కమిషన్ నియమావళికి విరుద్ధంగా ప్రత్తిపాడులో వైసిపి అభ్యర్థి బాలసాని కిరణ్ కుమార్ వాలంటీర్లతో సమావేశం ఏర్పాటుచేశారన్నారు. దీనిని ప్రశ్నించేందుకు వెళ్లిన టిడిపి అభ్యర్థి, మాజీ సీనియర్ ఐఎఎస్ అధికారి అయిన బూర్ల రామాంజనేయులు వాహనంపై వైసిపి గూండాలు స్వైరవిహారం చేసి ఆయనపై దాడికి ప్రయత్నించారన్నారు. ప్రజాగళం సభకు వెళ్లాడన్న అక్కసుతో గిద్దలూరు మండలం పరమేశ్వరనగర్ కు చెందిన గిరిజనుడు మునయ్యను నిన్న వైసిపి గూండాలు గొడ్డలితో అత్యంత దారుణంగా నరికి చంపారన్నారు. ఆ ఘటన జరిగి 24గంటలు గడవకముందే ప్రత్తిపాడులో దళితుడైన టిడిపి అభ్యర్థి రామాంజనేయులు వాహనాన్ని ధ్వంసంచేసి ఆయనపై హత్యాయత్నానికి తెగబడ్డారని, ఎన్నికల నియమావళిని అతిక్రమించడమంటే బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడమే అన్నారు. అదేమని ప్రశ్నించిన రామాంజనేయులుపై దాడికి పాల్పడటం దారుణమని, ప్రత్తిపాడులో రామాంజనేయులుపై దాడిచేసిన వైసిపి గూండాలపై కేసులు నమోదు చేసి, కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వాలంటీర్లపై ఈసీ కొరడా.. 30 మంది డిస్మిస్!

● నలుగురు డీలర్లపై వేటు ● వైసీపీకి అనుకూలంగా ఆర్టీసీ ఉద్యోగి ప్రచారం ● మరికొంతమంది ఉద్యోగుల తొలగింపు



ఎన్నికల సంఘం (ఈసీ) ఆదేశాలు, ప్రవర్తనా నియమావళిని బేఖాతరు చేస్తూ వైసీపీ అనుకూల ప్రచారం చేస్తున్న కొంతమంది వాలంటీర్లు, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ సిబ్బందిని అధికారులు డిస్మస్ చేశారు. వైసీపీ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ఒక్కరోజే 30 మంది వాలంటీర్లను ఉన్నతాధికారులు డిస్మిస్ చేశారు. అనుమతి లేకుండా హెడ్క్వార్టర్లు విడిచి వెళ్లకూడదని పలుచోట్ల ఆదేశాలిచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలంలో వైసీపీ శ్రేణులు నిర్వహించిన సిద్ధం గ్రామస్థాయి సభలో మేమూ సిద్ధమే అంటూ పాల్గొన్న 16 మంది గ్రామ వాలంటీర్లను అక్కడి అధికారులు డిస్మిస్ చేశారు. ఇరుసుమండ, మొసపల్లి గ్రామాలకు చెందిన 16 మంది వాలంటీర్లను తొలగించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధి గోనెగండ్ల మండలం వేముగోడు గ్రామంలో వైసీపీ నిర్వహించిన మేము సిద్ధం-మా బూత్ సిద్ధం కార్యక్రమంలో పాల్గొన్న ఏడుగురు వాలంటీర్లపై గ్రామస్థులు అక్కడి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడి అధికారులు వాలంటీర్లు బాలకృష్ణారెడ్డి, బాకర్బీ, అపర్ణ, కామాక్షి, పుష్పవతి, లక్ష్మన్న, మద్దిలేటిని విధుల నుంచి తొలగించారు. ఎమ్మిగనూరు 29వ వార్డులో వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసిన వాలంటీరు నరసింహులును విధుల నుంచి తొలగించారు. కర్నూలు 127వ వార్డు సచివాలయానికి చెందిన వాలంటీరు మనోజ్కుమార్ కొత్తపేట ప్రాంతంలో వైసీపీ అనుకూల ప్రచారాన్ని చేపట్టినట్టు రుజువు కావడంతో విధుల నుంచి తప్పించారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని మెళియాపుట్టిలో వైసీపీ నాయకుడు, ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓంశ్రీకృష్ణ చేపట్టిన ప్రచారంలో పాల్గొన్న వాలంటీరు ఎం.మణికంఠను విధుల నుంచి తొలగించారు. వైసీపీ కోసం ఇంటింటి ప్రచారం చేసి అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కొత్త మల్లంపేట సచివాలయం పరిధిలోని వాలంటీర్లు బోళెం ఓంకార విజయలక్ష్మి, శింగంపల్లి దుర్గాభవానిని డిస్మిస్ చేశారు. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాకలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్లు మురళిని విధుల నుంచి తప్పించారు. చిత్తూరు జిల్ల జీడీనెల్లూరు నియోజకవర్గంలోని సురేంద్రనగరంలో వైసీపీ అభ్యర్థి కృపాలక్ష్మి ప్రచారంలో వాలంటీరు రఫీ పాల్గొన్నారు. దీనిపై జనసేన నేత శోభన్బాబు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది.

***నలుగురు డీలర్లపై వేటు***

అనంతపురం జిల్లా రాయదుర్గంలో ఇటీవల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వార్డు వాలంటీరు జె. రవిని డిస్మిస్ చేశారు. పట్టణ చౌకధరల డిపో డీలర్ల సంఘం అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, డీలర్లు వంశీకృష్ణ, కృష్ణమూర్తి, రఫీక్ డీలర్షిప్లను రద్దు చేశారు.

***వైసీపీకి అనుకూలంగా ఆర్టీసీ ఉద్యోగి ప్రచారం***

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ పీసీపల్లి మండలంలోని నేరేడుపల్లి, పోతవరం, వరిమడుగు గ్రామాల్లో సోమవారం రాత్ర నిర్వహించిన ప్రచారంలో కనిగిరి ఆర్టీసీ డిపో కండక్టర్ ఓబుల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈయన వైసీపీ నాయకురాలు, పీసీపల్లి జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీకాంతం భర్త.

## సీపీఐ నారాయణకు అస్వస్థత



విజయవాడ నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి :సీపీఐ సీనియర్ నేత నారాయణ అస్వస్థతకు గురయ్యారు.. రిబ్ ఎముక విరగడంతో ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఆయనకు రెండు వారాల విశ్రాంతి సూచించారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 16న కామారెడ్డిలో జరిగిన ఓ వివాహానికి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించేందుకు వేదిక మీదకు వెళుతుండగా జారిపడ్డారు. అప్పటికి పెద్దగా ఇబ్బంది కలగకపోవడంతో అశ్రద్ధ చేశారు.అనంతరం విశాఖపట్నం మరియు చెన్నైలో జరిగిన పార్టీ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సమయంలో నొప్పి ఎక్కువ కావడంతో డాక్టర్లను సంప్రదించగా.. రిబ్ ఎముక విరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. చికిత్స చేసి పంపిస్తూ.. రెండు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని ఏఐజీ ఆసుపత్రి వైద్యులు సూచించారు. దీంతో హైదరాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు నారాయణ తెలిపారు.

## పోలీస్ అధికారులు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతున్నారు



విజయవాడ నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఏపీ పోలీస్ ఉన్నతాధికారులు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు నరేందర్ రెడ్డి, రవీంద్రరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబు , జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఈసీ ఉన్నతాధికారుల ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ చేసినట్లే ఏపీలోనూ జరుగుతోందన్నారు. డబ్బు, మద్యం అక్రమ రవాణా రిశాంత్ రెడ్డి అనే అధికారి చూస్తున్నారని బోండా ఉమ తెలిపారు. పోలీస్ అధికారి కొల్లి రఘురామ రెడ్డి లక్ష్యం తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడమేనన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని గతంలోనే అమరనాథ్ రెడ్డి , పెద్ది రెడ్డి రామచంద్రరెడ్డి ధ్రువీకరించారని బోండా ఉమ తెలిపారు.

# అవినీతిని అడ్డుకుందాం...రాష్ట్రాన్ని కాపాడుకుందాం



● ధైర్యంగా బయటకు వచ్చి న్యాయంకోసం నిలబడాలి ● రాష్ట్రం పరువు తీసిన వారిని ఇంటికి సాగనంపాలి ● టీడీపీ కార్యకర్తలకు నారా భువనేశ్వరి పిలుపు ● ఉమ్మడి కడప జిల్లాలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన ● 4రోజులు ఉమ్మడి కడప, నెల్లూరు జిల్లాల్లో పర్యటించనున్న భువనేశ్వరి ● రాయచోటి నియోజకవర్గంలో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన భువనేశ్వరి

రాయచోటి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో తిష్టవేసిన అవినీతిపరులను రాయలసీమ ప్రజలు పౌరుషంగా అడ్డుకోవాలని, వారి చేతిలో నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పార్టీ కార్యకర్తలకు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. రాయచోటి నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా కార్యకర్తలతో భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ గా పేరుపొందిన ఏపీ నేడు అప్పుల ఆంధ్రప్రదేశ్ అయ్యింది. దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని వైసీపీ ప్రభుత్వం నిలబెట్టిందన్నారు. గతంలో ఏపీలో ఉన్న పరిశ్రమలన్నీ ప్రక్కనున్న రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయని, యువతకు ఉద్యోగావకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. టీడీపీ పాలనలో ఏపీకి పెట్టుబడులు వస్తే నేడు ఆ కంపెనీలు ఏపీని వదిలిపారిపోతున్నాయన్నారు. రాష్ట్ర సచివాలయాన్ని సహా తాకట్టు పెట్టి, అప్పులు తెచ్చి ఆ అప్పులను మన నెత్తిమీద వేస్తున్నారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులను గత 5ఏళ్లుగా అనేక ఇబ్బందులకు గురిచేశారని, దేశంలోనే రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని మార్చారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు రాయలసీమ కార్యకర్తలు పౌరుషంగా బయటకు రావాలని, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నడుం బిగించాలన్నారు. ఎవరు ఎదురొచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొని పోరాడాలని, తెలుగుదేశం జెండాను ఎగరేయాలని, చంద్రబాబు ఏం చేస్తారో అవే చెప్తారన్నారు. 2024లో మన ప్రభుత్వం వచ్చిన వెంటనే యువతకు 20లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి, రైతులకు సంవత్సరానికి రూ.20వేలు పెట్టుబడిసాయం, 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు నెలకు రూ.1,500, చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సదుపాయం అందిస్తామని చంద్రబాబు చెప్పారు. మహిళలు కూడా చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో అలుపెరుగని పోరాటం చేశారు. పోలీసులు ఇబ్బందులు పెట్టినా ఎక్కడా వెనకడుగు వేయకుండా మా కుటుంబానికి అండగా నిలిచారు. ప్రతి ఒక్కరికీ మేం రుణపడి ఉంటాం. వచ్చే ఎన్నికల్లో మహిళలు కూడా తమ వంతు తెలుగుదేశంపార్టీ విజయానికి కృషి చేయాలని భువనేశ్వరి అన్నారు.





## జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజలకు నరకం



మంగళగిరి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఏ సీఎం అయినా తమ పరిపాలనను అభివృద్ధి కార్యక్రమంతో ప్రారంభిస్తారని, కానీ జగన్ మాత్రం విధ్వంసంతో మొదలుపెట్టారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. తాడేపల్లిలోని అపర్ణ అపార్టుమెంట్ వాసులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన జగన్ పాలనలో ప్రజలు ఐదేళ్లు నరకం అనుభవించారన్నారు. కుప్పం నియోజకవర్గంతో పోటీపడేలా మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గంజాయిని రాష్ట్రమంతా విస్తరించిన ఎమ్మెల్సీ అనంతబాబును ముఖ్యమంత్రి జగన్ తన పక్కన పెట్టుకున్నారని.. దీన్నిబట్టి ఆయన ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో ప్రజలకు అర్థమవుతోందన్నారు. కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్న గంజాయిని తాము అధికారంలోకి రాగానే కూకటి వేళ్లతో పెకిలించేస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులను పరిపాలన, అభివృద్ధిలోనూ భాగస్వాములు చేస్తామని లోకేశ్ తెలిపారు. జగన్ సైన్యానికి, గొడ్డలి దాడులకు ఇవే ఆఖరి రోజులు : జగన్ పార్టీకి పోయేకాలం దగ్గర పడుతున్న కొద్దీ రక్త దాహం మరింత పెరిగిపోయిందని నారా లోకేశ్ ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. ఓటమి భయంతో టీడీపీ కార్యకర్త మునయ్యను వైసీపీ సైకోలు మట్టుబెట్టారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
21 మార్చి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

## ఓటరు కోసం ఈసీ డిజిటల్ యాప్‌లు

దేశంలో సాధారణ ఎన్నికల తేదీలు ప్రకటించడంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోలాహలం ప్రారంభం మొదలైంది. ప్రజాస్వామ్యంలో ఓటరు వేసే ప్రతీ ఓటు చాలా విలువైనది. మనం జీవిస్తున్న వేగవంతమైన డిజిటల్ యుగంలో మొబైల్ అప్లికేషన్లు మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారాయి. ఓటర్లు మరియు పౌరుల ఉపయోగార్థం ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా వారి వెబ్సైట్ నందు మొబైల్ యాప్లను, వాటి ఉపయోగాలు, వాటిని ఉపయోగించే విధానం అందరికీ అర్థమయ్యే విధంగా అందుబాటు లో ఉంచడం చాలా అభినందనీయం. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు వేయ కుండా ఉండకూడదనేది ఎలక్షన్ కమీషన్ కోరుకుంటుంది. వారి వెబ్సైట్లో అందించిన సమాచారాన్ని క్లుప్తంగా చూద్దాం. సి.ఈ.సి పోర్టల్లో ఉండే అప్లికేషన్లు ఓటరుకు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అనేక రకాల అవసరాలను తీరుస్తాయి. ఓటరు హెల్ప్‌లైన్ యాప్ పౌరుల నుండి గణనీయమైన స్పందన మరియు ప్రజాదరణను పొందింది. ఈ యాప్ ద్వారా పౌరులు ఓటర్ల జాబితాలో వారి పేరును వెతుక్కోవచ్చు. ఓటు వేయడానికి అర్హత కలిగి ఉన్నారో లేదో తనిఖీ చేసుకోవచ్చు. కొత్తవారు ఓటు హక్కును పొందడానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. అప్పటికే ఓటరుగా నమోదైన వారు వారికి సంబం ధించిన కొన్ని అంశాలను సవరించుకోవచ్చు. డిజిటల్ ఫోటో ఓటర్ స్లిప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఫిర్యాదులు దాఖలు చేయొచ్చు. ఎన్నికలకు సంబంధించిన వార్తలు మరియు అప్‌డేట్‌లను పొందొచ్చు. సువిధ క్యాండిడేట్ యాప్ అనేది ఎన్నికల సమయంలో అభ్యర్థులకు నామి నేషన్ మరియు అనుమతి ప్రక్రియలో సహాయం చేయడానికి ఎలక్షన్ కమి షన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన మొబైల్ అప్లికేషన్. ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫారమ్‌లో యాప్ అందుబాటులో ఉంది. సువిధ క్యాండిడేట్ యాప్‌ను ఉపయోగించడానికి అభ్యర్థులు ఖాతాను సృష్టించి వారి ఆధారాలతో లాగిన్ చేయాలి. లాగిన్ అయిన తర్వాత అభ్యర్థులు తమ నామినేషన్ స్థితి మరి యు అనుమతిని చూడవచ్చు. ప్రచారానికి అవసరమైన అనుమతుల జాబితానుచూడవచ్చు. వారి అనుమతి అప్లికేషన్ యొక్క స్థితిని ట్రాక్ చేయ వచ్చు. అనుమతి ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసి ఆన్‌లైన్ లో సమర్పించవచ్చును. అభ్యర్థి దాఖలు చేసిన నామినేషన్ స్థితిని ట్రాక్ చేయ వచ్చును. ఇది అభ్యర్థుల సమయాన్ని ఆదా చేస్తుంది మరియు సరైన సమాచారాన్ని అందిస్తుంది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత మరియు జవాబుదారీ తనాన్ని పెంపొందించడానికి ఇది సహాయపడుతుంది. ఇది భారత ఎన్నికల సంఘం యొక్క ప్రఖ్యాత అప్లికేషన్‌లలో ఒకటి. ప్రతి రాష్ట్రం, జిల్లా - నియోజ కవర్గానికి సుమారుగా ఓటింగ్ శాతంను ప్రదర్శి స్తుంది. ఎన్నికల రకం, రాష్ట్రం, జిల్లా మరియు నియోజకవర్గాల వారీ గా డేటాను ఫిల్టర్ చేయడానికి,సోషల్ మీడియాలో డేటాను పంచుకోవడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. వోటర్ టర్నౌట్ యాప్ అనేది వివిధ ఎన్నికల కోసం ఓటర్లు ఓటింగ్ శాతాన్ని ట్రాక్ చేయడానికి ఓటర్లు మరియు మీడియా సంస్థలకు ఉపయోగకరమైన సాధనం. ఇది ఒక నిర్దిష్ట ప్రాంతం లోని ఓటింగ్ శాతాన్ని అంచనా వేయడానికి త్వరిత మరియు సులభమైన మార్గం. ఈ అప్లికేషన్ అసెంబ్లీ, పార్లమెంటరీ మరియు ఉప ఎన్నికల సమయంలో మాత్రమే యాక్టివేట్ అవుతుంది.మోడల్ ప్రవర్తనా నియమా వళి ఉల్లంఘనలను నివేదించడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు పౌరులకు వేదికను అందిస్తుంది.ఉల్లంఘన స్థానాన్ని ట్రాక్ చేయడానికి జి.పి.యస్ ని ఉపయోగిస్తుంది. ప్రత్యక్ష సంఘటనలను మాత్రమే క్యాప్చర్ చేయడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. ఫిర్యాదు పురోగతిని తెలుసుకోవచ్చు. వికలాంగులకు (పిడబ్ల్యుడి) అనుకూలీకరించిన సేవలను అందించడం ద్వారా ఓటరు గుర్తింపు మరియు నమోదు ప్రక్రియను సులభతరం చేయ డానికి భారత ఎన్నికల సంఘం కృషి చేస్తోంది. ఇది దివ్యాంగులు ఓటు వేయడానికి నమోదు చేసుకోవడానికి, వారి పోలింగ్ స్టేషన్‌ను కనుగొనడా నికి, ఓటు వేసేందుకు సహాయం చేయడానికి అనేక ఫీచర్లను అందిస్తుంది. దృష్టి లోపం ఉన్న దివ్యాంగుల కోసం వాయిస్ అసిస్టెన్స్‌ని అందిస్తుంది. వినికిడి లోపం ఉన్న పీడబ్ల్యూడీల కోసం యాప్ టెక్స్ట్-టు-స్పీచ్ అందిస్తుంది.

## పిల్లలను ఎక్కువమందిని కంటే తప్పవు తిప్పలు

చంద్రబాబు గారు " జయహో బీసీ" సభలో ఎంతమంది పిల్లలను పుట్టించుకున్నా మేమె పోషిస్తాం అన్నట్లుగా మాట్లాడాడు. పిల్లలు కనడం అనేది ఆయా తలిదండ్రుల ఇష్టం. కుటుంబం ఎంత చిన్నదిగా ఉంటే , కుటుంబం అంత సంతోషంగా ఉంటుంది. ఆర్థికంగా ఎంతో వెనుకబడిఉంది దేశము. ఇప్పటికి ప్రపంచములో జనాభాలో రెండోపెద్దదేశంగా ఉన్నాము. కానీ ఈసభలో చంద్రబాబు గారు పిల్లలను ఎక్కువమందిని కనండి అనిచెప్పటం సరి ఐననిర్ణయంకాదు. ముస్లింలకు పోటీగా హిందూ మత పెద్దలు మీరుకూడా ఎక్కువమందిని కనండి అని అన్నట్లుగాఉంది. అన్నిరకాలుగా సమస్యలతో ఉన్న ప్రజలుకు , ఎక్కువమంది పిల్లలను పోషించేశక్తి ఉన్నదా ?కనుక రాష్ట్రప్రజల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకుని ఆప్రకటనను ఉపసంహరించుకుంటే బాగుంటది. ఎంతచిన్న కుటుంబం అయితే ఆకుటుంబం అంత హాయిగా చింతలులేని కుటుంబంగా ఉంటుంది. కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. ఇద్దరుముగ్గురు పిల్లలకు విద్య , వైద్యం అందించలేక కుటుంబాలు ఆస్తుల అమ్ముకుంటున్నాయి. అప్పులుచేస్తున్నై. ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువమందిని కనండి అనడం ఏమాత్రం సరిఅయినదికాదు.

– నార్నెవెంకటసుబ్బయ్య 9290617819

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**

**suryaeditpage@gmail.com**


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# సమాఖ్య స్ఫూర్తి అత్యంత అవసరం

- కేంద్రంతో సఖ్యతతోనే రాష్ట్రాల అభివృద్ధి
- భిన్నవైఖరులు అవలంబిస్తే తప్పదు అధోగతి
- కాంగ్రెస్ ముక్త్ భారత్ అని నినాదం ఇచ్చిన మోడీని పెద్దన్నగా పిలచిన రేవంత్
- రేవంత్ రెడ్డి 100 రోజల పాలనలో మెరుగుపడ్డ కేంద్ర, రాష్ట్ర సత్సంబంధాలు
- రాజకీయ స్వార్థంకు పోతే ప్రజలకు జరగనుంది తీవ్ర నష్టం



**కూర సంతోష్**
**86 86 88 31 88**

రాజ్యాంగం, భారతదేశాన్ని యూనియన్ స్టేట్స్ అని నిర్వచించింది. కేంద్ర రాష్ట్ర సంబంధాలను పలు ఆర్టికల్స్ స్పష్టం చేశాయి. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంలోని మోదీ సర్కార్ తో మంచిగానే ఉన్నారు. నోట్ల రద్దు, సాగు చట్టాల వంటి వాటికి మద్దతు ఇచ్చారు. తర్వాత కాలంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. రాష్ట్రంలో తనకు బీజేపీ శత్రువు అవుతుం దని భావించారో ఏమో కేసీఆర్.. కేంద్రం పట్ల భిన్న వైఖరి ప్రద ర్శించారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో కేంద్రంతో సంబంధాలు బలపడ్డు న్నాయి. కేంద్రంలో తన పార్టీకి బద్ధ వ్యతిరేకమైన బీజేపీ ఉన్నా, అనుకున్న పనులు సాధించుకుంటున్నారు రేవంత్. కాంగ్రెస్ ముక్త్ భారత్ అని నినాదం ఇచ్చిన మోదీతో పాటు కేంద్ర మంత్రులు రాష్ట్రం కోరిన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. చివరి నిమిషంలో రిపబ్లిక్ డే పరేడ్ కు తెలంగాణ శకటానికి పర్మిషన్ ఇవ్వడంతో పాటు కంటోన్మెంట్ లో రోడ్ల వెడల్పుకు రక్షణ భూములు కేటాయించడం వంటి ఎన్నో ఉదాహరణలు రేవంత్ రెడ్డి 100 రోజుల పాలనలో మెరుగుపడ్డ కేంద్ర, రాష్ట్ర సంబంధాలను సూచిస్తున్నాయి.

కొత్త రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కు పదేళ్ల అద్భుతమైన అవకాశం దొరికింది. అయితే ఆయన అహంకారం, లెక్కలేనితనంగా వ్యవహరించడంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగింది. అధికారం చేపట్టిన తొలి అయిదేండ్లు కేంద్రంతో సఖ్యతగానే ఉన్నారు. కొవిడ్ మహమ్మారి విజృంభించిన సమయంలో.. ఇంటి ముందు దీపం వెలిగించి... చప్పట్లు కొట్టమని ప్రధాని చెప్పినట్లు చేయటంలో తప్పేముంది అని నరేంద్ర మోదీని ప్రశంసించారు. జీఎస్టీ, నోట్ల రద్దు నిర్ణయాన్ని కూడా భేష్ అని మెచ్చుకున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు అప్పట్లో కేసీఆర్ మద్దతు పలికారు. తొలి అయిదేండ్లలో ఏకపక్షంగా ఎన్డీఏతో అంటకాగిన కేసీఆర్, రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రాజకీయ ఎజెండా మార్చుకున్నారు. జాతీయ పార్టీ పెట్టాలనే ఆలోచనలు, రాష్ట్రంలో బీజేపీ బలపడ్తోందన్న భావనతో మోదీని విభేదించటం మొదలుపెట్టారు. కానీ, ముఖ్యమంత్రిగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలను కొనసాగించాలనే తెలంగాణ ప్రయోజనాల కోణాన్ని విస్మరించారు. నిజానికి ప్రధాని రాష్ట్రానికి వచ్చినప్పుడు పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రులు స్వాగతించటం ప్రజాస్వామిక సంప్రదాయం. ప్రస్తుతం తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ లో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి ఉన్నాయి. బీజేపీతో ఈ పార్టీలకు విభేదాలు బహిరంగ రహస్యమే. కానీ ప్రధాని ఆ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు స్టాలిన్, విజయన్, మమతా బెనర్జీ స్వాగతం పలుకుతుంటారు. అభివృద్ధి కార్యక్రమాలకు కలిసి వేదిక పంచుకుంటున్నారు. మమతా బెనర్జీ తరుచుగా ఢిల్లీ వెళ్ళి మోదీతో భేటీ అయి రాష్ట్రానికి కావాల్సినవి సాధించుకుంటున్నారు. అయితే ఏదో ఒక సాకుతో ప్రధాని వచ్చినప్పుడల్లా కేసీఆర్ ముఖం చాటేశారు. దీంతో కేంద్రంతో సాధించుకోవాల్సిన అంశాలు, తెలంగాణకు అడిగి తెచ్చుకోవాల్సిన ప్రయోజనాలన్నీ దక్కకుండా పోయాయి. ఒకరకంగా చెప్పాలంటే కేసీఆర్ వ్యక్తిగత రాజకీయ ద్వేషంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగింది. అయితే కేసీఆర్కు భిన్నంగా రేవంత్ వ్యవహరిస్తుండడంతో కేంద్ర, రాష్ట్ర సంబంధాల మధ్య బంధం బలోపేతం కావడంతో రాష్ట్రానికి మేలు జరుగుతోంది. ఇటీవల మోదీ రెండు రోజులు రాష్ట్రంలో పర్యటించినప్పుడు చాలా హుందాగా ప్రవర్తించారు రేవంత్ రెడ్డి. ప్రోటోకాల్ పాటిస్తూ ప్రధానికి స్వాగతం, వీడ్కోలు పలికారు. ప్రధానిని బడే బాయి పెద్ద అన్న అని సంబోధించారు. రెండు రోజుల్లో రాష్ట్ర సమస్యలను మోదీ దృష్టికి తీసుకెళ్లారు. చివరి రోజు పెద్ద చిట్టానే వినతిపత్రం రూపంలో సమర్పించారు. కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకోబోకుండా, రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామంటున్నారు రేవంత్ రెడ్డి.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్కు వ్యతిరేకంగా ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం హోదాలో ఉన్న ఎన్టీఆర్.. కాంగ్రెస్ ప్రధాన మంత్రులు రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా హుందాగా మర్యాదపూర్వకంగా వారికి స్వాగతం పలికేవారట. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం నిర్వహించే అధినేతలకు ఉండే సంస్కారానికి అదో నిదర్శనమని ఇప్పటికీ ఆ తరం నేతలు గుర్తు చేస్తూనే ఉన్నారు. అధికారం చేపట్టిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లినప్పుడు పలువురు కేంద్ర మంత్రులను కలుసుకున్నారు. అవకాశం వచ్చినప్పుడల్లా రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి వాళ్ల ముందుంచి తన ప్రాధాన్యమేమిటో చాటుకున్నారు. అన్ని రంగాల్లోనూ కేంద్రం నుంచి నిధులు రాబట్టుకునేందుకు రేవంత్రెడ్డి దూరదృష్టితో వ్యవహరిస్తున్నట్లు వరుసగా జరుగుతున్న పరిణామాలతో అర్థమవుతోంది.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కంటోన్మెంట్ భూములు కేటాయించింది. రెండు స్కైవేల నిర్మాణానికి కేంద్ర రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిజానికి స్కైవేల నిర్మాణం కోసం 2008లోనే కేంద్రానికి రాష్ట్రం ప్రతిపాదనలు పంపింది. అప్పటి నుంచి పెండింగ్ లో ఉన్న ఫైల్ రేవంత్ రెడ్డి సీఎం కాగానే ముందుకు కదిలింది. పెండింగ్‌లో ఉన్న రక్షణ శాఖ భూముల బదిలీని త్వరగా చేయాలని జనవరి 5న ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు రేవంత్. పైవంతెనల నిర్మాణంతో ముడి పడిన సమస్యలపై లేఖ అందించడంతో సమస్యకు త్వరగా పరిష్కారం దొరికింది. 44 వ జాతీయ రహదారి లో ప్యారడైజ్ నుండి సుచిత్ర వరకు ,రాజీవ్ రహదారి లో జూబ్లీ బస్ స్టేషన్ నుండి హకీంపేట ఎయిర్ ఫోర్స్ స్టేషన్ వరకు రహదారి విస్తరణ, స్కై వేల నిర్మాణానికి అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది కేంద్ర రక్షణ శాఖ. 60 మీటర్ల వరకు రహదారి విస్తరణ చేపట్టనున్నారు. రెండు స్కైవేల నిర్మాణంతో జిల్లాల నుంచి హైదరాబాద్ వచ్చే వారి ట్రాఫిక్ కష్టాలు తీరడంతో పాటు వేగంగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది.

రేవంత్ ఢిల్లీ వెళ్లిన రెండు, మూడుసార్లు రాష్ట్రానికి మేలే జరిగింది. తెలంగాణకు అదనంగా మరిన్ని ఐపీఎస్ పోస్టులు కావాలని కేంద్ర హోం మంత్రి అమిత్షాను రేవంత్ రెడ్డి కోరారు. అది కూడా ఫలించింది. మూడేండ్లుగా రిపబ్లిక్ డే పరేడ్లో కనిపించని తెలంగాణ శకటం.. కొత్త ప్రభుత్వం చొరవతో ఈసారి వేడుకల్లో 'జయ జయహే తెలంగాణ' అంటూ తన ప్రత్యేకతను దేశానికి చాటుకుంది. నిజానికి 4,5 నెలల ముందు శకటానికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలి. అదో పెద్ద ప్రక్రియ. అయితే రేవంత్ కోరడంతో చాలా త్వరగా పర్మిషన్ దొరికింది. రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తనను ఆప్యాయంగా పలకరించారని రేవంత్ చెప్పారు. తనకు చిన్న వయస్సులోనే యూపీ ముఖ్యమంత్రిగా అవకాశం లభించిందని, వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలంటూ గో హెడ్ అని రాజ్ నాథ్ తనను ప్రోత్సహించారని రేవంత్ తెలిపారు. ఇక పీయూష్ గోయల్.. రేవంత్ వినతి పత్రం సమర్పించగానే వెంటనే సంబంధిత అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేశారు. రేవంత్, భట్టితో ముఖాముఖీగా మాట్లాడించారు. పాలమూరు%--% రంగారెడ్డి భారీ నీటిపారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి ప్రధానిని కలిసిన సమయంలోనే విజ్ఞప్తి చేశారు. తర్వాత జలశక్తి మంత్రి సమక్షంలోనూ అదే విషయం చర్చకు వచ్చినప్పుడు.. ఏ రాష్ట్రంలోనూ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వటం లేదని కేంద్రం తన స్పష్టంగా చెప్పింది. అయితే పాలమూరు%--% రంగారెడ్డి ప్రాజెక్టుకు వేరేరకంగా ఆర్థిక సాయం అందించేందుకు వీలుందని, అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని రాష్ట్రానికి సూచించారు. 2020లో గత ప్రభుత్వ హయాంలోనూ కేంద్రం అదే సూచనలు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు %ఎావీఖ్%లో ఆర్థిక సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించాలని కోరింది. అప్పటి సీఎం కేసీఆర్ కేంద్రం మాటలు ఖాతరు చేయలేదు. ప్రతిపాదనలను పంపకపోవడంతో కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి ఒక్క రూపాయి రాలేదు. కేంద్రంతో పేచీ కారణంగా కోట్లాది విలువైన తెలంగాణ సంపద గోదావరి పాలయినట్లయింది.

హైదరాబాద్ విస్తరణ, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా అవుటర్ రింగ్ రోడ్డు అవతల రీజనల్ రింగ్ రోడ్డు పనులను కొత్త ప్రభుత్వం వేగవంతం చేసింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాతో ఉన్న చిక్కుముళ్లన్నీ పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో జరిపిన చర్చలు సక్సెస్ అయ్యాయి. అన్నింటికీ కేంద్రం సానుకూలత వ్యక్తం చేయటంతో రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం పనులకు లైన్ క్లియర్ అయింది. కొత్త ప్రభుత్వం అతి తక్కువ వ్యవధిలోనే చేసిన ఈ వరుస ప్రయత్నాలన్నీ తెలంగాణ పునర్నిర్మాణ సంకేతాలుగా కనిపిస్తున్నాయి. పాలకులెవరైనా సరే... రాజకీయాలకు మించి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలనే విజ్ఞత, అంతకు మించిన విశాల దృక్పథం, దూరదృష్టితోనే వ్యవహరించాలి. కానీ, స్వార్థపూరితంగా, సంకుచితంగా ఒంటెత్తు పోకడలకు పోతే వాళ్లకు పోయేదేమీ ఉండదు. చివరకు నష్టపోయేది ప్రజలే.

కేసీఆర్ ఎప్పుడు ఏం చేస్తారో, ఎలా ఆలోచిస్తారో ఎవరికి తెలియదు. రాష్ట్రానికి తొలి మహిళ గవర్నర్ తమిళిసైతో కొన్నాళ్లు సఖ్యతతో ఉన్నారు. ఆ తర్వాత ఆమెను పట్టించుకోలేదు. గవర్నర్ రాజ్యాంగబద్ధ పదవి. రాజ్యాంగపరంగా గవర్నర్ కు ఉన్న హక్కులు గుర్తించలేదు కేసీఆర్. దీంతో అధికారులు కూడా గవర్నర్ పై వివక్ష ప్రదర్శించారు. తమిళిసై జిల్లాల పర్యటనలో ప్రోటోకాల్ పాటించలేదు. దీంతో గవర్నర్ కూడా రాజ్యాంగ పరిధిలోనే కేసీఆర్ తో ఆట ఆడుకున్నారు. గతంలో వరుసగా రెండుసార్లు గవర్నర్ కోటా కింద అప్పటి ప్రభుత్వం నామినేట్ చేసిన ఎమ్మెల్సీలను తిరస్కరించారు. అయితే ఇటీవల రేవంత్ సర్కార్ నామినేట్ చేసిన టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్ పేర్లను కొర్రీలేమీ పెట్టకుండా క్లియర్ చేశారు. బీఆర్ఎస్ లీడర్లు వేసిన కోర్టు కేసు కారణంగా ఈ నియామకాలు ఆగిపోయాయి. (ఇది వేరే విషయం.) తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాల్లోనూ ప్రభుత్వం సిఫారసు చేసిన పేర్లనే గవర్నర్ ఆమోదించారు. గతంలో తెలంగాణ సెక్రెటేరియట్కు రాజ్భవన్కు మధ్య అఘాతం పెరిగింది. రిపబ్లిక్ డే, ఇండిపెండెన్స్ డే నాడు గవర్నర్ ఆతిథ్యమిచ్చే ఎట్ హోం కార్యక్రమానికి కూడా అప్పటి ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లకుండా దూరంగా ఉన్నారు. కానీ.. కొత్త ప్రభుత్వం వచ్చీ రాగానే ప్రజాస్వామిక సంప్రదాయాల పునరుద్ధరణ జరిగింది. గత రెండు నెలల్లోనే ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి పలుమార్లు రాజ్భవన్కు వెళ్లి.. మర్యాద పూర్వకంగా గవర్నర్తో భేటీ అయ్యారు. ఎట్ హోం నాడు ముఖ్యమంత్రి, మంత్రుల సందడితో రాజ్భవన్లో ఆహ్లాదకర వాతావరణం కనిపించింది.

చివరగా ఒక్క మాట.. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు చాలా సున్నితమైనవి. తెలివిగా లౌక్యంగా వ్యవహరిస్తే రాష్ట్రానికి మేలు చేస్తాయి. అనుకున్నంతగా కాకపోయినా కొన్ని ప్రయోజనాలైనా దక్కుతాయి. అదేమీ పట్టించుకోకుండా ముఖ్యమంత్రి వంటి వారు కేంద్రంతో ఎడముఖం పెడముఖంగా రాష్ట్రానికే నష్టం. సూర్యుడి వంటి కేంద్రంపై ఉమ్మి వేస్తే అన్న సామెత అందరికీ తెలిసిందే.

# ఏక పక్షంగాలేని ఏపీ రాజకీయం

- తారాస్థాయిలో విమర్శలు, ప్రతి విమర్శలు, వ్యక్తిగత విమర్శలు
- ధనవంతులకు, పేదలకు మధ్య యుద్ధం.. తాము సిద్ధం" అంటున్న సిఎం జగన్
- రాష్ట్రాభివృద్ధి కోసం వైసీపీని ఓడించాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు
- నమ్మేవిధంగా కనిపించని వివిధ సంస్థల సర్వేల ఫలితాలు
- సంక్షేమ పథకాలు, అభివృద్ధి, రాజధాని అమరావతి, మూడు రాజధానుల అంశాలదే ప్రధాన పాత్ర
- సామాజిక న్యాయం పాటించాం.అభివృద్ధి వికేంద్రీకరణ, మూడు రాజధాలకు కట్టుబడి ఉన్నామన్న వైసిపి



**- శిరందాసు నాగార్జున**
**9440222914**

ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు ఈ సారి ఎవరి అంచనాలకు అందని విధంగా ఉన్నాయి. వివిధ సంస్థల సర్వేల ఫలితాలు నమ్మేవిధంగా లేవు. కొన్ని ఏకపక్షంగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఆయా పార్టీల తరఫున ఆ సర్వేలు ప్రకటిస్తున్నట్లుంది. టీడీపీ బీజేపీ, జనసేనతో జతకట్టి పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ సీపీఐ, సీపీఎంల పొత్తుతో పోటీ చేస్తోంది. వైసీపీ మాత్రం గతంలో మాదిరే ఒంటరి గానే పోటీ చేస్తోంది. ఎన్నికలంటే విమర్శలు, ప్రతి విమర్శలు, వ్యక్తిగత విమర్శలు తారాస్థాయిలో వస్తుంటాయి. ఈ మధ్య కాలంలో ఏపీలో రాజకీయ విమర్శల్లో భరించలేని బండ బూతులు కూడా వచ్చేశాయి. "ఈ ఎన్నికలు ధనవంతులకు, పేదలకు మధ్య యుద్ధం.. తాము సిద్ధం" అని వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం వైసీపీని ఓడించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చారు. ఏది ఏమైనా ఈ సారి ఎన్నికల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి, రాజధాని అమరావతి, మూడు రాజధానుల అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని మనకు స్పష్టంగా తెలుస్తోంది.


వివిధ పార్టీల ఆలోచనలు క్లుప్తంగా పరిశీలించినట్లైతే.. "సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన పేదలతోపాటు క్రైస్తవులు, ముస్లింలు, బీసీలు,ఎస్టీలు, ఎస్సీలు, కాపులు, సీఎం సామాజిక వర్గంవారు, వాలంటీర్లు, సచివాలయాల సిబ్బంది మాకు ఓట్లు వేస్తారు.బీసీ, ఎస్టీ,ఎస్సీలలోని అన్ని కులాల వారిని గుర్తించి, ప్రభుత్వంలో వారికి సముచిత స్థానం కల్పించాం. ఉప ముఖ్యమంత్రి దగ్గర నుంచి రాజ్యసభ, శాసనమండలి సభ్యుల పోస్టులు, నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో సామాజిక న్యాయం పాటించాం.అభివృద్ధి వికేంద్రీకరణ, మూడు రాజధాలకు కట్టుబడి ఉన్నాం. లోక్ సభ, శాసనసభ సీట్ల విషయంలో కూడా బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమేగాక, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు, మహిళల విషయంలో కూడా సమజిక న్యాయం పాటించాం. వారికి 50 శాతం సీట్లు కేటాయించాం. ఇవే మమ్మల్ని రెండవసారి విజయతీరాలకు చేరుస్తాయి." అని వైసీపీ భావిస్తోంది. "ఉద్యోగులు, పోలీసులు, ఉపాధ్యా యులు, బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు, కాపులు, చంద్రబాబు సామాజిక వర్గం వారు, మధ్య, ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారు మాకు ఓట్లు వేస్తారు. మూడు రాజధానుల పేరుతో ఏపీకి రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితి. అమరావతితోపాటు రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. వైసీపీ పాలనలో అవినీతి రాజ్యమేలుతోంది. ఇసుక, మద్యం, మైనింగ్, గంజాయి ద్వారా వైసీపీ నేతలు కోట్ల రూపాయలు గడించారు. అన్ని వర్గాల ప్రజలకు వేధింపులు ఎక్కువైపోయాయి. పోలీసుల రాజ్యం కొనసాగుతోంది. విజన్ ఉన్న నేత చంద్రబాబు నాయుడు. అభివృద్ధి, ఉపాధి టీడీపీతోనే సాధ్యం.ఈ అంశాలే మమ్మల్ని గెలిపిస్తాయి" అని టీడీపీ నమ్మకంతో ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీని ఏపీలో పెద్దగా లెక్కలోకి తీసుకోవలసిన అవసరంలేదు. పార్లమెంట్ తలుపులు మూసి, చర్చ లేకుండా, అన్యాయంగా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ విభజించిందన్న అభిప్రాయంతో ఏపీ ప్రజలు ఉన్నారు. అలాగే, కమ్యూనిస్టుల పరిస్థితి రాష్ట్రంలో బాగా దిగజారిపోయింది. వారు ఒక్క స్థానంలో కూడా గెలిచే పరిస్థితిలేదు. రాజకీయ, సామాజిక, ట్రేడ్ యూనియన్, విద్యార్థి యూనియన్, అన్ని వర్గాలలో ఉద్యమాల తీవ్రత తగ్గడం, అత్యధిక మంది నేతల ప్రవర్తన తదితర కారణాల వల్ల సీపీఐ, సీపీఎం బాగా క్షీణించాయి.

టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తుల విషయానికి వస్తే అనేక విమర్శలు తలెత్తుతున్నాయి. బీజేపీతో పొత్తు పెట్టుకోవడం టీడీపీలో, రాష్ట్ర ప్రజలలో ఎక్కువ మందికి ఇష్టంలేదు. ఈ పొత్తువల్ల ముస్లింలు అత్యధిక మంది టీడీపీకి దూరమయ్యే అవకాశం ఉంది. ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ.. వంటి అంశాలు విషయంలో రాష్ట్ర ప్రజలు బీజేపీ అంటే మండిపడుతున్నారు. అంతే కాకుండా, వైసీపీతో బీజేపీకీ లోపాయకారి ఒప్పందం ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అనేక కేసులలో నిందితుడిగా ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి అరెస్టు కాకపోవడానికి, కనీసం కోర్టుకు హాజరుకాకపోవడానికి కూడా బీజేపీ మద్దతే కారణంగా భావిస్తున్నారు. అంతేకాకుండా, చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో మూడు పార్టీల ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగళం సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సీఎం జగన్మోహన్ రెడ్డిని ఒక్క మాట కూడా అనకపోవడం కూడా ఒక కారణంగా చెబుతున్నారు. ఇక సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ప్రకటన విషయంలో జనసేన కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కాపు వర్గం నుంచి కూడా జనసేనకు అనుకున్న స్థాయిలో మెజార్టీ లభించే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. ఆ సామాజిక వర్గం నుంచి ముద్రగడ పద్మనాభం వంటి ముఖ్యనేతలు వైసీపీలో చేరారు. ఆ ప్రభావం ఎన్నికలపై పడే ప్రమాదం లేకపోలేదు. వైసీపీ ఒంటిగా పోటీ చేస్తున్నప్పటికీ, అభ్యర్థులను మార్చడం, మళ్లీ మార్చడం, ప్రకటించడంలో జాప్యం వంటి అంశాలు ఎన్నికలలో ప్రభావం చూపే అవకాశం ఉంది. ఓట్లు వేయడానికి క్యూలలో నిలబడే ఓపిక ఉన్న పేద వర్గాలు ఎక్కువగా వైసీపీకే వేసే అవకాశం ఉంది. అయితే, ఉద్యోగ, ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారు కూడా ఓపిక చేసుకుని క్యూలో నిలబడి ఓట్లు వేస్తే టీడీపీ కూటమి లాభపడే అవకాశం ఉంది. ఓటింగ్ శాతం పెరిగితే మాత్రం టీడీపీకే ఎక్కువ అవకాశాలు ఉంటాయి. వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే, ఈ సారి ఎన్నికలు గతంలో మాదిరి ఏకపక్షంగా ఉండే అవకాశం మాత్రం లేదు. ఎవరినీ తక్కువ అంచనా వేయడానికి వీలులేదు. ఎవరి బలాబలాలు వారికి ఉన్నాయి. ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయారు. అభివృద్ధి, సంక్షేమం కంటే కులాల ప్రభావం కూడా ఎప్పటి మాదిరిగానే ఈ సారి కూడా ఉంటుంది. ఈ ఎన్నికలు చాలా పోటాపోటీగా జరుగుతాయి. మరీ అంత మితిమీరిన నమ్మకం (ఓవర్ కాన్ఫిడెన్స్) ఎవరికీ పనికిరాదు. పొగరు తలెక్కితే మాత్రం ప్రమాదం!

## సోషల్ మీడియాలో భావ ప్రకటనా స్వేచ్ఛ వికారమా? విషాదమా?

చెప్పేది మంచి అయినప్పుడు 'వినదగునెవ్వరు చెప్పిన' అన్నది కరెక్టే. ద్వేషభావము, కోపము, బాధ కలిగించనివి మరియు అసత్యాలు కానివి చెప్పడమ్మైనా, వినడమ్మైనా మంచిదే. కానీ నేడు ఆ సంస్కృతి కనపడడంలేదు. సెల్ ఫోన్ విచ్చలవిడి వాడకం మొదల్కైన దగ్గర నుండి సంభాషణల విలువ అథః పాతాళానికి దిగజారి, ఉన్నావా? తిన్నావా? పడుకున్నావా? లాంటి తేలికపదాలు, బూతు కవరింగుల డబుల్ మీనింగ్‌ల దాకా విలువలేని మాటలే వినసొంపవు తున్నాయి. 'వృథాలాపన-వృధా కాలయాపన' జరుగుతోంది. వ్యక్తిగత విషయాలు వదిలేస్తే, సామాజిక, రాజకీయ విషయాలకు సంబంధించిన వితండవాదన, విపరీధ ధోరణి, విశృంఖల సంభాష ణలు, వినలేని, రాయలేని మాటలతో కొత్తపుంతలు తొక్కుతూ జర్నలిజం పేరుతో ఫుల్ మాస్కులు తొడుక్కున్న అనేక చిన్నా చితకా యూట్యూబ్ ఛానల్స్, మిగతా సోషల్ మీడియా వేదికలు, వారు చెప్పిందే వార్త అన్నట్టు వారి వ్యక్తిగత అభిప్రాయాలను వినాల్సిందే అన్నట్లుగా ప్రజలకు విషయంలో విషాన్ని కలిపి బుర్రలోకి ఎక్కిస్తున్నారు. కొన్ని నేషనల్, మరియు లోకల్ న్యూస్ పేపర్లు, న్యూస్ ఛానల్స్ కూడా ఏదో ఒక రాజకీయ నీడలో అక్షరాలకు హంగులద్దుతూ ఆరంగులు ప్రజలకు పులిమే ప్రయత్నం చేస్తున్నాయి. యూట్యూబులో ఛానల్ ఓపన్ చేయలిగే జడపదార్థం కూడా జర్నలిజం ఆకారమ్మె, విశృంఖలతకు ప్రాకరమవుతోంది. పుంఖాను పుంఖాలుగా, ఆరోగ్యం, వైరాగ్యం, భక్తి, ముక్తి, విరక్తి, విముక్తి, రాజకీయం, అరాచకీయం ఏదైనా వారి సొంత అభిప్రాయాల కలబోతను మనకు సూక్తిముక్తావళిగా వినిపిస్తున్నాయి. ఇక నిషేధించబడ్డ శృంగారాలు, శృతిమించడాలు కూడా ప్రసారాలకు కొత్తదారులు వెతుక్కుంటూ కోరుకున్నవాళ్ళకు కనువిందు చేస్తూనే ఉన్నాయి.'

– జోస్యుల వేణుగోపాల్, 9440436806



## ఏఐ నైపుణ్యాలతో కార్మికుల జీతాలను 54% కంటే ఎక్కువ పెంపు

న్యూ డిల్లీ యమజాన వెబ్ సర్వీసెస్ (ఏ డబ్ల్యూ ఎస్), అనేది ఒక యమజాన సంస్థ, ఈరోజు అది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ) ని పూర్తిగా ఉపయోగించబడినప్పుడు, ఏ ఐ నైపుణ్యాలు మరియు నైపుణ్యం కలిగిన భారతదేశంలోని కార్మికులు అత్యధిక వేతన పెంవుదలను అనుభవిస్తున్నారు. ఐ టి (65%), మరియు పరిశోధన మరియు అభివృఎద్ధి (62%) లో కార్మికులతో 54% కంటే ఎక్కువ జీతాల పెంవును చూడగలరని చూపించే కొత్త పరిశోధనను ఈరోజు విడుదల చేసింది. పని స్థానాలలో అభివృద్ధి చెందుతున్న ఏ ఐ వినియోగ పోకడలు మరియు నైవుణ్యం అవసరాలను బాగా అర్థం చేసుకోవడానికి, ఏ ఐ నైవుణ్యాలను వేగవంతం చేయడం: భవిష్యత్ ఉద్యోగాల కోసం ఆసియా-పసిఫిక్ వర్క్ఫోర్స్ను సిద్ధం చేయడం అనే పేరుతో ప్రాంతీయ అధ్యయనాన్ని నిర్వహించడానికి ఏ డబ్ల్యూ ఎస్ యాక్సెస్ భాగస్వామ్యాన్ని నియమించింది. భారతదేశంలో 1,600 మంది కార్మికులు మరియు 500 మంది యజమానులు సర్వే చేయబడ్డారు. గణనీయమైన జీతాల పెరుగుదలతో పాటు, భారతదేశంలోని 97% మంది కార్మికులు తమ ఏ ఐ నైవుణ్యాలు తమ భావశీహయత్తు పై సానుకూల ప్రభావాన్ని చూవుతాయని ఆశిస్తున్నారు. ఇందులో ఉద్యోగ సామర్థ్యం పెరగడం మరియు కెరీర్ వురోగతి వంటివి ఉంటాయి. భారతదేశంలోని 95% మంది కార్మికులు తమ కెరీర్ను వేగవంతం చేయడానికి ఏ ఐ నైవుణ్యాలను పెంపొందించుకోవడానికి ఆసక్తిని కలిగి ఉన్నారు .




## స్వల్ప లాభాల్లో సూచీలు
### ఫెడ్ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి
● సెన్సెక్స్ 89 పాయింట్లు ● నిఫ్టీ 21 పాయింట్లు చొప్పన లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ స్వల్ప లాభాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో ఏకంగా 700 పాయింట్ల మేర చలించింది. మరోవైపు వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ నిర్ణయం ఈ రాత్రికి వెలువడనుంది. దీంతో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఫెడ్ నిర్ణయాలు రేపటి మార్కెట్ల గమనాన్ని నిర్దేశించనున్నాయని నివుణులు చెబుతున్నారు. ఉదయం 72,036.86 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 71,674.42–72,402.67 మధ్య కదలాడింది. చివరికి 89.64 పాయింట్ల లాభంతో 72,101.69 వద్ద ముగిసింది. నిఫ్టీ 21.65 పాయింట్ల లాభంతో 21,839.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.17గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, పవర్గ్రిడ్ కార్పొరేషన్, ఎస్బీఐ, ఐటీసీ షేర్లు లాభపడ్డాయి. టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 86.79 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,156 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

### రివర్ ఫ్రంట్ ప్రాపర్టీతో ఉత్తరాఖండ్ వరకు
## ఉనికిని విస్తరించేందుకు బ్రాండ్ స్టోరీ



న్యూఢిల్లీ : అసెట్ రైట్ గ్రోత్ స్ట్రాటజీపై దృష్టి సారించి,న ఐటిసి హోటల్స్ ఉత్తరాఖండ్లోని రిషికేశ్పై కొత్త హోటల్ ఆరంభానికి ఒప్పందాలు కుదుర్చుకుని సంతకం చేస్తున్నట్లు ప్రకటించింది. కొండపై ఉన్న స్టోరీ రిషికేశ్ ఎత్తన ప్రదే శాల నుండి నది యొక్క ఉత్కంఠభరి తమైన వీక్షణలను అందిస్తుంది. 2026 నాటికి కార్యకలాపాలు ప్రారంభమవు తాయని భావిస్తున్నారు, స్టోరీ రిషికేశ్ ఈ ప్రాంతంలో ఒక సుందరమైన తిరోగమనంగా మారనుంది. రిషికేశ్ నుండి కేవలం ఒక గంట ప్రయాణంలో నిర్మలమైన లొకేల్లో ఉన్న 55–కీ ప్రాపర్టీలో ప్రైవేట్ ప్లంజ్ పూల్స్తో కూడిన సూట్లతో సహా బాగా అపాయింట్ చేయబడిన, విశాలమైన గదులు ఉన్నాయి. అదనంగా, ఇది విందు సౌకర్యాలు, బహుళ భోజన ఎంపికలు మరియు వివిధ వినోద సౌకర్యాలను అందిస్తుంది. సుందరమైన నది వీక్షణలతో ప్రశాంతమైన పరిసరాలతో చుట్టుముట్టబడిన స్టోరీ రిషికేశ్ పట్టణ జీవితం నుండి శాంతియుతంగా తప్పించుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుతం, ఐటిసి హోటల్ గ్రూప్ ఉత్తరాఖండ్లో దాని వివిధ బ్రాండ్లలో 9 ఆపరేటింగ్ ప్రాపర్టీలను మరియు 4 పైప్లైన్ను కలిగి ఉంది. ఐటిసి హోటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనిల్ చద్దా మాట్లాడుతూ, ఐటిసి హోటల్స్ ద్వారా స్టోరీ భారతదేశంలో తన ఉనికిని విస్తరిస్తోంది. బ్రాండ్ వెల్కమ్హోటల్, ఫార్చ్యూన్ మరియు వెల్కమ్హెరిటేజ్ ఇప్పటికే ఈ గొప్ప భూమిలో స్థిరపడినందున, మేము ఉత్తరాఖండ్లో స్టోరీ రిషికేశ్ను ప్రారంభించాలని ఎదురుచూస్తున్నాము. వెల్నెస్ మరియు లీనమయ్యే అతిథి అనుభవాలపై పెరిగిన దృష్టి కారణంగా, ఈ గమ్యస్థానం దేశీయంగా మరియు అంతర్జాతీయంగా ప్రయాణికులకు ఇష్టమైనదిగా మారింది. అడ్వెంచర్ స్పోర్ట్స్ నుండి, ప్రశాంతమైన క్షణాలు, సన్నిహిత సమావేశాలను నిర్వహించడం వరకు, స్టోరీ రిషికేశ్ విభిన్న అవసరాలను తీరుస్తుంది. అన్నారు.

### హావెల్స్, ఇన్నోవేషన్
## మేక్ ఇన్ ఇండియా విజన్పై భారీ బెట్టింగ్‌లు



హావెల్స్ ఇండియాకు చెందిన ప్రముఖ కన్స్యూమర్ డ్యూరబుల్స్ బ్రాండ్ అయిన లాయిడ్, పరిశ్రమతో పాటు తన పరిశ్రమ–మొదటి డిజైనర్ లాయిడ్ స్టెల్లార్ స్టైలస్ ఎయిర్ కండీషనర్ శ్రేణిని ప్రారంభించడం ద్వారా తన 'మేక్ ఇన్ ఇండియా' వ్యూహాన్ని బలోపేతం చేయడానికి తన దృష్టిని ఈరోజు ప్రకటించింది. కేవలం 29 నిమిషాల్లో మంచును ఉత్పత్తి చేయగల ర్యాపిడ్ కూల్ టెక్నాలజీతో కూడిన ప్రముఖ రిఫ్రిజిరేటర్లు. అదనంగా, లాయిడ్ తన సరికొత్త నోవాంటే ఫుల్లీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్లను పరిచయం చేసింది మరియు అధునాతన ఫార్–ఫీల్డ్ టెక్నాలజీని కలిగి ఉన్న కొత్త 85–అంగుళాల మరియు 100–అంగుళాల మోడల్లను చేర్చడానికి గూగుల్ క్యూలెడ్టివి లైనప్ను విస్తరించింది.

ఈ సందర్భంగా హావెల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ యోగేష్ కుమార్ గుప్తా ప్రసంగిస్తూ, మేక్ ఇన్ ఇండియా చొరవ పట్ల మా అచంచలమైన నిబద్ధతను నొక్కిచెబుతూ, ఈ రోజు హావెల్స్ ఇండియా మా ప్రయాణంలో ఒక మైలురాయి విజయాన్ని గర్వంగా ప్రకటించింది. అధునాతన ఎయిర్ కండీషనర్లు, వాషింగ్ మెషీన్లు, టెలివిజన్లు మరియు రిఫ్రిజిరేటర్లతో కూడిన మా బలమైన ఉత్పత్తి లైనప్ను 2024కి పరిచయం చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ ప్రయోగం కేవలం మా ఉత్పత్తి శ్రేణిని విస్తరించడం మాత్రమే కాదు; ఇది ఆవిష్కరణ, సాంకేతికత మరియు భారతీయ ఉత్పాదక పర్యావరణ వ్యవస్థకు సాధికారత కోసం మా అంకితభావానికి నిదర్శనం. శ్రీ సిటీలో మా కొత్త ఉత్పాదక సదుపాయం స్వావలంబన సాధించడానికి మరియు మార్కెట్లో మా నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి మరో అడుగు, మేము మా కస్టమర్లకు ప్రపంచ స్థాయి నాణ్యమైన ఉత్పత్తులను మరియు విలువను అందించడాన్ని కొనసాగిస్తున్నామని నిర్ధారిస్తుంది. ఈ సందర్భంగా లాయిడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అలోక్ టిక్కూ మాట్లాడుతూ, భారతదేశం యొక్క మొట్టమొదటి డిజైనర్ స్టెల్లార్ స్టైలస్ ఎయిర్ కండీషనర్ శ్రేణిని ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము, శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల కోసం మా కనికరంలేని అన్వేషణను ప్రదర్శిస్తామన్నారు. లాయిడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ రాఠీ మాట్లాడుతూ, పరిశ్రమలో నిజంగా కొత్త ప్రమాణాలను నెలకొల్పిన మా సరికొత్త ఆవిష్కరణలను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. మేము భారతదేశం యొక్క అత్యంత వేగవంతమైన మంచు తయారీ రిఫ్రిజిరేటర్ను ప్రారంభించామన్నారు.

## మహబూబ్ నగర్‌లో గ్లోబల్ లాజిక్




మహబూబ్ నగర్ : తెలంగాణాలో మహబూబ్ నగర్ లో తమ కంటెంట్ ఇంజనీరింగ్ వ్యాపార కార్యకలాపాలకు అంకితం చేయబడిన తమ కొత్త శాటిలైట్ కార్యాలయాన్ని ఆరంభిస్తున్నట్లు హిటాచీ గ్రూప్ కంపెనీ మరియు డిజిటల్ ఇంజనీరింగ్ లో నాయకుడు గ్లోబల్ లాజిక్, ఈ రోజు ప్రకటించింది. ఈ చొరవ వారి హబ్–అండ్–స్పోక్ మోడల్ ను పరిచయాన్ని సూచిస్తోంది మరియు ఇప్పటికే ఉన్న హబ్స్ మరియు టాలెంట్ హాట్ స్పాట్స్ కు సమీపంలోని టియర్ 2/3 పట్టణాలలో వ్యూహాత్మకంగా తమ స్థానాన్ని ప్రవేశపెట్టింది. తమ వ్యూహాత్మకమైన అభివృద్ధి కోసం కంపెనీ స్థానిక ప్రతిభను సమన్వయం చేయడానికి అంకితమైంది మరియు ఈ కొత్త సదుపాయం ద్వారా ప్రాంతీయ మార్కెట్స్ లో తమ స్థానాన్ని విస్తరిస్తోంది. తమ విస్తరణ ప్రణాళికలో భాగంగా, గ్లోబల్ లాజిక్ తెలంగాణ ప్రభుత్వానికి చెందిన స్వచ్ఛంద సంస్థ స్కిల్ అండ్ నాలెడ్జ్ కోసం తెలంగాణ అకాడమీతో కూడా భాగస్వామ్యం చెందింది.

ఇది రాష్ట్రానికి చెందిన యువత నైవుణ్యంపై దృష్టి కేంద్రీకరిస్తుంది మరియు వారికి మరింత ఉద్యోగ అవకాశాలు లభించేలా చేస్తుంది. ప్రారంభోత్సవవు వేడుకకు పీయూష్ ఝా,గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ మేనేజింగ్ డైరెక్టర్–గ్లోబల్ లాజిక్ లో ఏపీఏసీ, సంస్థకు చెందిన సీనియర్ నాయకులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. మహబూబ్ నగర్ లో ఉన్న కొత్త 18,000 చదరవు అడుగుల సదుపాయంలో 180 మంది కూర్చోవడానికి సరిపడ స్థలం ఉంది మరియు సాంకేతికత, ఆవిష్కరణల వురోగతికి వేదికగా పని చేస్తుంది. కంటెంట్ ఇంజనీరింగ్ పై కేంద్రీకరించిన దృష్టితో, డేటా మరియు జీఐఎస్ పరిష్కారాలు మరియు ఆధునిక తరానికి చెందిన ఏఐ ప్రాజెక్ట్ సహా వివిధ డొమైన్స్ లో ఉన్నతమైన నాణ్యత గల పనిని సమన్వయం చేయడానికి రూపొందించబడింది. తమ సమీపంలోని అసంఖ్యాకమైన కాలేజీల కోసం మహబూబ్ నగర్ పేరు పొందింది, ప్రతిభ సంపాదనకు మరియు కొత్త మార్కెట్స్ గా విస్తరించడానికి ఉత్తమమైన వాతావరణం కల్పిస్తోంది. గ్లోబల్ లాజిక్ ఈ సుసంపన్నమైన ప్రతిభను చేరుకుని, స్థానిక గ్రాడ్యుయేట్స్ కు ఉపాధి అవకాశాలు ప్రోత్సహించడానికి మరియు ఈ ప్రాంతంలో సామాజిక, ఆర్థికాభివృఎద్ధి కల్పనకు తోడ్పడటానికి లక్ష్యంగా చేసుకుంది.

ఇంకా, ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు రవాణా సేవలు కేటాయించడం ద్వారా సమగ్రత మరియు అందుబాటులో ఉండటాన్ని పెంచడానికి గ్లోబల్ లాజిక్ కట్టుబడింది. ఈ చర్య స్థానిక ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడమే కాకుండా మహబూబ్ నగర్ లో సమగ్రమైన మరియు విభిన్న పని ప్రదేశాన్ని సృఎష్టించడానికి కంపెనీ యొక్క మిషన్ తో కూడా అనుసంధానం చెందింది. మేము ప్రథమ స్థానంలో ఉన్న ప్రతిభను కొనసాగించడంలో, మేము పెద్ద మెట్రోలను దాటి మా పరిధులను విస్తరిస్తున్నాము, ప్రధాన కేంద్రాలకు 100–200 కి.మీ దూరంలో ఉన్న చిన్న పట్టణాలకు చేరుకుంటాము. కోవిడ్ తరువాత పంపిణీ చేయబడిన ఇంజనీరింగ్ యుగంలో, ఈ ప్రాంతాల్లోని సామర్థ్యాన్ని గుర్తించి, ప్రతిభ ఉన్న చోట పని చేయడానికి మేము ముందస్తుగా ఎంచుకుంటున్నాము, వారు మరొక ప్రాంతానికి తరలవలసిన అవసరాన్ని నివారిస్తున్నాము.

ఒకవైవు, ఈ విధానం దేశవ్యాప్తంగా నైవుణ్యం కలిగిన వ్యక్తులను సమర్థవంతంగా కనుగొనటానికి అనుమతిస్తుంది, మరోవైవు, ఇది భారతదేశంలోని సుదూర ప్రాంతాలకు అభివృఎద్ధిని తీసుకువెళుతుంది అని గ్లోబల్లాజిక్లో గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ మేనేజింగ్ డైరెక్టర్ ఏపీఏసీ పీయూష్ ఝా అన్నారు. మహబూబ్నగర్లో మా కొత్త సదుపాయాన్ని ఏర్పాటు చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ఆర్థిక వృఎద్ధిని పెంచడం మరియు ఉపాధి అవకాశాలను సృఎష్టించడం కోసం మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. మా డీఈఐ మిషన్ను మరింత ముందుకు తీసుకెళ్లడానికి మరియు మా క్లయింట్లకు ప్రభావవంతమైన పరిష్కారాలను అందించడానికి ఈ చర్యకు ఉన్న సంభావ్యత గురించి మేము సంతోషిస్తున్నాము. అన్నారు.

## పెట్టుబడుల కోసం టాటా ఏఐఏ




ముంబై : గత కొన్ని సంవత్సరాలుగా, భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్లో ఒకటైన టాటా ఏఐఏ, సంపదను సంపాదించాలని కోరుకునే పెట్టుబడిదారులకు స్థిరంగా కొత్త పెట్టుబడి అవకాశాలను పరిచయం చేసింది. అనేక విభిన్న థీమ్లను అన్వేషిస్తూ, టాటా ఏఐఏ8 యూనిట్ లింక్డ్ ఉత్పత్తుల యొక్క బలమైన సూట్ను అభివృఎద్ధి చేసింది. ఈ ఉత్పత్తులు బహుళ కాల వ్యవధిలో అత్యుత్తమ రాబడిని అందించాయి, స్థిరంగా బెంచ్మార్కులను అధిగమించాయి.

దిగువ పట్టిక విభిన్న థీమ్లలో బహుళ టాటా ఏఐఏ యూనిట్ లింక్డ్ ఉత్పత్తుల పనితీరును చూవుతుంది. ఈ అత్యుత్తమ పనితీరును జోడించడానికి ఫండ్లు కూడా అధిక రేటింగ్ను పొందడం వాస్తవం. గ్లోబల్ బెంచ్మార్క్ అయిన మార్నింగ్స్టార్ రేటింగ్స్★ ద్వారా జనవరి 31, 2024 నాటికి 5 సంవత్సరాల ప్రాతిపదికన టాటా ఏఐఏలైఫ్ యొక్క 95.25% ఏయుఎం రేట్ చేయబడింది. టాటా ఏఐఏ పెట్టుబడి తత్వశాస్త్రం పాలసీదారుల పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, ఉన్నతమైన, స్థిరమైన మరియు రిస్క్–సర్దుబాటు చేసిన దీర్ఘకాలిక రాబడిని అందించడంపై దృఎష్టి సారిస్తుంది. బాగా నిర్వచించబడిన పరిశోధన ప్రక్రియ ద్వారా మద్దతునిచ్చే బాటమ్–అప్ స్టాక్–పికింగ్ స్ట్రాటజీని స్వీకరిస్తూ, టాటా ఏఐఏ మార్కెట్ చక్రాల ద్వారా అణచివేయబడకుండా మంచి పెట్టుబడి పద్ధతుల్లో స్థిరంగా ఉంది.

## క్రోమా వేసవి క్యాంపెయిన్ 2024

మార్చి : క్రోమా తమ వేసవి ప్రచారాన్ని మే 2024 వరకు ప్రకటించింది. వేసవి ప్రారంభంతో, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను ఎదుర్కోవడానికి, కస్టమర్లు తమ ఇళ్లను సిద్ధం చేసుకునేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వేళ ఎదురులేని డీల్స్ మరియు చెల్లింవు సౌలభ్యం తో తాజా గాడ్జెట్లతో సమ్మర్ సేల్ సరైన అవకాశాన్ని అందిస్తుంది. వినియోగదారులు 1.5 టన్ స్ప్లిట్ ఏసీ లను కేవలం రూ. 1,500 నుండి స్టోర్లు లో కనుగొనగలరు. కస్టమర్లు ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకుని వచ్చి కొత్త ఏసీని ఇంటికి తీసుకెళ్లవచ్చు. 250+ ఎయిర్ కండిషనర్లు,




300+ రిఫ్రిజిరేటర్లు, రూమ్ కూలర్లు మరియు ఫ్యాన్లతో ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ మరియు అప్గ్రేడ్ ఎంపికలు, క్యాష్బ్యాక్ ఆఫర్లు మరియు 24 నెలల వరకు ఫ్లెక్సిబుల్ ఈఎంఐ ప్లాన్లతో రూ. 45000 వరకు ప్రయోజనాలు పొందండి. ఈ ఆఫర్లలో ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ లు కేవలం రూ. 24990 నుండి ప్రారంభమవుతాయి, మీ ఇంటిని చల్లగా మరియు సౌకర్యవంతంగా ఉంచడానికి సరసమైన మార్గాన్ని అందిస్తాయి మరియు ఏసీలపై రూ. 6500 వరకు ఎక్స్ఛేంజ్ ప్రయోజనాలను కూడా కలిగి ఉంటాయి. తక్కువ ఖర్చుతో కూడిన కూలింగ్ సొల్యూషన్ల కోసం వెతుకుతున్న వారికి రూం కూలర్లు రూ.4,500 నుండి అందుబాటులో ఉన్నాయి.

## ఐటిసికి ఛాంపియన్స్ వాటర్ స్టీవార్డ్‌షిప్



న్యూఢిల్లీ : వాటర్ స్టీవార్డ్షిప్లో పెద్ద ఎత్తున ప్రయత్నాలను బలోపేతం చేస్తూ, మల్టీ–బిజినెస్ సమ్మేళనం ఐటిసి లిమిటెడ్ తన రెండు అత్యాధునిక యూనిట్లకు ప్రతిష్టాత్మకమైన ప్లాటినం–లెవల్అ లయన్స్ ఫర్ వాటర్ స్టీవార్డ్షిప్ సర్టిఫికేషన్ను పొందింది. మహారాష్ట్రలోని రంజన్గావ్లో నీటి నిర్వహణలో అత్యధిక గ్లోబల్ బెంచ్మార్క్ను సాధించింది.

మరో ముఖ్యమైన మైలురాయిలో, ప్రపంచ పర్యావరణ సమస్యలపై నిశ్చితార్థాన్ని ప్రోత్సహించే ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ నుండి నీటి భద్రత కోసం ప్రత్యేకమైన లీడర్షిప్ స్థాయి స్కోర్ను కూడా పొందింది. వూణే జిల్లాలోని రంజన్గావ్లోని ఇంటిగ్రేటెడ్ ఫుడ్స్ ఫెసిలిటీలో కఠినమైన ఆన్సైట్ మరియు కమ్యూనిటీ స్థాయి అంచనాలు ఉన్నాయి. ఈ యూనిట్వ్పీఈ వంటి ఐటిసియొక్క ప్రసిద్ధ ఆహార ఉత్పత్తుల బ్రాండ్లను తయారు చేస్తుంది! నూడుల్స్, బింగో! స్నాక్స్ మరియు ఆశీర్వాదం అట్టా. అలయన్స్ ఫర్ వాటర్ స్టీవార్డ్షిప్ అనేది వ్యాపారాలు ఎన్జిఓలు మరియు ప్రభుత్వ రంగాన్ని కలిగి ఉన్న ప్రపంచ సభ్యత్వ సహకారం, ఇది స్థానిక నీటి వనరుల సుస్థిరతకు సహకారంపై దృఎష్టి సారిస్తుంది. ధృఎవపత్రాలు కేవలం బ్యాడ్జ్లు మాత్రమే కాదు; అవిఐటిసి సమగ్ర కార్యక్రమాల స్థాయి మరియు ప్రభావాన్ని సూచిస్తాయి, స్థిరమైన నీటి సరఫరా మరియు సౌకర్యాలలో బాధ్యతాయుతమైన వినియోగాన్ని నిర్ధారిస్తాయి. ఈ జోక్యాలు ఫ్యాక్టరీ పరిమితులకు మించి విస్తరించి, పరివాహక ప్రాంతాలలో వాటాదారులకు నీటి భద్రతను పరిష్కరిస్తాయి మరియు స్థానిక సంఘాలకు ప్రయోజనం చేకూరుస్తాయి. ముఖ్యంగా, ఈ ప్రయత్నాలు ఇప్పటికే ఘోడ్ నదీ పరీవాహక నీటిని సానుకూలంగా మార్చాయి. జల్ శక్తి అభియాన్తో ఏకీభవించకుండా, స్థానిక నీటి వనరుల కమ్యూనిటీ–ఆధారిత భాగస్వామ్య నిర్వహణ కోసం నీటి వినియోగదారుల సమూహాలను ) ఏర్పాటు చేయడంలో చిన్న మరియు సన్నకారు రైతులకు మద్దతు ఇస్తుంది.



## ధనుక అగ్రిటెక్ లిమిటెడ్‌తో ఐసిఏఆర్ ఒప్పందం

న్యూఢిల్లీ, : పరిశోధన మరియు విస్తరణ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి వనరులను ఉపయోగించుకోవడం ద్వారా ఐసిఏఆర్ మరియు ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్లను ఉపయోగించుకోవడం ద్వారా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మరియు ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ భాగస్వామ్య ఒప్పందాన్ని నమోదు చేశాయి. శాస్త్ర, సాంకేతిక సమాచార వ్యాప్తి, విజ్ఞానం, పరిశ్రమలు, ఐసీఏఆర్ సంస్థలు అభివృఎద్ధి చేసిన కొత్త సాంకేతికతలను ఏవిధంగా అభివృద్ధి చేశాయో తెలుసుకోవడం ద్వారా వ్యవసాయ రంగంలో ఒక నమూనా మార్పును తీసుకురావడానికి ఈ భాగస్వామ్యం ఉద్దేశించబడింది. ఫ్రంట్లైన్ ప్రదర్శనలు మరియు రైతులకు శిక్షణ ద్వారా వివిధ సంస్థలు మరియు ఇతర వాటాదారులతో అందుబాటులో ఉంటుంది. భాగస్వామ్యాన్ని లాంఛనప్రాయంగా చేయడానికి సంబంధించిన అవగాహన ఒప్పందాన్ని డాక్టర్ ఆర్.జి. ధనుకా అగ్రిటెక్ తరవున ధనుకా గ్రూప్ చైర్మన్ అగర్వాల్ మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ తరవున ఐసీఏఆర్ డివ్యూటీ డైరెక్టర్ జనరల్–వ్యవసాయ విస్తరణ డాక్టర్ యు.ఎస్.గౌతమ్. సంతకాలు చేసారు.



## 'వివో'బి ది ప్రో క్యాంపెయిన్

న్యూఢిల్లీ–వినూత్న గ్లోబల్ స్మార్ట్ఫోన్ బ్రాండ్ వివో, సరికొత్త వివో వి30 సిరీస్ కోసం 'బి ది ప్రో తాజా ప్రచారాన్ని ప్రవేశపెట్టింది. వీఎంఎల్ ఇండియా రూపొందించిన 'బి ది ప్రోప్రచార చిత్రం ప్రతి క్షణాన్ని ఎంత సాధారణమైనదైనా అందంగా మార్చవచ్చు అనే కాన్సెప్ట్ చుట్టూ తిరుగుతుంది. జీఇస్ ప్రొఫెషనల్ పోర్ట్రెయిట్ కెమెరాతో వివో వి30 ప్రో ఈ క్షణాలను అప్రయత్నంగా బంధించడానికి వినియోగదారులను శక్తివంతం చేస్తుంది.ఈ ప్రచారం గురించి వివో ఇండియా హెడ్ కార్పొరేట్ స్ట్రాటజీ గీతాజ్ చెన్నా మాట్లాడుతూ, ఈ ఆలోచన ఆసక్తికరమైన అంతర్దృఎష్టిపై ఆధారపడి ఉంది. జీవితంలోని రోజువారీ క్షణాలు చిరస్మరణీయమైనవి కావని చెప్పారు. మీరు రోజువారీ ఆనందాన్ని పొందవచ్చు మరియు మీరు దీనిని ప్రో లాగా చూసినప్పుడు దినచర్యలో ఆశ్చర్యాలను కనుగొనవచ్చు. వివో వినియోగదారుల దృఎక్పథాన్ని ప్రధానాంశంగా ఉంచడానికి కట్టుబడి ఉంది. మా తాజా లాంచ్ తో వినియోగదారులు వారి రోజువారీ క్షణాలను ప్రో క్షణాలుగా ఎలివేట్ చేయడానికి మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. జీఇస్ తో మా సహకారం ఈ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇది వినియోగదారులను ప్రొఫెషనల్ వలె అప్రయత్నంగా చిత్రాలను సంగ్రహించడానికి అనుమతిస్తుంది. మా వినియోగదారులకు ఆనందాన్ని కలిగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని సృఎష్టించే మా బ్రాండ్ విలువలను ఈ ప్రచార చిత్రం చక్కగా పొందుపరిచింది అని అన్నారు.

## ఎన్ఎస్‌డిసి-ఐఐటి గౌహతి రూమన్ టెక్‌తో ఒప్పందం



న్యూఢిల్లీ : నైవుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , గౌహతి మరియు రూమన్ టెక్నాలజీస్తో త్రైపాక్షిక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. యువతకు నూతన యుగ నైవుణ్యాలలో భారతదేశం యొక్క మొట్టమొదటి మైక్రోక్రెడిట్ అధునాతన సర్టిఫికేట్ కోర్సులను అందించడానికి. పరిశ్రమ 4.0 మరియు అత్యాధునిక సాంకేతికతలలో భారతదేశ యువత సామర్థ్యాన్ని విస్తరించేందుకు ఎన్ఎస్డిసి ఈ వ్యూహాత్మక కూటమిని రూపొందించింది. ఈ భాగస్వామ్యాల లక్ష్యం భారతదేశవు ప్రధాన సంస్థ అయిన ఐఐటిగౌహతిని యువతకు అందుబాటులో ఉంచడం ద్వారా నేటి అభివృఎద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్ కోరుకునే నైవుణ్యాలు మరియు సంసిద్ధతతో కూడిన శ్రామిక శక్తిని సృఎష్టించడం.ఎన్ఎస్డిసి సిఇఒ వేద్ మణి తివారీ మరియు ఎన్ఎస్డిసి ఇంటర్నేషనల్ ఎండి మరియు రూమన్ టెక్నాలజీస్ సిఇఒ మనీష్ కుమార్ మధ్య అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్డిసి సిఇఒ మరియు ఎన్ఎస్డిసి ఇంటర్నేషనల్ ఎండీ శ్రీ వేద్ మణి తివారీ మాట్లాడుతూ, నేటి డైనమిక్ వాతావరణంలో రాణించడానికి అవసరమైన నైవుణ్యాలతో వ్యక్తులను సన్నద్ధం చేయడానికి ఎన్ఎస్డిసి వద్ద మేము కట్టుబడి ఉన్నాము. రూమన్ టెక్నాలజీస్తో మా సహకారం.

## బీమాను సరళం చేస్తున్న పీబీ పార్ట్‌నర్స్

pbpartners.com™
#EK RISHTA BHAROSE KA

భారతదేశ బీమా రంగంలో అగ్రగామిగా ఉన్న పీబీ పార్ట్నర్స్ పరిశ్రమను, ప్రత్యేకించి తక్కువ సేవలు అందుబాటులో ఉండే చిన్న, మధ్యతరహా (టైర్–2 మరియు టైర్–3) నగరాల్లో మార్పు తీసుకువచ్చేందుకు కట్టుబడి ఉంది. మొదటి నుంచి కంపెనీ తన ఏజెంట్ భాగస్వాములు డిజిటల్ పరిష్కరణలను ఉపయోగించి, కాలం చెల్లిన ప్రక్రియలను క్రమబద్ధీకరించడంపై దృఎష్టి సారించింది. కేవలం మూడేళ్లలో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా, కంపెనీ దేశంలోని అత్యంత మారుమూల ప్రాంతాల్లోని వినియోగదారులకు కూడా తమ సేవల పరిధిని విస్తరించారు. సంప్రదాయ ఏజెంట్ భాగస్వాముల నెట్వర్క్ను, డిజిటల్ పరికరాలతో సజావుగా ఏకీకృఎతం చేయడం ద్వారా, పీబీ పార్ట్నర్స్ సంక్లిష్ట ప్రక్రియల వంటి సాధారణ సవాళ్లను పరిష్కరించింది. అంతేకాకుండా, వారి మొబైల్ యాప్ అంతరాన్ని తగ్గిస్తూ, ఏజెంట్ భాగస్వాములకు సరళీకృఎత బీమా ప్రయాణాన్ని అందిస్తుంది. బీమా పాలసీలను విక్రయించడంలో వారికి వేగవంతమైన అనుభవాన్ని అందిస్తుంది.

## ఎవెరెడీ అంబాసిడర్‌గా నీరజ్ చోప్రా




హైదరాబాద్ : శక్తి, పనితీరు మరియు విశ్వసనీయతకు పర్యాయపదంగా ఉన్న భారతదేశవు నంబర్ 1 బ్యాటరీ బ్రాండ్ అయిన ఎవెరెడీ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ , ప్రస్తుత ఒలింపిక్ బంగారు పతక విజేత మరియు ప్రపంచ నం. వురుషుల జావెలిన్ స్టార్లో 1వ స్థానం, దాని కొత్త బ్రాండ్ అంబాసిడర్గా. కొత్త అల్టిమా ఆల్కలీన్ బ్యాటరీ సిరీస్ను ప్రారంభించడం ద్వారా శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల పట్ల తన నిబద్ధతను బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తున్నందున ఈ సహకారం ఎవెరెడీ కి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. బ్రాండ్ కొత్త–యుగం భారతదేశం యొక్క అధిక–డ్రెయిన్ పరికరాల కోసం దీర్ఘకాల విలువతో డబ్బు కోసం పరిష్కారాలను అందించడం ద్వారా యువతతో దాని అనుబంధాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎవెరెడీ, బ్యాటరీ విభాగంలో దిగ్గజ నాయకుడు మరియు ప్రస్తుత ఆసియా ఒలింపిక్స్ ఛాంపియన్ నీరజ్ చోప్రా, ఇద్దరూ తమ తమ రంగాలలో నంబర్ వన్ అనే ప్రతిష్టాత్మక టైటిల్ను పంచుకున్నారు. నీరజ్ చోప్రా యొక్క అద్భుతమైన విజయ ప్రయాణం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందికి స్ఫూర్తినిచ్చింది.

# బీఆర్ఎస్‌కు షాక్ : కాంగ్రెస్‌లో చేరిక

● మహబూబ్ నగర్ జెడ్పి చైర్ పర్సన్
● 16 మంది కౌన్సిలర్లు సైతం కాంగ్రెస్‌లోకి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. త్వరలో ఎంపీ ఎన్నికలతో పాటు స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలు జరగనున్న వేళ జిల్లా రాజకీయాల్లో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా మహబూబ్ నగర్ జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. సీఎం రేవంత్ సమక్షంలో స్వర్ణ సుధాకర్ రెడ్డి హస్తం గూటికి చేరిపోయారు. 2019 జిల్లా పరిషత్ ఎన్నికల్లో భూత్పూర్ నుంచి జడ్పీటీసీగా పోటీ చేసి విజయం సాధించారు స్వర్ణ సుధాకర్ రెడ్డి. నిన్ననే గద్వాల్ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ కూడా కాంగ్రెస్ లో చేరిపోయారు. మంత్రి జూపల్లి సమక్షంలో కేశవ్ తో పాటు 16 మంది కౌన్సిలర్లు సైతం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్ ఎంపీ రాములు బీజేపీలో చేరిపోయారు. వరుస వలసలతో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కేడర్‌ను కాపాడుకునే ప్రయత్నాలు ప్రారంభించింది.



# రాజకీయాల్లో కొందరిని పదే పదే లాంచ్ చేయాలి

## రాహుల్‌పై ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు



హైదరాబాద్.... ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఒక వెంచర్ పని చేయకపోతే ఇతర మార్గాల్లోకి వెళ్లే స్టార్టప్‌ల మాదిరిగా కాకుండా.. రాజకీయాల్లో కొందరిని రిపీటెడ్‌గా లాంచ్ చేయాల్సిన అవసరం ఉంటుందని రాహుల్‌ని ఉద్దేశిస్తూ సెటైర్లు వేశారు. స్టార్టప్ మహాకుంభ్‌లో ఆయన మాట్లాడుతూ.. స్టార్టప్‌లను చాలామంది ప్రారంభిస్తారని, రాజకీయాల్లో ఆ సంఖ్య చాలా ఎక్కువగా ఉందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఒక వెంచర్ పని చేయకపోతే ఇతర మార్గాల్లోకి వెళ్లే స్టార్టప్‌ల మాదిరిగా కాకుండా.. రాజకీయాల్లో కొందరిని రిపీటెడ్‌గా లాంచ్ చేయాల్సిన అవసరం ఉంటుందని రాహుల్‌ని ఉద్దేశిస్తూ సెటైర్లు వేశారు. స్టార్టప్ మహాకుంభ్‌లో ఆయన మాట్లాడుతూ.. స్టార్టప్‌లను చాలామంది ప్రారంభిస్తారని, రాజకీయాల్లో ఆ సంఖ్య చాలా ఎక్కువగా ఉందని అన్నారు. కొందరినైతే పదేపదే లాంచ్ చేయక తప్పదంటూ.. రాహుల్ పేరు ప్రస్తావించకుండా ఎద్దేవా చేశారు. తాము మూడోసారి తప్పకుండా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన ప్రధాని మోదీ.. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను సమర్పిస్తామని స్పష్టం చేశారు. 2014లో మన దేశంలో 100 కంటే తక్కువ స్టార్టప్‌లు ఉండేవని.. కానీ ఇప్పుడు 1.25 లక్షల రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, 12 లక్షల మంది యువత నేరుగా వాటితో అనుబంధం కలిగి ఉన్నారని ఆయన చెప్పారు. ఈ రోజు భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా అవతరించిందని, మన వద్ద 100కు పైగా యునికార్న్‌లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇండియన్ స్టార్టప్స్ 12వేల కంటే ఎక్కువ పేటెంట్లను దాఖలు చేశాయని.. అయితే పేటెంట్ల ప్రాముఖ్యతను గ్రహించని వారు ఇంకా చాలామంది ఉన్నారని తెలిపారు. ప్రపంచం వేగంగా దూసుకుపోతున్న తరుణంలో.. పేటెంట్‌ల కోసం దాఖలు చేయాలని పారిశ్రామికవేత్తలను, ఆవిష్కర్తలను సూచించారు.

ఈ క్రమంలో వ్యవసాయం, జౌళి, వైద్యం, రవాణా, అంతరిక్షం, యోగా, ఆయుర్వేదం వంటి రంగాల్లో స్టార్టప్‌లు మొదలైనందుకు సంతోషిస్తున్నట్లు మోదీ తెలిపారు. మరోవైపు రాజకీయాల్లో కూడా కొంతమంది స్టార్టప్‌లు ) ప్రారంభిస్తున్నారని ప్రధాని గుర్తు చేశారు. అలాంటి వారు ప్రయోగం విజయవంతం కాకపోతే, వెంటనే మరొకదానికి వెళ్లాలని సూచించారు.

భారతీయ స్టార్టప్‌లు 50కి పైగా అంతరిక్ష రంగాలలో పని చేస్తున్నాయని చెప్పారు. గత దశాబ్దంలో ఐటి, సాఫ్ట్‌వేర్ రంగంలో భారతదేశం గొప్ప వురోగతిని సాధించిందని మోదీ అన్నారు. ఇప్పుడు భారతదేశం ఆవిష్కరణ, స్టార్టప్ సంస్కృతిని కూడా అభివృద్ధి చేయడంలో వేగంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు.

స్టార్టప్ మహాకుంభ్ కార్యక్రమం మార్చి 18-20 వరకు న్యూఢిల్లీ లోని భారత్ మండపం లో జరుగుతోంది. ఈ ఈవెంట్‌ను అపెక్స్ ఇండస్ట్రీ అసోసియేషన్, బూట్‌స్ట్రాప్ ఇంక్యుబేషన్ అండ్ అడ్వైజరీ ఫౌండేషన్, ఇండియన్ వెంచర్ అండ్ ఆల్టర్నేటివ్ క్యాపిటల్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

ఈ కార్యక్రమం థీమ్ భారత్ ఇన్నోవేట్స్. స్టార్టప్ మహాకుంభ్ అనేది దేశంలో అతిపెద్ద మొదటి స్టార్టప్ కార్యక్రమం. ఇక్కడ డీప్‌టెక్, అగ్రిటెక్, బయోటెక్, మెడ్‌టెక్ సహా పలు రంగాల అభివృద్ధికి నిపుణులతోపాటు కొత్త టెక్నాలజీలకు ఇక్కడ అవకాశం ఉంటుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ కార్యక్రమంలో 2000 స్టార్టప్‌లు, 1000+ పెట్టుబడిదారులు, 100+ యునికార్న్‌లు, 300+ ఇంక్యుబేటర్లు, యాక్సిలరేటర్‌లు ఉన్నాయి. దీనికి దేశవ్యాప్తంగా 3,000 మంది ప్రతినిధులు, 10 కంటే ఎక్కువ దేశాల ప్రతినిధులు, 3000 మందికి పైగా కాబోయే వ్యవస్థాపకులు సహా పలువురు హాజరయ్యారు. ఒకప్పుడు చదువుకుంటే ఉద్యోగం వచ్చేదని, ప్రభుత్వ ఉద్యోగం ఉంటే స్థిరపడొచ్చని అనుకునేవారని.. కానీ ఇప్పుడు ఆ మైండ్‌సెట్ పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఇంతకుముందు ఆవిష్కర్తలు నిధుల గురించి ఆందోళన చెందేవారని, ఫైనాన్సింగ్ ఉన్నవారు మాత్రమే వ్యాపారం చేయగలరని నమ్మేవారని, కానీ స్టార్టప్ సంస్కృతి ఆ ఆలోచనా విధానాన్ని విచ్ఛిన్నం చేసిందని చెప్పారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశ యువత తమ సత్తా నిరూపిస్తోందని అన్నారు. నేడు ఇండియన్ స్టార్టప్స్ స్పేస్ వంటి ఫ్రాంటియర్స్‌లోనూ తమ పనితనం చాటుతున్నాయని, ఇప్పటికే కొన్ని స్టార్టప్స్ స్పేస్ షటిల్‌లను ప్రారంభించాయని మోదీ చెప్పుకొచ్చారు.

# లోక్‌సభ ఎన్నికల మొదటి విడత
# నోటిఫికేషన్ విడుదల

**తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు ఎన్నికలు**



న్యూఢిల్లీ ... బుధవారం నాడు లోక్‌సభ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్ విడుదల అయ్యింది. తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న జరగనున్న లోక్‌సభ ఎన్నికల తొలి దశకు బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. తొలి విడత నామినేషన్ దాఖలుకు చివరి రోజు మార్చి 27. ఈ నెల 28న నామినేషన్ల పరిశీలన ఉండనుంది. ఈ నెల 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుంది. ఏప్రిల్ 19న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. తొలి దశలో తమిళనాడులోని 39, రాజస్థాన్‌లో 12, ఉత్తరప్రదేశ్‌లో 8, మధ్యప్రదేశ్‌లో 6, ఉత్తరాఖండ్, అస్సాం, మహారాష్ట్రల్లో 5 సీట్లు, బీహార్‌లో 4, పశ్చిమ బెంగాల్‌లోని 3 స్థానాల్లో, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయలలో రెండు సీట్లు, ఛత్తీస్‌గఢ్, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ మరియు నికోబార్ దీవులు, జమ్మూ అండ్ కశ్మీర్, లక్షద్వీప్, వుదుచ్చేరిలలో ఒక్కొక్క సీటుకు ఎన్నికలు జరగనున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఎనిమిది పార్లమెంటరీ నియోజకవర్గాలు.. సహారన్‌పూర్, కైరానా, ముజఫర్‌నగర్, బిజ్నోర్, నగీనా (ఎస్సీ), మొరాదాబాద్, రాంపూర్ మరియు పిలిభిత్ -- మొదటి దశలో ఓటు వేయనున్నారు.

# మా కుల వృత్తిపై జరుగుతున్న దాడిని అరికట్టండి

**మంత్రి పొన్నంకు వినతి పత్రం అందజేసిన పాల్వాయి శ్రీనివాస్**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః నాయీ బ్రాహ్మణ కుల వృత్తిపై జరుగుతున్న దాడిని అరికట్టాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. బుధవారం హైదరాబాద్ బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 లో బీసీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌ను రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500 బై 82 అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ సమస్యలపై మెమోరండం ఇవ్వడం జరిగింది. మా వృత్తిని మేమే చేసుకునే విధంగా ఒక జీవో ఇవ్వాలని. అదేవిధంగా పెడరేషన్‌ను కార్పొరేషన్ గా మార్చి ఇవ్వాలని. కుల దూషణ విమర్శలు చేయకుండా అట్రాసిటీ యాక్ట్ ను గవర్నమెంట్ ద్వారా అమలు చేయాలని కోరడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా మీ సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడ్వైజర్ కోట్ల రామకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ రమేష్ కోడిచెర్ల. వనపర్తి జిల్లా అధ్యక్షులు అశ్విని రమేష్‌తో పాటు సోదరీమణి మమత నాయి తదితరులు పాల్గొన్నారు.


# ఈటలకు జనసేన నేతల శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ కు తెలంగాణ జనసేన నాయకులు అభినందనలు తెలిపారు. బీజేపీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వర్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదినోత్సవంఈ సందర్భంగా బుధవారం శామీర్ పేటలో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ నివాసం లో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఈటెల రాజేందర్ గారిని మర్యాద పూర్వకంగా కలసి శాలువా లో సత్కరించి ,వుష్ప గుచ్ఛం ఇచ్చి వుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ భాగస్వామ్యంతో ఉన్న జనసేన బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్ ను కలిసి అభినందనలు తెలపడంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మండలి దయాకర్, కొల్లా శంకర్, అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, ఆవుల రంగబాబు,మధుసూదన్ రెడ్డి, వులగం సుబ్బు,విజయ్, సంతోష్ వీర మహిళలు మహాలక్ష్మి, లక్ష్మి మరియు కూకట్పల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు హరిబాబు,పాల్గొన్నారు.

# ‘ఇండి’ కూటమికే విరాళాలు ఎక్కువ

● రాహుల్‌కు అమిత్‌షా కౌంటర్ ● గాంధీకి కూడా రూ.1,600 కోట్లు వచ్చాయి ● ‘హఫ్తా వసూలీ’ ఎక్కడి నుంచి వచ్చిందో వివరించాలి ● కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా విమర్శలు



న్యూఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్లను అతిపెద్ద దోపిడీ రాకెట్గా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అభివర్ణించడాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తిప్పికొట్టారు. గాంధీకి కూడా రూ. 1,600 కోట్లు వచ్చాయనీ, ఆ 'హఫ్తా వసూలీ' ఎక్కడి నుంచి వచ్చిందో ఆయన వివరించాలని అన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ అనేవి పారదర్శకమైన విరాళాలనీ, అయితే అది వసూలీగా ఆయన చెబుతున్నారంటే దానికి సంబంధించిన వివరాలు ఇవ్వాలని అమిత్‌షా ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ అన్నారు. భారతీయ జనతా పార్టీ భారీగా విరాళాలు అందుకున్నట్టు వస్తున్న ఆరోపణలపై అమిత్‌షాను ప్రశ్నించగా, ఇది పూర్తిగా తప్పని ఆయన సమాధానమిచ్చారు. "మాకు రూ. 6,200 కోట్లు వచ్చాయి. రాహుల్ సారథ్యంలోని 'ఇండి అలయెన్స్'కు రూ. 6,200 కోట్ల కంటే ఎక్కువే వచ్చాయి. మాకు 303 సీట్లు ఉన్నాయి. 17 రాష్ట్రాల్లో మా ప్రభుత్వాలు ఉన్నాయి. ఇండి అలయెన్స్‌కు ఎన్ని ఉన్నాయి?" అని అమిత్‌షా ప్రశ్నించారు.

**కోర్టు తీర్పును గౌరవిస్తున్నాం..** : ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగవిరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పడంపై అమిత్‌షా మాట్లాడుతూ, అత్యున్నత న్యాయస్థానం తీర్పును తాము గౌరవిస్తామని, అయితే ఎన్నికల బాండ్లతో రాజకీయాల్లో నల్లధనం దాదావు కనుమరుగైందని అన్నారు. ఎలక్టోరల్ బాండ్లకు విపక్ష కూటమి వ్యతిరేకిస్తుంది కదా అని అడిగినప్పుడు, రాజకీయాలను శాసించే కట్ మనీ సిస్టమ్‌ను తిరిగి తేవాలని వారనుకుంటున్నారని అమిత్‌షా బదులిచ్చారు.

# టెట్ అర్హత పరీక్షపై టి-సాట్ చొరవ

● టి-సాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి
● నేడు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మే 20వ తేదీ నుండి జూన్ మూడవ తేదీ వరకు నిర్వహించబోయే టెట్ (టీచర్స్ ఎలిజిబిలిటి టెస్ట్) పరీక్షపై అవగాహన కల్పించేందుకు టి-సాట్ నెట్వర్క్ ఛానళ్లు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీ గురువారం మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు టి-సాట్ నిపుణ ఛానల్ లో ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనుభవం కలిగిన ఫ్యాకల్టీచే నిర్వహించే లైవ్ కార్యక్రమాల్లో మొదటి రోజు కెమిస్ట్రీ సబ్జెక్ట్ పై అవగాహన కార్యక్రమం ఉంటుందని సీఈవో స్పష్టం చేశారు. పది రోజుల పాటు పది సబ్జెక్టులపై జరిగే ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాల్లో టెట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. యూట్యూబ్‌లోనూ అందుబాటులో ఉంటాయని గుర్తుచేశారు. అభ్యర్థులు తమ తమ సందేహాలను తీర్చుకుంటూ సమాధానాలు పొందేందుకు 040 23540326,726 టోల్ ఫ్రీ 1800 425 4039 నెంబర్లకు కాల్ చేయాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

# తెలంగాణలో పర్యటించిన యూరోపియన్ మీడియా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఐ టి, ఫార్మా, పర్యాటక, అంతరిక్ష పరిశోధనల్లో ప్రపంచానికి దిక్సూచిగా భారత దేశ నిలుస్తున్నదని సెంట్రల్ యూరోపియన్ దేశాలకు చెందిన మీడియా ప్రతినిధులు ప్రశంసించారు. ఈ నెల 17 నుండి నేటి వరకు4 రోజుల పాటు 12 సెంట్రల్ యూరోపియన్ దేశాల కు చెందిన 22 మంది మీడియా ప్రతినిధులు హైదరాబాద్ లోని పలు ప్రముఖ సంస్థలను సందర్శించింది. వివిధ దేశాల సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేసి పరస్పర అవగాహనతో ప్రజల మధ్య సామరస్య వాతావరణాన్ని పెంపొందిం చుట కు, విద్య, వర్తక వాణిజ్య రంగాలలో సహకారానికి మీడియా కీలక పాత్ర పోషిస్తున్నది. అందులో భాగంగా ఆగ్నేయాసియా, దక్షిణాసియా , యూరోప్, ఆఫ్రికా , అమెరికా దేశాల మీడియా ప్రతినిధులు మనదేశంలో పర్యటించుటకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పర్యటన షెడ్యూల్ రూపొందిస్తున్నది. మీడియా ఎక్చేంజ్ లో భాగంగా ఆయా దేశాల మీడియా ప్రతినిధుల బృఎందం మార్చి 13 న న్యూఢిల్లీ వచ్చింది. న్యూ ఢిల్లీ లో పలు సంస్థలను , విదేశీ వ్యవహారాల శాఖ ను సందర్శించింది. అనంతరం దేశంలో వేగంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో పర్యటించింది. రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రతిబింబించే ఆయా సంస్థలతో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎం.హన్మంతరావు చర్చించి షెడ్యూల్ రూపొందించారు. తదనుగుణంగా రాష్ట్ర మీడియా అకాడమీ సెక్రెటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు , సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు యాసా వెంకటేశ్వర్లు మీడియా బృఎందం పర్యటనను సమన్వయం చేశారు. వీరి వెంట న్యూ ఢిల్లీ నుండి విదేశీ వ్యవహారాల మంత్రత్వశాఖ అధికారి చంద్రేశ్ సింగ్ వచ్చారు. సెంట్రల్ యూరోప్ లోని ఆల్బేనియా, క్రొయేషియా, సైప్రస్, చెక్ రిపబ్లిక్, ఈస్టోనియ, ఫిన్లాండ్, లాట్వియా, లిథుయేనియా, పోలాండ్, రొమేనియా, సెర్బియా, స్లోవేకియా దేశాలలోని పలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కు చెందిన 22 మంది ప్రతినిధులు ఈ బృఎందంలో ఉన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా గోల్కొండ కోట , శిల్పారామం , భారత్ బయోటెక్, టి హబ్, టి వర్క్స్, స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ , ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, రామోజీ ఫిల్మ్ సిటీ లను సందర్శించింది. ప్రపంచానికి చోదక శక్తిగా తెలంగాణలోని సంస్థలు ఎదుగుతున్నట్లు మీడియా ప్రతినిధులు అభిప్రాయపడింది.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కేసీఆర్ లాగా రైతులను మోసం చేయొద్దన్నారు. సిరిసిల్ల జిల్లా రైతులను ఆదుకోవాలన్నారు. అప్పులు చేసి పంటలు వేశారని.. చేతికి వచ్చే సమయానికి వర్షం పాలైందని తెలిపారు. పదేళ్లలో ఒక్క రైతుకు కూడా పంట నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు. ఎకరాకు రూ. 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. పంటల బీమా అమలు చేయాలని.. ఎన్నికల పేరుతో కాలయాపన చేయొద్దని హితవుపలికారు. రైతులను ఆదుకోవాలని... తామూ సహకరిస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా.. రెండు రోజుల క్రితం సిరిసిల్లలో ఉరుములు, మెరువులతో కూడిన వర్షం పడిన విషయం తెలిసిందే. వరి కోత దశలో ఉన్న వరి పొలాలకు వడగండ్ల వానతో నష్టం వాటిల్లింది. అకాల వర్షానికి వరి పంటలు నేలరాలాయి. చేతికి వచ్చిన పంట అకాల వర్షాలకు దెబ్బతినడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు.

# కంటోన్మెంట్‌లో బిజెపికి ఝలక్

**గత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి శ్రీగణేష్ నారాయణన్ కాంగ్రెస్‌లో చేరిక**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణంతో అనివార్యమైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ రాజకీయ పరిణామాల్లో రాజకీయాలు వేడెక్కాయి. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన శ్రీగణేష్ నారాయణన్ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం రాత్రి టికెట్ హామీ ఇవ్వడంతో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ నివాసంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమానికి మైనంపల్లి హనుమంతరావు, మహేందర్‌రెడ్డి సహా ఇతర పార్టీ నేతలు హాజరయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు వారి సమక్షంలోనే శ్రీగణేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌లో చేరాలన్న తన నిర్ణయంపై శ్రీగణేష్ నారాయణన్ మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసమే తాను మారానని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లోనూ, కంటోన్మెంట్ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ తన సత్తాను చాటుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్నం మహేందర్‌రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు సహా పార్టీ సీనియర్ నేతలు, మాజీ ఎమ్మెల్యేలతో రెండు రోజులుగా చర్చించిన అనంతరం కాంగ్రెస్‌లో చేరిక ఖరారైందని వెల్లడించారు.

# కవిత అరెస్ట్‌పై కేసీఆర్ మౌనం

● తెరపైకి సరికొత్త చర్చ ● అవినీతి ఆరోపణలు రావడం ఒకెత్తు ● మద్యం కుంభకోణంలో అరెస్ట్ అవ్వడం మరొక ఎత్తు ● ఎలా స్పందించాలి అనే మీమాంసలో కేసీఆర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కవిత అరెస్ట్ పై కేసీఆర్ మౌనం... తెరపైకి సరికొత్త చర్చ! తెలంగాణను పదేళ్లపాటు పాలించిన కేసీఆర్ కు ఇప్పుడు సరికొత్త సమస్యలు చుట్టుముడుతున్నాయని తెలుస్తుంది. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవ్వడం ఒకెత్తు అయితే... ఈ ఏడాది లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీలో పలువురు కీలక నేతలు కాంగ్రెస్ వైపు చూస్తుండటం మరో సమస్యగా మారిందని.. ఇదే కొనసాగితే వచ్చే ఎన్నికల నాటి సంగతి దేవుడెరుగు.. ఈ లోక్ సభ ఎన్నికల్లోనే చతికిలపడే పరిస్థితి వస్తుందా అనే అంశం మరో సమస్యగా ఉందని అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తగిలిన దెబ్బ ఎంతో కొంత మానాలంటే.. కచ్చితంగా లోక్ సభ ఎన్నికల్లో సత్తాచాటడం ఇప్పుడు కేసీఆర్ కో మందున్న అతిపెద్ద సవాల్ అనే చెప్పాలి! అయితే... ఆ అవకాశాలకు గండి కొడుతూ.. రేవంత్ రెడ్డి డోర్లు ఓపెన్ చేశారని అంటున్నారు. అవి చాలవన్నట్లుగా... ఢిల్లీ మద్యం కుంభకోణంలో కల్వకుంట్ల కవిత అరెస్ట్ ఇప్పుడు కేసీఆర్ కు అటు రాజకీయంగానూ, ఇటు వ్యక్తిగతంగానూ తగిలిన పెద్ద దెబ్బగా చూస్తున్నారని తెలుస్తుంది. అవినీతి ఆరోపణలు రావడం ఒకెత్తు అయితే... మద్యం కుంభకోణంలో అరెస్ట్ అవ్వడం మరొకెత్తని అంటున్నారు. పైగా నిన్నమొన్నటివరకూ తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకమైన బతుకమ్మకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న కవిత.. ఇలా మద్యం కుంభకోణంలో అరెస్ట్ కావడం.. ఆమెతోపాటు, తన ప్రతిష్టకు కూడా గణనీయమైన ఇబ్బందిని కలిగించిందని కేసీఆర్ భావిస్తున్నారని తెలుస్తుంది. దీంతో... ఏమని స్పందించాలి.. ఎలా స్పందించాలి అనే విషయంలో కేసీఆర్ మీమాంసలో ఉన్నారని, ఇది బీజేపీ కక్షపూరిత చర్యగా అభివర్ణించే పరిస్థితి కూడా దాటేసిందని, అందుకే మౌనాన్నే తన భాషగా చేసుకున్నారని అంటున్నారు. ఆ కారణాలే ప్రస్తుతం కవిత అరెస్ట్ విషయంలో కేసీఆర్ మౌనానికి కారణం అని... పైగా ఇప్పుడు రాజకీయ విమర్శలు చేసే పరిస్థితి దాటిపోయిందని భావిస్తున్నారని సమాచారం. ఇవి చాలవన్నట్లుగా మరోపక్క ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరో అతిపెద్ద సమస్యగా మారిందని... పైగా బీఆరెస్ ట్రంప్ కార్డ్ హరీష్ రావుతో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారంటూ మీడియాలో కథనాలొస్తున్న వేళ.. ఇది మరింత జటిలమైన సమస్యగా మారబోతుందనే ఆందోళన కేసీఆర్ అండ్ కో లో మొదలైందనే చర్చ తెలంగాణ రాజకీయ వర్గాల్లో మొదలైంది. ఈ నేపథ్యంలోనే మరో ఆప్షన్ లేఖ కేసీఆర్ మౌనంగా ఉన్నారని అంటున్నారు.

# తెలంగాణ సచివాలయంలోకి
# పబ్లిక్‌కు నో ఎంట్రీ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమలుల్లోకి వచ్చేసింది. తెలంగాణలో మే 13న లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో రాష్ట్రంలో కూడా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అటు సెక్రటేరియట్‌కు ఎన్నికల కోడ్ వర్తించడంతో మంత్రులను కలిసేందుకు వచ్చే ప్రజలకు నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు అధికారులు. కోడ్ అమలులో ఉన్నందున మంత్రుల ఛాంబర్‌కు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. శాఖల వారీగా పనులు ఉంటే తప్ప సెక్రటేరియట్‌లోకి అనుమతిపై ఆంక్షలు విధించారు. ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసింది. ప్రజలను ప్రలోభాలకు గురిచేసే ఏ కార్యక్రమాలను అమలు చేయొద్దంటూ ఈసీ నిర్ణయం తీసుకుంది. కోడ్ రాక ముందు నిత్యం వివిధ సమస్యలపై సెక్రటేరియట్‌కు పబ్లిక్ క్యూకట్టారు. కోడ్ అమల్లో ఉన్నందున అధికారిక నిర్ణయాలకు బ్రేక్ పడినట్లైంది. పెండింగ్ సమస్యలపై అధికారులను మాత్రమే కలిసేందుకు సచివాలయంలోకి ప్రజలను అనుమతి ఇస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సమస్యలు చెప్పుకునేందుకు సెక్రటేరియట్‌కు రద్దీ పెరిగిన విషయం తెలిసిందే. అయితే కోడ్ అమల్లోకి రాగానే సచివాలయంలోకి వెళ్లే పబ్లిక్‌కు తెలంగాణ సర్కార్ ఆంక్షలు విధించింది.

# ఏపీలో సీట్లు, అభ్యర్థుల ఎంపికపై హైకమాండ్ దృష్టి

అమరావతి  ఆంధ్రప్రదేశ్ బీజేపీలో అంతర్గత రాజకీయాలను బీజేపీ హైకమాండ్ ఓ కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో చేరడంతో ఆరు పార్లమెంట్, పది అసెంబ్లీ సీట్లలో పోటీకి బీజేపీ నిర్ణయించింది. ఈ క్రమంలో ఏయే సీట్లు, ఎవరు పోటీ చేయాలన్నదానిపై రాష్ట్ర స్థాయిలోనే కేంద్ర ప్రతినిధుల సమక్షంలో కసరత్తు జరిగింది. ఈ కసరత్తులో బీజేపీకి దశాబ్దాలుగా పని చేస్తున్న సీనియర్లకు పోటీ చేసే అవకాశం లేకుండా చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఏపీ బీజేపీ పరిమితమైన సీట్లకు అంగీకరించినప్పటికీ .. జాతీయ స్థాయి ప్రయోజనాల దృష్ట్యా పొత్తునకు అందరూ అంగీకరించారు. అయితే తీసుకుంటున్న సీట్లు , పరిగణనలోకి తీసుకుంటున్న అభ్యర్థుల పేర్లను చూసిన తర్వాత పార్టీకి జరుగుతున్న నష్టంపై సీనియర్ నేతలు మండిపడ్డారు. ఇదే విషయాలను స్పష్టం చేస్తూ హైకమాండ్ కు లేఖ రాశారు. ఉద్దేశపూర్వకంగా కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికే అవకాశాలు కల్పించేలా చేస్తున్నారని .. సీనియర్లను పక్కన పెడుతున్నారని హైకమాండ్‌కు ఫిర్యాదు చేశారు. అంతే కాదు ఓడిపోయే సీట్లను టీడీపీ అంటగడుతూంటే.. అభ్యంతరం వ్యక్తం చేయకుండా వాటిని ఓకే చేస్తున్నారని హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లారు. లేఖలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్. దయాకర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర కార్యదర్శి కె. సురేంద్రమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీజేపీ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యురాలు కె. శాంతారెడ్డి, బీజేపీ సీనియర్ నేత జూవూడి రంగరాజు, జాతీయ మహిళా విభాగం నాయకురాలు మాలతీరాణి ఆ లేఖలో సంతకాలు చేశారు. సీనియర్ల లేఖను పరిగణనలోకితీసుకున్న హైకమండ్ వెంటనే పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని ఢిల్లీకి పిలిపించారు.



## ఎం.సి.సి.ఉల్లంఘనపై
# 385 ఎఫ్ఐఆర్‌లు దాఖలు

- గత మూడు రోజుల్లో రూ.3.39 కోట్ల విలువైన నగదు, లిక్కర్, డ్రగ్స్ స్వాధీనం
- ఎటు వంటి కార్యక్రమానికైనా అనుమతిని తప్పని సరిగా పొందాలి
- డిఎస్సీ నిర్వహించాలా, వద్దా అనేది ఇ.సి. నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది
- ఎం.సి.సి. ఉల్లంఘనలను అరికట్టేందుకు సి-విజిల్ యాప్ ను వినియోగించాలి
- హింస రహిత, రీ పోలింగ్ లేని ఎన్నికలే లక్ష్యంగా పని చేస్తున్నాం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

వెలగపూడి నుంచి 'సూర్య' ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన గత మూడు రోజుల్లో ఎం.సి.సి. ఉల్లంఘనలపై 385 ఎఫ్ఐఆర్లు దాఖలు అయ్యాయని, రూ.3.39 కోట్ల విలువైన నగదు, లిక్కర్, డ్రగ్స్ ను స్వాదీనం చేసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. ఈ నెల 16 వ తేదీన ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తదుపరి రాష్ట్రంలో అమలవుతున్న ఎన్నికల ప్రవర్తనా నియమావళి సందర్భంగా తీసుకున్న చర్యలను బుధవారం వెలగపూడి సచివాలయం ఎన్నికల మీడియా కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హింస రహిత, రీ పోలింగ్ కు అవకాశం లేని ఎన్నికలే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. అయితే దురదృష్ట వశాత్తు ఈ మద్య కాలంలో గిద్దలూరు, ఆళ్లగడ్డ, మాచర్లలో కొన్ని హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ఇటు వంటి హింసాత్మక సంఘటనలకు దారితీసిన కారణాలను, చట్టపరంగా తీసుకున్న చర్యలను వివరించేందుకు సంబందిత జిల్లాల ఎస్పీలు రేవు తమ కార్యాలయానికి వస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పరుస్తున్నామని, ఎం.సి.సి. ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు నుండే ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నుండి విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ దాదావు రూ.176 కోట్లు విలువైన నగదు, విలువైన లోహాలు, నార్కొటిక్స్ ను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. మద్యం ఉత్పత్తి, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. గత ఏడాది ఇదే రోజులతో పోల్చుకుంటూ మద్యం ఉత్పత్తి, పంపిణీ, నిల్వలను రెగ్యులర్ గా పర్యవేక్షించడం జరుగుచున్నదని, గత ఏడాది ఉన్న సాదారణ ఉత్పత్తి, నిల్వలు కంటే ఈ ఏడాది తక్కువ స్థాయిలో ఉన్నట్లు గమనించడం జరిగిందన్నారు. అదే విధంగా ఆస్తుల వికృతీకరణ కు సంబందించి 94 కేసులు, వాహనాలు, లౌడ్ స్పీకర్ల దుర్వినియోగంతో పాటు చట్ట విరుద్దమైన సమావేశాలు, ఓటర్లను ప్రేరేపించడానికి సంబందించి 37 కేసులు నమోదైనట్లు తెలిపారు.

రాజకీయ నేతల ఫొటోలు, ప్రకటనలకు సంబందించి ప్రజా ఆస్తుల పరిదిలో 1.99 లక్షలు, ప్రైవేటు ఆస్తుల పరిధిలోని 1.15 లక్షల వాల్ పెయింటిగ్స్ ను, పోస్టర్లను, బ్యానర్లను, ఇతర వస్తువులను తొలగించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమలు అవుతోందని, ఎలాంటి కార్యక్రమానికైన అనుమతులు తీసుకోవాల్సి ఉందన్నారు. సువిదా యాప్ ద్వారా అనుమతులు తీసుకోవచ్చని, ఈ యాప్ ద్వారా ఇప్పటి వరకూ 392 ధరఖాస్తులు అందాయని, వాటిలో 10 తమ పరిధిలోవి కాగా మిగిలినవి జిల్లా ఎన్నికల అధికారుల పరిధిలో ఉన్నట్లు తెలిపారు. ఎం.సి.సి. ఉల్లంఘనకు సంబందించిన ఫిర్యాదులను సీ విజిల్ యాప్ ద్వారా నమోదు చేసుకున్న 100 నిముషాల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు దాదావు 1,173 ఫ్లయింగ్ స్క్వాడ్లు పనిచేస్తున్నాయని, ఇప్పటి వరకూ 1,307 ఫిర్యాదులు అందాయని, వాటిలో 74 శాతం పరిష్కరించండ జరిగిందన్నారు. సి-విజిల్ ఫిర్యాధుల్లో 95 శాతం మేర పరిష్కరించే లక్ష్యంతో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ యాప్ ను విస్తృత స్థాయిలో అందరూ వినియోగిస్తూ ఎం.సి.సి. ఉల్లంఘనలను నియంత్రించేందుకు సహకరించాలని రాష్ట్ర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, వాలంటీర్లు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం, వారితో సాన్నిహిత్యంగా ఉండటం ఎం.సి.సి. నియమాలకు విరుద్ధమన్నారు.

ఫిర్యాదులు అందిన 46 మంది వాలంటీర్లను, కాంట్రాక్టు ఉద్యోగులను విధుల నుండి తొలగించామని, కొందరిపై క్రిమినల్ కేసులు కూడా పెట్టామని చెప్పారు. ఈ నెల 30 నుండి జరగనున్న డిఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని కొందరు, వాయిదా వేయవద్దని మరికొందరు అభ్యర్థులు విస్తృత స్థాయిలో తమ కార్యాలయానికి మెయిల్స్ చేశారన్నారు. ఈ పరీక్షలకు దాదావు 4.72 లక్షల మంది అభ్యర్థులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ అంశానికి సంబందించి విద్యాశాఖ నుండి వచ్చే ప్రతిపాదనలను రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ ద్వారా ఎన్నికల సంఘాని పంపించం జరుగుతుందన్నారు. ఈ ప్రతిపాదనలపై ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాన్ని బట్టి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అదనవు సీఈవో ఎమ్.ఎన్. హరేంద్రప్రసాద్ సి-విజిల్ యాప్ వినియోగం, ఆ యాప్ ద్వారా అందే ఫిర్యాదులపై తీసుకునే తక్షణ చర్యలను వివరించారు. అదనవు సీఈవో పి. కోటేశ్వరరావు పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



## రాష్ట్రం పరువు తీసిన వారిని
# ఇంటికి సాగనంపాలి

- కార్యకర్తలకు భువనేశ్వరి పిలుపు
- రాయచోటి నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన
- టీడీపీ కార్యకర్తలతో సమావేశం
- రాయలసీమ పౌరుషం చూపించాలని పిలుపు

రాష్ట్రంలో తిష్టవేసిన అవినీతిపరులను రాయలసీమ ప్రజలు పౌరుషంగా అడ్డుకోవాలని... వారి చేతిలో నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి పిలువునిచ్చారు. రాయచోటి నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా కార్యకర్తలతో భువనేశ్వరి మాట్లాడారు. చంద్రబాబు పాలనలో సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ గా పేరుపొందిన ఏపీ నేడు అప్పుల ఆంధ్రప్రదేశ్ అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని వైసీపీ ప్రభుత్వం నిలబెట్టిందని విమర్శించారు. గతంలో ఏపీలో ఉన్న పరిశ్రమలన్నీ ప్రక్కనున్న రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయని, యువతకు ఉద్యోగావకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని భువనేశ్వరి పేర్కొన్నారు.

టీడీపీ పాలనలో ఏపీకి పెట్టుబడులు వస్తే... నేడు ఆ కంపెనీలు ఏపీని వదిలి పారిపోతున్నాయి. రాష్ట్ర సచివాలయాన్ని సైతం తాకట్టు పెట్టి, అప్పులు తెచ్చి ఆ అప్పులను మన నెత్తిమీద వేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులను గత ఐదేళ్లుగా అనేక ఇబ్బందులకు గురిచేశారు. దేశంలోనే రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని మార్చారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు రాయలసీమ కార్యకర్తలు పౌరుషంగా బయటకు రావాలి. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నడుం బిగించాలి. ఎవరు ఎదురొచ్చినా సమర్ధవంతంగా ఎదుర్కొని పోరాడాలి... తెలుగుదేశం జెండాను ఎగరేయాలి. చంద్రబాబు ఏం చేస్తారో అవే చెబుతారు. 2024లో మన ప్రభుత్వం వచ్చిన వెంటనే యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, రైతులకు సంవత్సరానికి రూ.20 వేల పెట్టుబడి సాయం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు నెలకు రూ.1,500, చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15 వేలు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సదుపాయం అందిస్తామని చంద్రబాబు చెప్పారు. మహిళలు కూడా చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో అలుపెరుగని పోరాటం చేశారు. పోలీసులు ఇబ్బందులు పెట్టినా ఎక్కడా వెనకడుగు వేయకుండా మా కుటుంబానికి అండగా నిలిచారు. ప్రతి ఒక్కరికీ మేం రుణపడి ఉంటాం. వచ్చే ఎన్నికల్లో మహిళలు కూడా తమ వంతు తెలుగుదేశంపార్టీ విజయానికి కృషి చేయాలి అని భువనేశ్వరి అన్నారు.

## కడప జిల్లాలో
# 11 మంది వాలంటీర్లపై వేటు

- దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలు
- ఏపీలోనూ కోడ్‌ను కఠినంగా అమలు చేస్తున్న ఎన్నికల సంఘం
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు



కడప: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారి పట్ల ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరిస్తోంది. తాజాగా, కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలో 11 మంది వాలంటీర్లపై వేటు పడింది. మైలవరం మండలం దొమ్మర నంద్యాలకు చెందిన 11 మంది వాలంటీర్లను విధుల నుంచి తొలగించారు. ఈ నెల 17న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రచారంలో వాలంటీర్లు పాల్గొన్నట్టు గుర్తించారు. ఆ విషయం నిర్ధారణ కావడంతో వాలంటీర్ల తొలగింపుపై మైలవరం ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు. అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలోనూ నలుగురు వాలంటీర్లను తొలగించారు. వీరు వైసీపీ కండువాలు, టోపీలు ధరించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు తేలింది. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం ఉణదుర్రులో 9 మంది వాలంటీర్లపై చర్యలు తీసుకున్నారు. వైసీపీ అభ్యర్థి తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఈ వాలంటీర్లను విధుల నుంచి తొలగించారు. అటు, పల్నాడు జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన మైదవోలు వీఆర్‌ఏపై వేటు వేశారు. వీఆర్ఏ నాగేశ్వరరావు వైసీపీ నేతల సమావేశంలో పాల్గొన్నట్టు నిర్ధారణ కావడంతో అతడిపై చర్యలు తీసుకున్నారు. సత్యసాయి జిల్లాలో రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న కదిరి ప్రభుత్వ పాఠశాల సీనియర్ అసిస్టెంట్ శివప్రసాద్ ను, పుట్టపర్తి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు రామాంజనేయులును సస్పెండ్ చేశారు.

## ఎన్నికలను స్వేచ్ఛగా నిర్వహించేందుకు
# విస్తృత ఏర్పాట్లు

- 46,165 పోలింగ్ కేంద్రాలకు గాను కనీసం 50 శాతం కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- 85ఏళ్ళు నిండినవారు,వికలాంగులు ఇంటినుండే ఓటుహక్కు వినియోగానికి అవకాశం
- ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చర్యలు
- నిరంతరం నిఘాకై 60 ఇంటిగ్రేటెడ్ సహా మొత్తం 121 చెక్ పోస్టులు
- జనవరి నుండి రూ.176 కోట్ల విలువైన నగదు,మద్యం స్వాధీనం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి

అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి :రానున్నసాధారణ, అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛగా శాంతి యుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల సన్నాహక ఏర్పాట్లపై బుధవారం వెలగపూడి సచివాలయంలో డిజిపి కెవి.రాజేంద్రనాధ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాలతో కలిసి సిఎస్ సమీక్షించారు. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ, ఐటి, స్వీప్, శాంతి భద్రతలు, కమ్యునికేషన్ ప్లాన్,కంప్లైంట్ రిడ్రస్సల్, ఓటరు హెల్ప్ లైన్,పోలింగ్ కేంద్రాల్లో ఉండాల్సిన కనీసం సౌకర్యాలు వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు పూర్తి స్చేచ్ఛాయుతంగా,నిష్పక్ష పాతంగా శాంతి యుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన వునరుద్ఘాటించారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 46వేల 165 పోలింగ్ కేంద్రాలుండగా వాటిలో కనీసం 50 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సౌకర్యాన్ని కల్పించడం జరుగు తుందని తెలిపారు.వెబ్ కాస్టింగ్ ఉన్న పోలింగ్ కేంద్రాలను నేరుగా కేంద్ర ఎన్నికల సంఘం, మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం కంట్రోల్ రూమ్లతో అనుసంధానమై పోలింగ్ సరళిని నిరంతరం మానిటర్ చేయడం జరుగుతుదని సిఎస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు.



జనవరి నుండి ఇప్పటి వరకూ 176 కోట్ల రూ.లు విలువైన వస్తువులు అనగా 78 కోట్ల రూ.ల నగదు,41 కోట్ల రూ.లు విలువైన ఖరీదైన వస్తువులు, 30కోట్ల రూ.ల విలవైన వివిధ డ్రగ్స్ వంటివి స్వాధీనం చేసుకున్నట్టు సిఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన గత నాలుగు రోజుల్లోనే వివిధ మోడల్ కోడ్ తనిఖీ బృఎందాల ద్వారా 3కోట్ల 39లక్షల రూ.ల విలువైన నగదు,మద్యం,ఇతర వస్తువులను స్వాధీన పర్చుకోగా వాటిలో 80 లక్షల రూ.ల నగదు,కోటి 60 లక్షల రూ.ల విలువైన మద్యం,29 లక్షల రూ.ల విలువైన డ్రగ్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సిఎస్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మరింత కట్టుదిట్టంగా అమలు చేయడం తోపాటు ఇతర అక్రమాల నియంత్రణకు రాష్ట్ర సరిహద్దులు,ఇతర ప్రాంతాల్లో 60 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు సహా 121 చెక్ పోస్టులు అందుబాటులోకి తేవడం జరుగుతోందని సిఎస్ తెలిపారు.

రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో ఓటు ఉన్నప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణాన్నికల్పించడం జరుగుతుందని సిఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల బందోబస్తు నిమిత్తం కేంద్ర,రాష్ట్ర పోలీసు బలగాలతోపాటు తమిళనాడు,కేరళ, కర్నాటక పోలీసుల సహాయం తీసుకోవడం జరుగుతుందని సిఎస్ జవహర్ రెడ్డి చెప్పారు.

## ఎస్సీ, ఎస్టీలే లక్ష్యంగా
# జగన్ మూక దాడులు


- భయబ్రాంతులను చేసి ఎన్నికల్లో గెలవాలని కుట్ర
- దళిత అభ్యర్థిపై దాడిచేస్తుంటే చోద్యం చూస్తారా?
- వైసిపి గూండాలపై తక్షణమే చర్యలు తీసుకోండి
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య



విజయవాడ నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలే లక్ష్యంగా చేసుకొని జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి మూకలు విచ్చలవిడిగా దాడులకు తెగబడుతున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ దళితులను భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా ఎన్నికల్లో ఫలితాలను తమకు అనుకూలంగా మలుచుకోవాలన్నది వైసిపి గూండాల ఆలోచనగా కన్పిస్తోందని, ఎన్నికల కమిషన్ నియమావళికి విరుద్ధంగా ప్రత్తిపాడులో వైసిపి అభ్యర్థి బాలసాని కిరణ్ కుమార్ వాలంటీర్లతో సమావేశం ఏర్పాటుచేశారన్నారు. దీనిని ప్రశ్నించేందుకు వెళ్లిన టిడిపి అభ్యర్థి, మాజీ సీనియర్ ఐఎఎస్ అధికారి అయిన బూర్ల రామాంజనేయులు వాహనంపై వైసిపి గూండాలు స్వైరవిహారం చేసి ఆయనపై దాడికి ప్రయత్నించారన్నారు. ప్రజాగళం సభకు వెళ్లాడన్న అక్కసుతో గిద్దలూరు మండలం పరమేశ్వరనగర్ కు చెందిన గిరిజనుడు మునయ్యను నిన్న వైసిపి గూండాలు గొడ్డలితో అత్యంత దారుణంగా నరికి చంపారన్నారు. ఆ ఘటన జరిగి 24గంటలు గడవకముందే ప్రత్తిపాడులో దళితుడైన టిడిపి అభ్యర్థి రామాంజనేయులు వాహనాన్ని ధ్వంసంచేసి ఆయనపై హత్యాయత్నానికి తెగబడ్డారని, ఎన్నికల నియమావళిని అతిక్రమించడమంటే బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడమే అన్నారు. అదేమని ప్రశ్నించిన రామాంజనేయులుపై దాడికి పాల్పడటం దారుణమని, ప్రత్తిపాడులో రామాంజనేయులుపై దాడిచేసిన వైసిపి గూండాలపై కేసులు నమోదు చేసి, కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నియమావళికి విరుద్దంగా వైసిపి అభ్యర్థితో సమావేశమైన వాలంటీర్లందరినీ తక్షణమే తొలగించాలని కోరారు. తాడేపల్లి ప్యాలెస్ ప్రలోభాలకు లొంగి పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించే పోలీసులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషనర్ దేనన్నారు.

# ఫ్యామిలీకే హెల్ప్ చేయనివాడు మీకేం చేస్తాడు

- పుట్టినరోజు వేడుకలో మోహన్‌బాబు హీట్ పుట్టించే వ్యాఖ్యలు
- ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలు, ఎన్డీఏ వ్యూహాలు సూపర్
- పరోక్షంగా పార్టీల ప్రస్థావన తీసుకొచ్చి జనం నచ్చినోళ్లకు ఓటేయాలని సూచన




తిరుపతి: దేశవ్యాప్తంగా ఎక్కడ చూసిన ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. ఏ చోట విన్నా ఇదే డిస్కషన్. ఎక్కడ చూసిన ఇదే చర్చ. ప్రోగ్రామ్ ఏదైనా సరే రాజకీయం రంగు అంటుకుంటోంది. అలాంటి ఎఫెక్టే మంచు మోహన్ బాబు జన్మదిన వేడుకల్లో కూడా పడింది. అయితే ఎక్కడా నేరుగా పార్టీల ప్రస్తావన లేకుండా పరోక్షంగా పార్టీల ప్రస్తావన తీసుకొచ్చి జనంలో చర్చ లేవదీశారు. తిరుపతిలో ఎంబీయూలో జరిగిన నటుడు మంచు మోహన్ బాబు జన్మదిన వేడుకల్లో రాజకీయ ప్రసంగాలు హీట్ను పుట్టించాయి. మోహన్బాబుసహా ఆయన కుమారుడు మనోజ్ కూడా పొలిటికల్ స్పీచ్ దంచేశారు. ప్రజలకు సూచనలు చేస్తున్నట్టే జరుగుతున్న రాజకీయాలను తూర్పారబట్టారు. నచ్చిన వారికి ఓటు వేసుకోండి అని చెబుతూనే ఎవరికి వేయాలో కూడా చెప్పేశారు. జన్మదిన వేడుకల్లో మంచు మోహన్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని చాలా సందర్భాల్లో కలిశాను. అలాంటి ఆలోచనలు, విధానాలు కలిగిన వ్యక్తి భారతదేశానికి అవసరం. ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి. ఇద్దరూ డబ్బులు ఇస్తారు. ఆ డబ్బులు మనవే.. లంచాలు తీసుకున్న డబ్బులు.. ఆ డబ్బులు తీసుకోండి. ఓటును మాత్రం నచ్చిన వారికి వేసి, భారతదేశ భవిష్యత్తు ముందుకు వెళ్లడానికి సహకరించండి. అని మోహన్ బాబు చెప్పుకొచ్చారు.

అంతకంటే ముందు మాట్లాడిన మంచు మనోజ్ కూడా రాజకీయ ప్రసంగం చేశారు. ఎన్నికల్లో ఓటు ఎవరికి వేయాలో ఎవరికి వేయకూడదో చెప్పుకొచ్చారు. పదిమంది కలువుకొని వెళ్లే లీడర్ని వెతుక్కోండి. వాళ్ల ఫ్యామిలీకే హెల్ప్చేయనివాళ్లు.వాళ్ల చుట్టుపక్కల వారికే హెల్ప్ చేయనివాళ్లు. మీకేం హెల్ప్ చేస్తారు. అది గుర్తుపెట్టుకొని... కరెక్టా చూజ్ చేసుకొని మీకు మీ ఏరియాలో ఉన్న పేదవాళ్లకు ఏ లీడర్ వస్తే సపోర్టివ్గా ఉంటుందో అనలైజ్ చేసి కరెక్టా ఓటు వేయండి. కష్టాల్లో ఉండి ఎక్కువ డబ్బు ఇచ్చే వాళ్లు ఉంటే వద్దని మీకు చెప్పను. ఆ డబ్బు ఇచ్చాడని ఓటు వేయొద్దు. డబ్బు ఇస్తే థాంక్యూ బ్రదర్ అని చెప్పండి. ఆ తర్వాత మీకు నచ్చిన వాళ్లకు ఓటు వేయండని చెప్పారు. మనోజ్ స్పీచ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్గా మారుతోంది. టీడీపీ, వైసీపీ వాళ్లు ఒకరికనొకరు నిందించుకొని ఆ వీడియోను రెండు గ్రూపుల్లో షేర్ చేసుకుంటున్నారు. మనోజ్ జగన్ను నేరుగా విమర్శించకపోయినా టీడీపీకి సపోర్ట్ చేసారని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఓ వైపు మోహన్ బాబు మోదీకి ఓటు వేయాలని చెబితే... మనోజ్ టీడీపీకి సపోర్ట్ చేశారని అంటున్నారు. మొత్తానికి ఇద్దరు తండ్రీకుమారులు కూటమికి మద్దతు తెలియజేశారనే విశ్లేషణ వినిపిస్తోంది.

**2019లో అలా 2024లో ఇలా:** 2019 ఎన్నికల్లో మంచు ఫ్యామిలీ మొత్తం వైఎస్ఆర్సీపీకి మద్దతు ప్రకటించింది. నేరుగా చంద్రబాబును విమర్శించిన మోహన్ బాబు.. జగన్తో కలిసి టీడీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. జగన్ సీఎం అయిన కొద్ది రోజులకు సైలెంట్ అయిపోయారు. తర్వాత మోదీకి మద్దతుగా మాట్లాడటం మొదలు పెట్టారు. ఇప్పుడు ఓటు వేయాలని సూచిస్తున్నారు. శ్రీవిద్యానికేతన్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ 32వ వార్షికోత్సవంతో పాటు, మోహన్ బాబు పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ముఖ్య అతిథులుగా సీనియర్ నటులు మోహన్ లాల్, ముఖేష్ రుషి పాల్గొన్నారు.

## ఏపీలో ఎన్డీఏ కూటమికి
# లోక్‌సత్తా జేపీ మద్దతు

**రాష్ట్రాన్ని కాపాడుకునేందుకేనని జయప్రకాష్ నారాయణ్ ప్రకటన**



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో తన మద్దతు ఎన్డీఏ కూటమికేనని లోక్సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ తెలిపారు. రేపటి నుంచి తనపై కులముద్ర వేస్తారని తెలుసునని, అయినా రాష్ట్ర అభివృద్ధి కోసం తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన తెలిపారు. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి మద్దతు ఇవ్వాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కూటమితోనే రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కూటమి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరగడంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, పరిశ్రమల స్థాపన జరుగుతుందని జయప్రకాశ్ నారాయణ అన్నారు. ఆ నమ్మకం తనకు ఉన్నందునే ఆ కూటమికి మద్దతు తెలువుతున్నట్లు ప్రకటించారు. ప్రజలు, మేధావులు, రైతులు ఆలోచించి పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని కూటమికి మద్దతివ్వాలని కోరారు. ఈ ప్రకటన చేసినందుకు తనపై కులముద్రతో పాటు, తనను దూషించేవాళ్లు కూడా అనేక మంది బయలు దేరుతారని, అయితే నిజాయితీగా రాష్ట్ర భవిష్యత్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. లోక్సత్తా జేపీ కొంత కాలంగా బీజేపీకి మద్దతుగా మాట్లాడుతున్నారు. మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా సమర్థిస్తూ వస్తున్నారు. అదే సమయంలో ఇటీవల ఓ కార్యక్రమంలో జగన్ తో కలిసి పాల్గొన్నారు. ఆ తర్వాత ఆయన వైసీపీలో చేరుతారన్న ప్రచారం జరిగింది. దీన్ని అప్పుడే ఖండించారు. కార్యక్రమంలో పాల్గొన్నాను తప్ప రాజకీయాలపై చర్చించలేదన్నారు. తర్వాత ఒకటి రెండు సందర్భాల్లో యూట్యూబ్ ఇంటర్వ్యూల్లో జగన్ పాలనపై పాజిటివ్ కామెంట్స్ చేశారు. అయితే చాలా అంశాలపై వ్యతిరేకంగా స్పందించారు. శాంతిభద్రతలు, ఆర్థిక నిర్వహణ, అభివృద్ధి లేకపోవడం వంటి అంశాలపై జగన్ పాలనపై విమర్శలు చేశారు.





## ప్రపంచ ఆర్థిక శక్తులుగా

# అభివృద్ధి చెందుతున్న దేశాలు

**2050 నాటికి ప్రపంచ మార్కెట్ రెట్టింపుకు అవకాశాలు**

**30 ఏళ్లలో జర్మనీ, జపాన్, అమెరికా దేశాలని అధిగమించి శాసించే స్థాయికి**

**నేడు అభివృద్ధి పథంలో ప్రయాణిస్తున్న దేశాలే మరో 30 ఏళ్లలో జర్మనీ, జపాన్, అమెరికా దేశాలని అధిగమించి ప్రపంచ ఆర్థిక రంగాన్ని శాసించే దేశాలుగా ఎదుగుతాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు బ్రెక్సిట్, కరోనావైరస్, దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య కలహాలు సవాళ్లుగా కనిపిస్తున్నప్పటికీ, రానున్న దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అంచనా. ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా వృద్ధి రేటుని 26 శాతంగా అంచనా వేసినప్పటికీ, 2050 నాటికి ప్రపంచ మార్కెట్ ప్రస్తుతం ఉన్న స్థాయి కన్నా రెట్టింపు కావచ్చు. ఈ ఎదుగుదలతో పాటు ప్రపంచంలో అనేక మార్పులు కూడా చోటు చేసుకుంటాయి. భవిష్యత్ ఎలా ఉంటుందనే విషయాన్ని కచ్చితంగా చెప్పలేకపోయినప్పటికీ, అత్యధిక మంది ఆర్థిక వేత్తలు మాత్రం నేడు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లే రేపటి ఆర్థిక సూపర్ పవర్‌లనే విషయాన్ని ఏకాభిప్రాయంతో చెబుతున్నారు. అభివృద్ధి పథంలో ఉన్న దేశాలలో గణనీయంగా చోటు చేసుకుంటున్న మార్పులని అక్కడి ప్రజలు స్వీకరిస్తున్న విధానం, ఆ దేశాల్లో నివసించడం వలన ఉండే లాభాలు, ఎదురవుతున్న సవాళ్ళను అర్ధం చేసుకునేందుకు ఐదు దేశాల ప్రజలతో కొందరు పాత్రికేయులు చర్చలు జరిపారు. మరిన్ని వివరాలలోకి వెళితే.**

### నైజీరియా




ఆఫ్రికాలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ నైజీరియా కూడా 2050 కల్లా ఏటా 4.2 వృద్ధి రేటుతో, 22 వ స్థానం నుంచి 14 వ స్థానానికి చేరి బలమైన ఆర్థిక వ్యవస్థగా రూపొందుతుంది. ఇక్కడి ప్రభుత్వం అవినీతి నిర్మూలనతో సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ , ప్రజలు మాత్రం దేశ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. నైజీరియా జనాభాలో 30 శాతం మంది కొత్తగా వ్యాపారాలు ప్రారంభించిన వారున్నారని గ్లోబల్ ఎంట్రీప్రీన్యూర్ షిప్ మానిటరింగ్ డేటా పేర్కొంది. ఇది ప్రపంచంలోనే అత్యధిక శాతం. నైజీరియాలో ఒక ఉత్సాహకర వాతావరణం నెలకొని ఉందని యాక్సిలరేట్ టివి ఛానల్ అధినేత కోలెట్ ఓటుశేషో చెప్పారు.నైజీరియాలో ప్రజలు సహజంగా కష్టపడే మనస్తత్వం కలిగి ఉంటారని దీంతో, ఎప్పుడూ ఎదో ఒక పనిలో నిమగ్నమై ఉంటారని అన్నారు.దేశంలో రవాణా సదుపాయాలు మాత్రం తక్కువగా ఉన్నప్పటికీ, వాటిని కూడా ఇక్కడ ప్రజలు వ్యాపార అవకాశంగా మలుచుకున్నారని చెప్పారు. ఉబెర్ ని పోలిన మోటార్ బైక్ యాప్ ఒకడాస్ ఎక్కువ వాడుకలో ఉందని చెప్పారుదేశ భవిష్యత్ పట్ల నైజీరియా ప్రజలకి ఆశ ఉన్నప్పటికీ, ప్రభుత్వ శాఖల్లో ఉన్న అవినీతి వలన విదేశీ పెట్టుబడులు రావేమో అన్న అనుమానం కూడా ఉంది.తమ దేశంలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న దేశం గురించి కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని, లేకపోతె తమ దేశపు సహజ వనరులను, ముడి సరుకులను కొల్లగొట్టే ప్రమాదం ఉందని, ట్రావ్ సోలో అధినేత షిజోబా అన్యోహ అన్నారు. కొత్తగా వచ్చేవారు మంచి స్కూలు, ఆహారం, నైట్ లైఫ్ ఉండే లాగోస్ లో కానీ అబూజాలో కానీ ఉంటే బాగుంటుందని చెప్పారు. ముందుగా పరిచయం ఉన్నవారెవరైనా ఉంటే బాగుంటుందని లేదంటే వీధి దొంగలు బారిన పడే అవకాశం ఉందని అన్నారు. చుట్టూ ఉన్నవారిని గమనించుతూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

ఆర్థిక శక్తి, మానవ జాతికి, ఖగోళానికి ముఖ్యమైన లఘు కథనాత్మకాలను రూపుదిద్దడం రెంటిలోనూ యువ ఆర్థిక వ్యవస్థలు ప్రముఖ పాత్ర వహిస్తున్న నేపథ్యంలో ప్రపంచపు శక్తి, ప్రాబల్యాల అక్షం సున్నితంగా మారుతున్నది. పాశ్చాత్య దేశాలు ఆకారం, ఒప్పొందాలు రూపొందించగా మిగతా ప్రపంచదేశాలు వాటిని అనుసరించే కాలం చెల్లింది. నేడు ఉద్భవిస్తున్న ఆర్థిక వ్యవస్థలు తమ సొంత గళం వినిపిస్తున్నాయి, అందులో మన దేశపు గళం అత్యంత శక్తివంతమైన గళం. భౌగోళిక రాజకీయ సుస్థిరత, ఏకీభవన శక్తి, అంతర్‌గ్రహ అంతరిక్ష యానం, మహిళలను నాయకత్వ స్థాయికి చేర్చడం, దారిద్ర్య నిర్మూలనం, ఆరోగ్య సేవల అందుబాటు, పరిరక్షణ, పర్యావరణ చర్యలు, నిర్వహణీయత వంటి అన్ని రంగాలలో ప్రపంచ లక్ష్యాల సాధనలో భారతదేశపు పాత్ర కీలకం.భారతదేశం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అవడం వలన దాని ఇంధన అవసరాలు తప్పకుండా పెరుగుతాయి. అంటే మనం భూగోళానికి, ప్రజానీకానికి ఏది మంచిదో ఎంచుకోవాలని దీని అర్థమా? కాదు. స్పష్టంగా, మెరుగైన పద్ధతి మరొకటి ఉన్నది.

స్వచ్ఛ ఇంధనంలో మన పెట్టుబడులు మన ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వడమే కాకుండా తద్వారా నూతన సాంకేతికతల లో మరిన్ని ఉద్యోగావకాశాలు, ప్రజా బాహుళ్యానికి మెరుగైన జీవన ప్రమాణాలు, మెరుగైన గాలి, నీరు, మెరుగైన భూ వినియోగత సిద్ధిస్తాయి.

ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ (పీడబ్ల్యూసీ) అంతర్జాతీయ సంస్థ విడుదల చేసిన 'ది వరల్డ్ ఇన్ 2050' నివేదిక ప్రస్తుతం అభివృాద్ధి చెందుతున్న జాబితాలో ఉన్న 7 దేశాలలో 6 దేశాలు ఇంకో 30 ఏళ్లలో అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరుతాయని పేర్కొంది. అమెరికా (రెండవ స్థానం నుంచి 3వ స్థానానికి), జపాన్ (4 నుంచి 8వ స్థానానికి) జర్మనీ (5 నుంచి 9 వ స్థానానికి) పడిపోతాయని వ్యాఖ్యానించింది. వియత్నాం, ఫిలిప్పీన్స్, నైజీరియా లాంటి ఆర్థిక వ్యవస్థలు కూడా మరో 30 ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి చెందుతాయని ఈ నివేదిక చెప్పింది.

### భారత్



ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశాలలో రెండవ స్థానంలో ఉన్న భారత దేశం మరో మూడు దశాబ్దాల్లో ఏటా సగటున 5 శాతం స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) పెరుగుదలతో గణనీయంగా ఆర్థిక అభివృద్ధి సాధించనుందని నివేదిక పేర్కొంది. 2050 కల్లా భారతదేశం, అమెరికాను అధిగమించి ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తిలో 15 శాతం వాటాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో రెండవ స్థానంలో నిలుస్తుందని అంచనా వేసింది. ఈ అభివృద్ధి ఫలాలు ఇప్పటికే ప్రజలకు చేరడం ప్రారంభమైంది. 20వ శతాబ్దం చివర నుంచి 21వ శతాబ్దం ఆరంభం వరకు నా కళ్ళ ముందు దేశ స్వరూపం మారిపోవడం చూస్తున్నాను అని టాక్ ట్రావెల్ యాప్ నిర్వాహకుడు సౌరభ్ జిందాల్ అన్నారు. ఆర్థిక రంగంలో చోటు చేసుకున్న మార్పులు ప్రజల జీవన విధానంలో, నగర జీవితంలో, దేశ పౌరుల నడవడిక, అలవాట్లలో అనేక మార్పులు తెచ్చాయని ఆయన వివరించారు. ఉదాహరణకు గత 15 ఏళ్లలో ప్రజలు వాడుతున్న టీవీ సెట్లలో, కారు బ్రాండ్లలో, మొబైల్ ఫోన్ నాణ్యతలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు.విమాన ప్రయాణాలు చాలా మందికి అందుబాటులోకి రావడమే కాకుండా, చాలామంది ఖరీదైన, విలాసవంతమైన భవనాలలో నివసిస్తున్నారని అన్నారు. ఈ అభివృద్ధి అంత సులభంగా జరగలేదు. దేశంలో చాలా కార్లు ఉన్నప్పటికీ తగినంత మౌలిక సౌకర్యాలు మాత్రం అభివృద్ధి చెందలేదు. తగిన నియంత్రణ లేకపోవడంతో దిల్లీ లాంటి నగరాల్లో కాలుష్యం తీవ్ర స్థాయిలో పెరిగింది. ఈ అభివృద్ధి దేశంలో ప్రతి పౌరుడికీ సమానంగా అందలేదు. ఇక్కడ చాలా మంది ప్రజలు మెరుగైన జీవన ప్రమాణాలను అనుభవించటం లేదు. ఉదాహరణకు ఒక ఆకాశ హార్మ్యం లాంటి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ పక్కనే ఒక మురికివాడ కూడా ఉంటుంది. దేశంలో మహిళల పట్ల ప్రవర్తించే తీరు, నేరాల స్థాయి కూడా కొంత ఆగ్రహానికి గురి చేసే అంశంగా ఉంది. ఒక దేశ అభివృద్ధి ఆ దేశ ప్రజలు అనుభవిస్తున్న హక్కుల మీద కూడా ఆధారపడి ఉంటుంది. ఈ దిశలో ఇంకా చాలా ముందుకు ప్రయాణించాల్సి ఉంది అని మైసూర్‌లో నివసించే బ్లాగర్ నమిత కులకర్ణి అభిప్రాయపడ్డారు. మహిళలు పబ్లిక్ స్థలాలలో సురక్షితంగా ఉన్నారనేంత వరకు ఎంత అభివృద్ధి జరిగినా నిరర్ధకమని అన్నారు. ఎవరైనా విదేశీయలు భారత దేశం వచ్చి స్థిరపడాలనుకుంటే ముందుగా ఈ దేశ పరిస్థితులను పరిశోధించి రావాలని సలహా ఇచ్చారు. ఈ దేశంలో వివిధ ప్రాంతాల మధ్య భాష, సంస్కృతి, అలవాట్లు, సంప్రదాయాలలో అనేక వ్యత్యాసాలు ఉంటాయని చెప్పారు. నాకైతే ఈశాన్య రాష్ట్రాలంటే ఇష్టం అని నమిత తెలిపారు. వాళ్ళ దేశాలలో ఉండే పద్ధతులను ఇక్కడ అవలంబించాలని చూడటం కంటే, ఇక్కడ ఉన్న పద్ధతులకు అనుగుణంగా వారే మారితే బాగుంటుందని కొంత మంది సలహా ఇస్తారు. భారతదేశానికి అలవాటు పడండి, కానీ దేశం మీ కోసం మారదు అని జిందాల్ అన్నారు.

### చైనా




పర్చేసింగ్ పవర్ పారిటీ (పిపిపి) అనే అంతర్జాతీయ సంస్థ అంచనా వేసిన స్థూల జాతీయ ఉత్పత్తి ప్రకారం, చైనా ఇప్పటికే ప్రపంచంలోనే అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా పరిణమించింది. ఇది ఇప్పటికే ఆర్థికంగా ఎదిగినప్పటికీ, ఈ ఎదుగుదల కేవలం శిఖరానికి ఒక అంచులాంటిదేనని, భవిష్యత్లో ఇది మరింత అభివృద్ధి చెందుతుందని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. చైనాలో నివసిస్తున్న వారి కళ్ళ ముందే అతి పెద్ద ఆర్థిక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గత కొన్నేళ్లుగా నేను నివసిస్తున్న షిజో ఇండస్ట్రియల్ పార్క్ షాపింగ్ మాల్స్, పార్కులు , రెస్టారంట్లు , ట్రాఫిక్ తో నిండిపోయింది. ఇక్కడికి నేను 15 ఏళ్ల క్రితం వచ్చినప్పుడు ఇక్కడ అంతా వ్యవసాయ భూమి ఉండేది , అని వన్ మినిట్ చైనీస్ బుక్స్ అనే పుస్తకం రాసిన రోవాన్ కోల్ చెప్పారు. ఇది చైనాలో ప్రతి రోజు జరుగుతున్న కథే. దేశం అంతా శరవేగంగా మారిపోతోంది. ఈ మార్పులు కొత్త వ్యాపారవేత్తలకు, పారిశ్రామికవేత్తలకు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు స్వాగతం పలుకుతు న్నాయి. చాలా మంది కొత్త వ్యాపారవేత్తలు తమ వ్యాపారాన్ని చైనాలో అతి పెద్ద నగరమైన షాంఘైలో ప్రారంభిస్తారు. షాంఘై, వాణిజ్య నగరమని ఫల్ క్రం స్ట్రాటజిక్ అడ్వైజర్స్ సంస్థ వ్యవస్థాపకులు జాన్ పాబన్ అన్నారు. ఆయన అమెరికా దేశస్థుడు.పొద్దునే మార్కెట్లలో, ట్రాఫిక్ లైట్ల దగ్గర పని చేసే చిన్న వ్యాపారుల నుంచి రాత్రి పొద్దు పోయే వరకు ఆఫీస్‌లలో పని చేసే ఉద్యోగుల వరకు ప్రతి ఒక్కరు ఇక్కడ పరుగులు పెట్టాల్సిందే. పాబన్ ఇంతకు ముందు నివసించిన న్యూయార్క్ నగరంతో పోల్చి చూస్తే ఇక్కడ అందరూ ఏదైనా విషయం వినడానికి, సలహా ఇవ్వడానికి ముందుకు వస్తారని అన్నారు. ఇక్కడ బ్రతకాలంటే తప్పనిసరిగా చైనీస్ భాష మాండరిన్ నేర్చుకోవాల్సి ఉంటుంది. చైనాలో ఇంతకు ముందు లాంటి పరిస్థితులు లేవని, పాబన్ అన్నారు. భాష రాకపోతే ఇక్కడ ఉద్యోగం దొరకడం కష్టం మాత్రమే కాకుండా ఇక్కడ ప్రజలు కూడా వారితో కలవడానికి ఆమోదించరు.

### బ్రెజిల్




దక్షిణ అమెరికాలో అత్యంత శక్తివంతమైన దేశం బ్రెజిల్ 2050 నాటికల్లా జపాన్, జర్మనీ, రష్యాలని అధిగమించి ప్రపంచంలోనే ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. మంచి సహజ వనరులు కలిగిన దేశంగా బ్రెజిల్ గత కొన్ని దశాబ్దాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వ శాఖల్లో నెలకొన్న అవినీతి, ఆర్థికమాంద్యం నియంత్రణ చేసే అంశాలలో ఈ దేశం కొన్ని సవాళ్ళను ఎదుర్కొంటోంది. 2000 సంవత్సరం తర్వాత నుంచి 2010 ప్రారంభం వరకు ఆర్థిక వ్యవస్థకి సంబంధించి దేశంలో జరుగుతున్న పరిస్థితిని అంతా నేను గమనించాను. ఈ దేశంలో ఆవిర్భవించిన ఒక కొత్త మధ్య తరగతి పట్ల ఇక్కడి ప్రజలు చాలా గర్వపడుతున్నారని స్యావు బెర్ సట్ అనే బ్రెజిల్ పౌరుడు చెప్పారు. అదే సమయంలో పెద్ద నగరాలైన రియో డి జెనియోరో, సావ్ పాలో లాంటి నగరాలు సామాన్య ప్రజల నివాసానికి అందుబాటులో లేవని అన్నారు. ఇక్కడ జరగాల్సిన అభివృద్ధి కంటే అధికంగా అభివృద్ధి జరుగుతుందేమో అని ఒక దశలో అనిపించిందని అన్నారు. జరుగుతున్న అభివృాఎద్ధికి సరితూగే స్థాయిలో వ్యాపార కూడళ్లు, రైల్ మార్గాలు, రోడ్ మార్గాలు, నౌకా కేంద్రాలు లేవని తెలిపారు. బ్రెజిల్‌కి ఎదురైనా సవాళ్ళే ఆ దేశం టెక్నాలజీని త్వరితగతిన వినియోగించడానికి సహకరించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో అధిక అభివృద్ధి ఆర్థికమాంద్యానికి దారి తీస్తుంది. పెరుగుతున్న ఆర్థిక మాంద్యాన్ని తట్టుకోవడానికి బ్రెజిల్ చేసిన ద్రవ్య నిల్వలు వలన ఆ దేశం ఆర్థిక, సాంకేతిక శక్తిగా తయారు అవ్వడానికి సహకరించిందని అన్నలిసా నాష్ ఫెర్నాండేజ్, ఇంటర్ కల్చరల్ స్ట్రాటెజిస్ట్ చెప్పారు. స్మార్ట్ ఫోన్‌ల విప్లవం మార్కెట్‌ని వెల్లువెత్తక ముందే ఇక్కడ ప్రజలు గత 20సంవత్సరాల నుంచి ఏటిఎంల ద్వారా పేపాల్, వెన్‌మోలను వాడి ఆర్థిక లావాదేవీలు జరుపుతున్నారని అన్నారు. 2016లో చోటు చేసుకున్న ఆర్థికమాంద్యం దేశాన్ని కొంత వెనక్కి నెట్టేసినప్పటికీ, గత సంవత్సరం అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వంతో దేశం మళ్ళీ ఆర్థికంగా పుంజుకుంటుందని రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. కొన్ని ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ భవిష్యత్ ఆశాజనకంగా ఉందనే ఆశ ఉందని, బ్రెజిల్ దేశస్థుడు సిల్వానా ఫ్రాఫియెర్ అన్నారు. గనులు, వ్యవసాయం, పారిశ్రామిక ఉత్పత్తుల రంగాలలో బ్రెజిల్ ప్రపంచంలోనే ఒక పెద్ద ఆర్థిక శక్తి. సర్వీస్ రంగం కూడా అభివృద్ధి చెందుతోంది. పర్యాటక రంగంలో పెట్టుబడులు కూడా పెరుగుతున్నాయి ఆర్థిక వ్యవస్థ ఎలా ఉన్నప్పటికీ ఈ దేశంలో కొత్త వారికి అవకాశాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. కాకపోతే వాళ్ళు ఈ దేశపు భాషని నేర్చుకోవాల్సి ఉంటుంది. బ్రెజిల్ విదేశీయులకు స్నేహపూర్వకంగా స్వాగతం పలుకుతుంది. బ్రెజిల్ దేశస్థులు సాంఘికంగా ప్రజలతో ఎక్కువ కలిసిపోయే మనుషులు. విదేశీయులు వారి దేశ సంస్కృతి, భాష పై ఆసక్తి చూపించడాన్ని బ్రెజిల్ ప్రజలు ఇష్టపడతారు, అని ఫ్రాఫియెర్ చెప్పారు. పోర్చుగీస్ నేర్చుకుంటే సొంత దేశంలో ఉన్న భావనే కల్గుతుంది.

### మెక్సికో



మెక్సికో2050 నాటికి ప్రస్తుతం ఉన్న పదకొండవ స్థానం నుంచి ప్రపంచంలోనే ఏడవ పెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక పరిస్థితి నష్టాలలో ఉన్నప్పటికీ ఇటీవల కాలంలో, మెక్సికో పారిశ్రామిక ఉత్పత్తులు, ఎగుమతులు పై పెట్టిన దృష్టి దేశ ఆర్థిక ప్రగతికి కారణమైంది. గత పది సంవత్సరాల నుంచి మెక్సికన్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి పథంలో నడుస్తోంది, కానీ నేను అనుకున్నంత, దేశానికి ఉన్న శక్తి సామర్ధ్యాల కనుగుణంగా అభివృద్ధి చెందలేదని, పుయెర్టో వాల్లర్తాలో నివసించే బ్లాగర్ ఫెడెరికో ఆరిజబలగా చెప్పారు. ఇంధనం ధర గత 5 సంవత్సరాలలో రెట్టింపు అవ్వడమే కాకుండా మెక్సికన్ కరెన్సీ పేసో విలువ కూడా గత పది సంవత్సరాలలో 50 శాతానికి పడిపోయింది. కానీ, అవకాశాలు దొరికి కష్టపడి పని చేస్తే ఎన్నో ఖరీదైన దేశాల కంటే మెరుగైన జీవితం ఇక్కడ అనుభవించవచ్చని, అయన అన్నారు వైద్యం, రవాణా సౌకర్యాలు ఈ దేశంలో అందరికి అందుబాటులో ఉంటాయని అన్నారు మెక్సికో నగరంలో ఎక్కడికి వెళ్లాలన్న 4 నుంచి 10 డాలర్లు ( 800 రూపాయిల లోపే ) ఖర్చవుతుందని ఇంటర్నేషనల్ లివింగ్ సీనియర్ ఎడిటర్, అమెరికా దేశస్థురాలు సూజన్ హాస్కిన్స్, చెప్పారు. ఆమె ప్రస్తుతం మెరిడా, యుకాటన్‌లో నివసిస్తున్నారు. ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలాగే ఇక్కడ కూడా మౌలిక సదుపాయాల కొరత ఉంది. కానీ, ప్రభుత్వం 44 బిలియన్ డాలర్ల (33,000 కోట్ల రూపాయిలను) పెట్టుబడిని మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రకటించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. మెక్సికోలో కూడా వివిధ ప్రాంతాల మధ్య సంస్కృాఎతి, వాతావరణ వ్యత్యాసాలు ఉన్నాయి. ఈ దేశంలో స్థిరపడాలనుకునే విదేశీయులు కొంత పరిశోధన చేసి, కొన్ని నగరాలు చూసి, ఎక్కడ ఉండాలో నిర్ణయించుకుంటే బాగుంటుందని మెక్సికన్ దేశస్థులు విదేశీయులకి సలహా ఇచ్చారు. ఈ దేశంలో ఉండాలంటే స్పానిష్ భాష తెలిసి ఉండటం చాలా ముఖ్యం. ఇతరులతో మాట్లాడేటప్పుడు వచ్చే ఇబ్బందులు ఎదుర్కోవడానికి ఇక్కడ ప్రజలు చాలా సహాయం చేస్తారని హాస్కిన్స్ అన్నారు.



# కొత్త టెక్నాలజీకి బీసీసీఐ శ్రీకారం

ఐపీఎల్ 2024 సీజన్లో అంపైర్ల తప్పిదాలను తగ్గించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చినట్లు తెలుస్తోంది. స్మార్ట్ రిప్లే సిస్టమ్ ద్వారా క్రికెట్ టెక్నాలజీలో అప్గ్రేడ్ తీసుకురానుంది. అప్కమింగ్ ఐపీఎల్ సీజన్లో ఈ టెక్నాలజీని ప్రవేశపెట్టనుంది. ఈ స్మార్ట్ రిప్లే సిస్టమ్ ద్వారా అంపైర్ల తప్పిదాలకు చెక్ పెట్టవచ్చు. అత్యంత వేగంగా కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు అంపైర్లకు ఈ టెక్నాలజీ ఉపయోగపడనుంది. అయితే ఈ విషయంపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన రావాల్సింది. ప్రముఖ క్రికెట్ వెబ్సైట్ ప్రకారం.. క్రికెట్ టెక్నాలజీలో ఇది ఓ విప్లవమని చెప్పవచ్చు. ముఖ్యంగా మైదానంలో అంపైర్లు కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగపడుతోంది. స్మార్ట్ రిప్లే సిస్టమ్ ప్రకారం.. టీవీ అంపైర్ నేరుగా హాక్ ఐ ఆపరేటర్స్ ద్వారా ఇన్పుట్స్ తీసుకుంటాడు. మైదానం చుట్టూ పెట్టే ఎనిమిది హైస్పీడ్ హాక్ ఐ కెమెరాల నుంచి బ్రాడ్ కాస్టర్ డైరెక్టర్తో సంబంధం లేకుండా రీప్లేలను టీవీ అంపైర్ పరిశీలించవచ్చు. తద్వారా టీవీ అంపైర్కు కావాల్సిన సాక్ష్యాలను అత్యంత వేగంగా సేకరించే వీలు ఉంటుంది. ప్రస్తుతం కొనసాగుతున్న టెక్నాలజీ ప్రకారం టీవీ అంపైర్.. హాక్ ఐ ఆపరేటర్స్ మధ్య బ్రాడ్ కాస్ట్ డైరెక్టర్ ఉంటాడు.

టీవీ అంపైర్కు కావాల్సిన యాంగిల్స్ను బ్రాడ్కాస్ట్ డైరెక్టర్కు కోరితే అతను హాక్ఐ ఆపరేటర్స్ సాయంతో అంపైర్కు అందిస్తాడు. అయితే స్మార్ట్ రిప్లే సిస్టమ్ ద్వారా బ్రాడ్కాస్టర్తో సంబంధం లేకుండానే హాక్ ఐ ఆపరేటర్స్ నుంచి కావాల్సిన యాంగిల్స్ విజువల్స్ను టీవీ అంపైర్ తీసుకోవచ్చు. ఈ పద్ధతి ద్వారా చాలా వేగంగా స్ప్లిట్ స్క్రీన్ విజువల్స్ చూడవచ్చు. తద్వారా కచ్చితమైన నిర్ణయం తీసుకునే అవకాశం టీవీ అంపైర్కు లభిస్తోంది.



# ధోనీ వర్సెస్ కోహ్లి

## చెపాక్‌లో పైచేయి ఎవరిది?

మరో రెండు రోజుల్లో మెగా లీగ్ ఐపీఎల్ ప్రారంభంకానుంది. రెండు నెలల పాటు సాగే ఈ మహాసమరం మార్చి 22 నుంచి షురూ కానుంది. తొలి మ్యాచ్లో చెపాక్ వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఈ పోరులో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లినే. ఆత్మీయులైన ధోనీ, కోహ్లి మైదానంలో ప్రత్యర్థుల్లా బరిలోకి దిగనున్నారు. దాదాపు ఏడాది తర్వాత ధోనీ, రెండు నెలల విరామం అనంతరం విరాట్ రీఎంట్రి ఇవ్వనున్నారు.

అందుకే ఈ మ్యాచ్ కోసం క్రికెట్ ప్రపంచమంతా ఎదురుచూస్తోంది. ఈ మ్యాచ్ క్రేజ్ గురించి ఒక్కమాటలో చెప్పాలంటే.. ఎవరైనా ఈ మ్యాచ్ టిక్కెట్లు ఇప్పించండి అంటూ సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సోషల్ మీడియాలో ప్రాధేయపడుతున్నాడు. దీన్ని బట్టి అర్థమై ఉంటుంది. మ్యాచ్ గురించి ఎంతలా ఎదురుచూస్తున్నారో. ధోనీ–కోహ్లి ఫైట్తో పాటు ప్రారంభ వేడుకలు కూడా ఉండనుండటంతో టికెట్స్కు భారీ డిమాండ్ పెరిగింది. అయితే చెపాక్ చరిత్రను చూస్తే ఆర్సీబీపై సీఎస్కే జట్టుదే ఆధిపత్యం. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఇరు జట్లు ఎనిమిది సార్లు తలపడ్డాయి. బెంగళూరు ఒక్కసారి మాత్రమే విజయం సాధించింది.

మిగిలిన మ్యాచ్లన్నింట్లో సీఎస్కేదే గెలువు. ఐపీఎల్ తొలి సీజన్ 2008లో చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్లో సీఎస్కేని ఆర్సీబీ ఓడించింది. కానీ ఆ తర్వాత వరుసగా ఏడు మ్యాచ్లో బెంగళూరు ఓటమిపాలైంది. మరి, ఈ సారైనా ఈ వరుస ఓటములకు ఆర్సీబీ బ్రేక్ వేస్తుందో లేదో చూడాలి. ఓవరాల్గా , 31 మ్యాచ్లో తలపడ్డాయి.

చెన్నై 20, బెంగళూరు 10 మ్యాచ్లో గెలిచాయి. ఓ మ్యాచ్ ఫలితం రాలేదు. ఇక చెన్నైపై ఆర్సీబీ అత్యధిక స్కోరు 218, అలాగే అత్యల్ప స్కోరు 70 పరుగులు. మరోవైపు బెంగళూరుపై సీఎస్కేకు అత్యధిక స్కోరు 226, అత్యల్ప స్కోరు 86 పరుగులు. గత సీజన్లో ఇరు జట్లు ఒక్క మ్యాచ్లోనే తలపడ్డాయి. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్లో చెన్నై జట్టు విజయం సాధించింది. సీఎస్కేతో గత అయిదు మ్యాచ్లో ఆర్సీబీ ఒక్క మ్యాచ్లోనే గెలిచింది.


## శ్రీలీల డ్యాన్స్‌కు

# అశ్విన్ ఫిదా

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల డ్యాన్స్కు టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఫిదా అయ్యాడు. సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా తెరకెక్కిన గుంటూరు కారం చిత్రంలో శ్రీలీల హీరోయిన్గా నటించింది. ఈ సినిమాలోని కుర్చీని మడతపెట్టి అనే సాంగ్కు శ్రీలీల దుమ్మురేపింది. అదిరిపోయే స్టెప్పులతో అభిమానుల మనసులను దోచుకుంది. తాజాగా ఈ సినిమా గురించి తన యూ ట్యూబ్ చానెల్లో ప్రస్తావించిన అశ్విన్.. ఈ సాంగ్ను చూడాలని అభిమానులను కోరాడు. ఓ అభిమానితో మాట్లాడుతూ ఈ సినిమా గురించి ప్రత్యేకంగా మాట్లాడాడు. 'మహేశ్ బాబు మూవీ గుంటూరు కారం సాంగ్లో శ్రీలీల డ్యాన్స్ భయంకరంగా ఉంది. ఇప్పటికీ ఆ సాంగ్ చూడకపోతే యూట్యూబ్లో గుంటూరు కారం శ్రీలీల డ్యాన్స్ అని టైప్ చేసి చూడండి.

మహేశ్ బాబు, శ్రీలీల అదిరిపోయే పెర్ఫామెన్స్ ఇచ్చారు. ఈ సాంగ్ ఐపీఎల్లో సన్రైజర్స్ జట్టుకు మంచి ఊపు తీసుకొస్తుంది.'అని తెలిపాడు. ఈ వీడియోను మహేశ్ బాబు అభిమానులు సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో వైరల్గా మారింది. ఐపీఎల్లో అశ్విన్.. రాజస్థాన్ రాయల్స్కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. మంగళవారమే ఆ జట్టుతో కలిసాడు. స్పిన్ ఆల్రౌండర్గా అశ్విన్ రాజస్థాన్ రాయల్స్కు కీలకం కానున్నాడు.

త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిన గుంటూరు కారం ఈ ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ విజయాన్ని అందుకోలే కపోయిన ఈ చిత్రం మిక్స్డ్ టాక్ను సొంతం చేసుకుంది. ఓ తాగుబోతు, యూట్యూబ్ ఫేమస్ చెప్పిన కుర్చీ మడతపెట్టి మాటను ఎస్ఎస్ థమన్ సాంగ్గా స్వరపరిచాడు. ఆరంభం లో ఈ సాంగ్పై తీవ్ర విమర్శలు వచ్చినా.. మాస్ ఆడియన్స్కు బాగా కనెక్ట్ అయ్యింది. అశ్విన్ సైతం ఈ సాంగ్కు ఫిదా అయ్యాడు.





# గ్రీన్ జెర్సీలో మెరిసిన ఆర్సీబీ ఆటగాళ్లు



ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభానికి ముందు బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ (ఆర్సీబీ) మంగళవారం రాత్రి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ అన్బాక్స్ పేరిట ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆర్సీబీ మహిళ, పురుష జట్టు సభ్యులు పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఇక ఈ కార్యక్రమం ముగించుకుని ఆర్సీబీ ఆటగాళ్లు నేరుగా ప్రత్యేక విమానంలో చెన్నై వెళ్లిపోయారు. ఈ నెల 22న చెపాక్ స్టేడియం వేదికగా జరిగే ఐపీఎల్–2024 ప్రారంభ మ్యాచ్లో బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసమే ఆర్సీబీ ప్లేయర్లు చెన్నై చేరుకున్నారు. ఇక బుధవారం ఉదయం బెంగళూరు ఆటగాళ్లు చిన్న ఫోటో షూట్లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా వారు తమ గ్రీన్ జెర్సీని ధరించారు. ఆర్సీబీ 2011 నుంచి ప్రతి ఐపీఎల్ సీజన్లో గ్రీన్ జెర్సీలో ఒక మ్యాచ్ ఆడుతోంది. పర్యావరణ హితం కోరుతూ ఇలా బెంగళూరు ప్లేయర్లు ఒక మ్యాచ్లో గ్రీన్ జెర్సీలో కనిపిస్తారు. తాజాగా ఐపీఎల్–17కు సంబంధించిన గ్రీన్ జెర్సీని జట్టు సభ్యులు ఈ ఫొటోషూట్లో రివీల్ చేశారు. ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్, విరాట్ కోహ్లి, మహ్మద్ సిరాజ్, గ్లెన్ మ్యాక్స్వెల్, రజత్ పాటీదార్, మహిపాల్ లోమ్రోర్ ఇలా గ్రీన్ జెర్సీలో మెరిశారు.

ఇదిలాఉంటే.. ఆర్సీబీ ఇప్పటివరకు ఒక్క ఐపీఎల్ టైటిల్ కూడా గెలవని విషయం తెలిసిందే. తాజాగా ఆర్సీబీ మహిళలు డబ్ల్యూపీఎల్ రెండో సీజన్ టైటిల్ గెలవడంతో ఇప్పుడు పురుష జట్టుపై కూడా ఆర్సీబీ యాజమాన్యం భారీగా ఆశలు పెట్టుకుంది. ఈసారి ఎలాగైనా ఐపీఎల్ టైటిల్ గెలవాలని ఫ్రాంచైజీతో పాటు ఆర్సీబీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇక దాదాపు రెండు నెలల విరామం తర్వాత బ్యాట్ పడుతున్న రన్ మెషీన్ విరాట్ కోహ్లిపైనే అందరి దృష్టి ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కోహ్లి రాణిస్తే ఆర్సీబీకి తిరుగు ఉండదు. అలాగే విరాట్కు కూడా ఈసారి ఐపీఎల్లో రాణించడం చాలా కీలకం. ఎందుకంటే జూన్లో జరిగే టీ20 ప్రపంచకప్లో టీమిండియాలో చోటు కోసం కోహ్లి ఈ టోర్నీలో చేసే ప్రదర్శన కీలకం కానుంది. ఐపీఎల్–2024 కోసం ఆర్సీబీ స్క్వాడ్: ఫాఫ్ డుప్లెసిస్ (కెప్టెన్), గ్లెన్ మ్యాక్స్వెల్, విరాట్ కోహ్లి, రజత్ పాటీదార్, అనుజ్ రావత్, దినేష్ కార్తీక్, సుయాష్ ప్రభుదేసాయి, విల్ జాక్స్, మహిపాల్ లోమ్రోర్, కరణ్ శర్మ, మనోజ్ భాండాగే, మయాంక్ డాగర్, విజయ్ కుమార్ వైషాక్, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్, కామెరూన్ గ్రీన్, అల్జారీ జోసెఫ్, యష్ దయాల్, టామ్ కర్రాన్, లూకీ ఫెర్గూసన్, స్వప్నిల్ సింగ్, సౌరవ్ చౌహాన్.



# బుమ్రాకు విశ్రాంతి అవసరం

## లేకపోతే బుమ్రా కెరీర్‌కే ప్రమాదం: మెక్‌గ్రాత్

మరో రెండు రోజుల్లో ఐపీఎల్ ప్రారంభంకానున్న నేపథ్యంలో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గురించి ఆస్ట్రేలియా దిగ్గజ బౌలర్ మెక్గ్రాత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బుమ్రాకు విశ్రాంతి అవసరమని, అవిరామంగా క్రికెట్ ఆడితే అతని కెరీర్కే ప్రమాదరకరమని మెక్గ్రాత్ పేర్కొన్నాడు. ఐపీఎల్లో ముంబై ఇండియన్స్ తరఫున బుమ్రా ప్రాతినిథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ముంబై టైటిల్ విజయాల్లో బుమ్రాది కీలక పాత్ర. అయితే గత ఐపీఎల్ సీజన్లో బుమ్రా ఆడలేదు. వెన్నెముక గాయంతో అతడు తప్పుకున్నాడు. అప్పటికీ బుమ్రా ఫిట్నెస్ సాధించాడని, కానీ వన్డే వరల్డ్ కప్ను దృష్టిలో పెట్టుకుని బుమ్రాని విశ్రాంతి తీసుకోమని బీసీసీఐ సూచించిందని కథనాలు వచ్చాయి బీసీసీఐ తీసుకున్న ఆ నిర్ణయం సత్ఫలితాన్నిచ్చింది. వరల్డ్ కప్ ఫైనల్కు టీమిండియా చేరడంలో 20 వికెట్లతో బుమ్రా ప్రధాన పాత్ర పోషించాడు. కానీ మరో రెండు నెలల్లో టీ20 వరల్డ్ కప్ జరగనుంది. ఐపీఎల్ ముగిసిన వారం రోజుల్లోపే మెగాటోర్నీ ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో బుమ్రా గురించి మెక్గ్రాత్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "బుమ్రా వంటి ఫాస్ట్ బౌలర్కు విశ్రాంతి అవసరం. ఎందుకంటే అతడు ప్రతిబంతిని తీవ్రతతో బౌలింగ్ చేస్తాడు. విస్తృతమైన ప్రయత్నంతో బౌలింగ్ చేసే అతడికి విరామం కావాలి. కానీ అతడు ఆటను అలానే కొనసాగిస్తే శరీరంపై భారం పడుతుంది. బౌలింగ్ యాక్షన్పై ప్రభావం చూపుతుంది. అంతేగాక అతడు గాయపడే అవకాశాలు ఉంటాయి. గతంలో కూడా అతడు ఇదే ఇబ్బంది ఎదుర్కొన్నాడు" అని మెక్గ్రాత్ తెలిపాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ జట్టుతో బుమ్రా ఇంకా చేరలేదు. ఇటీవల ఇంగ్లండ్ సిరీస్లో పాల్గొన్న బుమ్రా ప్రస్తుతం కుటుంబంతో సమయాన్ని గడుపుతున్నాడు. అయిదు టెస్టుల సిరీస్లో ఓ టెస్టు మినహా మిగిలిన మ్యాచ్లన్నీ ఆడాడు. 19 వికెట్లు సత్తాచాటాడు. కాగా, గురువారం బుమ్రా ముంబై జట్టుతో చేరే అవకాశం ఉంది. మార్చి 24న ముంబై తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్తో తలపడనుంది. మార్చి 22న ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభమ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పోటీపడనున్నాయి.



## పోటీ ఎక్కువగా ఉండటం వల్ల

# టీమ్‌లో రెగ్యులర్‌గా చోటు సంపాదించలేకపోయా

మరో రెండు రోజుల్లో ఐపీఎల్ సందడి మొదలుకానుంది. మార్చి 22న ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. తొలి సీజన్లో టైటిల్ను దక్కించుకున్న రాజస్థాన్ రాయల్స్ మరోసారి ట్రోఫీని ముద్దాడాలని ఈసారి కసిగా బరిలోకి దిగుతోంది. అయితే జట్టులో స్టార్ ఆటగాళ్లకు కొదవ లేకపోయినా గత 15 సీజన్లలో ఒక్కసారి కూడా ఛాంపియన్గా నిలవలేకపోయింది. 2023లో ప్లేఆఫ్స్కు కూడా చేరలేకపోయింది. పాయింట్ల పట్టికలో అయిదో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సీజన్లో యువ ప్లేయర్లు ఫామ్లో ఉండటం రాజస్థాన్ రాయల్స్కు సానుకులాంశంగా మారింది. యశస్వీ జైస్వాల్, ధ్రువ్ జురెల్ జట్టుకు ప్రధానబలంగా మారారు. అయితే కెప్టెన్ సంజు శాంసన్పై బాధ్యతలు మరిన్ని పెరిగాయి. జట్టుకు నాయకత్వం వహిస్తూనే శాంసన్ తన ఫామ్ను నిరూపించుకోవాల్సి ఉంది. జూన్లో జరగనున్న టీ20 ప్రపంచకప్లో భారత జట్టులో చోటు దక్కించుకోవాలంటే శాంసన్కు ఈ సీజన్ ఎంతో కీలకం. 29 ఏళ్ల సంజు శాంసన్ 2015లో అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేశాడు. కానీ ఇప్పటికీ జట్టులో రెగ్యులర్ ప్లేయర్గా కొనసాగలేకపోతున్నాడు. జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోలేకపోతున్నాడు. దీనిపై శాంసన్ స్పందించాడు. టీమిండియాలో చోటు కోల్పోవడం గురించి మాట్లాడాడు.

జాతీయ జట్టులో కొనసాగాలంటే ప్రత్యేకంగా ఏదైనా సత్తాచాటాలని, అంతేగాక దేశంలో ఉన్న విపరీతమైన పోటీ వల్ల టీమ్లో రెగ్యులర్గా చోటు సంపాదించలేకపోయానని శాంసన్ తెలిపాడు. "ప్రపంచంలో అత్యుత్తమ దేశానికి క్రికెట్ ఆడుతున్నాం. వరల్డ్లోనే భారత్ నంబర్ వన్. దేశంలో ఎంతో మంది ప్లేయర్లు ఉన్నారు. ఎంతో టాలెంట్ ఉంది. అందులో కేరళ నుంచి వచ్చిన నేనూ ఒక్కడిని.

టీమిండియాలో స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలంటే ప్రత్యేకంగా ఏదైనా చేయాలి. బ్యాటింగ్లో నా శైలిలో ఆడాలని భావిస్తా. తొలి బంతిని అయినా సిక్సర్గా బాదడానికి ట్రై చేస్తా. సిక్సర్ సాధించడానికి పది బంతులు వరకు ఎందుకు ఎదురుచూడాలి? నా ఆలోచన ఇలానే ఉంటుంది. కాస్త భిన్నంగా ఆలోచిస్తా. అదే నా పవర్ హిట్టింగ్కు కారణం.



సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
గురువారం
21 మార్చి 2024



# సూర్య సినిమా



# ఓం భీమ్ బుష్

## అవుట్ అండ్ అవుట్ హిలేరియస్ ఎంటర్ టైనర్

శ్రీహీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్- ఎంటర్టైనర్ 'ఓం భీమ్ బుష్' తో ప్రేక్షకులని అలరించబోతున్నారు. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. 'ఓం భీమ్ బుష్' మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. చాలా ఆనందంగా వుంది. ఇందులో చాలా కొత్త పాయింట్, ఐడియా చెప్పడం జరిగింది. ఇప్పటివరకూ ఎవరూ టచ్ చేయని పాయింట్. చాలా సార్లు కొత్త పాయింట్ దొరికినప్పుడు ఒకటే జోనర్ కి కట్టుబడి ఉండిపోతాం. అలా ఒకటే జోనర్ కి పరిమితం కాకుండా డిఫరెంట్ గా ప్రజెంట్ చేస్తూ కంప్లీట్ ఎంటర్ టైనర్ గా చేశాం. ఖచ్చితంగా అందరూ ఎంటర్ టైన్ అవుతారు.

వేము చెప్పే కొత్త పాయింట్ రివిల్ అయినవుడు ఆడియన్స్ తప్పకుండా ఎంటర్ టైన్ అవుతారు. ఆ సమయానికి కథలో మా పాత్రల పరిస్థితి ఎలా వున్నప్పటికీ సినిమా చూస్తున్న ఆడియన్స్ మాత్రం హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తారు. రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. అందులో ఒకటి ఇంగ్లీష్ లో వస్తుంది. అయితే నేను మాత్రం 'ఓం భీమ్ బుష్' వైపే వున్నాను. ఇది చాలా క్యాచి టైటిల్. చిన్నప్పుడు మనం మ్యాజిక్కులు చేయడానికి వాడే మంత్రం( నవ్వుతూ).నిర్మాత వంశీ గారు ఫస్ట్ కట్ చూసి 'ఓం భీమ్ బుష్' పేరే ఫిక్స్ అయిపోదాం అన్నారు. అలా 'ఓం భీమ్ బుష్'నే ఫైనల్ చేశాం. టైటిల్ కి ఇంత మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. టైటిల్స్ విషయంలో నేను ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాను. సినిమాని ముందు ప్రేక్షకుల దగ్గరకి తీసుకెళ్ళేది అదే కదా. పాయింట్ పరంగా చూసుకుంటే 'ఓం భీమ్ బుష్'లాంటి పాయింట్ ఇప్పటివరకూ రాలేదు.

## ఆయ్ తొలి పాట విడుదల

ఎన్నో సక్సెస్ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ 2 పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం.9గా రూపొందుతోన్న చిత్రం ఆయ్. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు.



టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. ఆయ్ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. రీసెంట్‌గా టైటిల్ రివీల్‌కు సంబంధించిన కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవటమే కాకుండా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్‌ను రాబట్టుకుంది.. అలాగే ఫస్ట్ లుక్కి కూడా మంచి స్పందన వచ్చిం ది. ప్రమోషన్స్‌లో మరింత వేగాన్ని పెంచుతూ ఈ చిత్రం నుంచి అందరినీ ఆకట్టుకునేలా మెలో డి ఆఫ్ ది సీజన్ అనిపించేలా సూఫియానా.. అనే పాటను మేకర్స్ విడుదల చేయగా పాట అందరినీ ఆకట్టుకుంటోంది.

## షాహిద్ కపూర్ అశ్వత్థామ ది సాగా కంటిన్యూస్

మన పురాణాల్లోని అద్భుతమైన పాత్రను ఈ ఆధునిక యుగానికి పరిచయం చేసేందుకు, థ్రిల్లింగ్ జర్నీని ప్రేక్షకులను ఇచ్చేందుకు పూజా ఎంటర్‌టైన్మెంట్ సిద్ధమవుతోంది. షాహిద్ కపూర్ హీరోగా.. ఈ మాగ్నమ్ ఓపస్‌ను సచిన్ రవి తెరకెక్కిస్తున్నారు. ఊహకు, వాస్తవాలకు మధ్య ఉండే అద్భుతమైన కథను, గాథను 'అశ్వత్థామ ది సాగా కంటిన్యూస్' చూపించబోతోన్నారు. అశ్వత్థామ ది సాగా కంటిన్యూస్ అనే ఈ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ ఇలా ఐదు భాషల్లో రానుంది. ఈ చిత్రం మహాభారతంలోని చిరంజీవి అయిన ఓ యోధుడు (అశ్వత్థామ) కథను చెప్పబోతోంది. ఇప్పటికీ అశ్వత్థామ బతికే ఉన్నారని నమ్ముతుంటారు. వేగవంతమైన సాంకేతిక పురోగతులు, అద్భుతమైన సామర్థ్యాలతో పరిగెడుతున్న ఈ ప్రస్తుత యుగంలో, అశ్వత్థామ ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటాడు అనేది చూపించ బోతోన్నారు.



## కారుణ్య శ్రేయాన్స్ ఫిలింస్ బ్యానర్‌పై కొత్త సినిమా



క్రిస్పి సస్పెన్స్ థ్రిల్లర్ సబ్జెక్టుతో, కారుణ్య శ్రేయాన్స్ ఫిలింస్ బ్యానర్పై, పోతురాజు నర్సింహారావు, కందిమల్ల సాయి తేజ నిర్మాణంలో, ఊర శ్రీనివాస్ దర్శకత్వంలో ప్రొడక్షన్ నం.1 చిత్రం పూజ కార్యక్రమాలతో ప్రారంభమైంది. యస్వంత్, సాయితేజ, అరుషి, నిఖిల హీరోలు హీరోయిన్లుగా నటించే ఈ సినిమా ప్రారంభోత్సవం హైదరాబాద్ ఫిలించాంబర్లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ న్యూస్ ఛానల్ సీఈఓ కంది రామచందర్రెడ్డి గౌరవ దర్శకత్వం వహించగా, నిర్మాత తుమ్మలపల్లి క్లాప్ కొట్టారు, రచయిత బిక్కి కృష్ణ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా వారు చిత్ర యూనిట్ కి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా చిత్ర నిర్మాత పోతురాజు నర్సింహారావు మాట్లాడుతూ.. మా అబ్బాయి హీరోగా చేస్తున్నాడు. అందరి సహకారం ఉండాలి. కొత్త తరం నటులను ఆశీర్వదించండి. డైరెక్టర్ ఊర శ్రీనివాస్ మాట్లాడుతూ.... మా సస్పెన్స్ థ్రిల్లర్ అందరిని ఆకట్టుకుంటుంది. త్వరలో ఫస్ట్ షెడ్యూల్ స్టార్ అవుతుందని అన్నారు.

## అరుణ్‌ఆదిత్య అప్సర రాణి జంటగా

అరుణ్ ఆదిత్య - అప్సర రాణి జంటగా, వినూత్న సెల్యూలాయిడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్పై కృష్ణబాబు దర్శకత్వంలో కొత్త సినిమా ప్రొడక్షన్ నం.1 ప్రారంభోత్సవ కార్యక్రమం ఫిలింనగర్ దైవ సన్నిధానంలో జరిగింది. జస్ట్ ఎంటర్‌టైన్మెంట్స్ సమర్పణ.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ వి. సముద్ర తొలిషాట్కు గౌరవ దర్శకత్వం వహించగా, ప్రముఖ రైటర్ పరుచూరి గోపాలకృష్ణ హీరోయిన్పై క్లాప్ కొట్టారు. తొలిషాట్‌కు సంగీత దర్శకురాలు యం యం శ్రీలేఖ కెమెరా స్విచ్చాన్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణబాబు మాట్లాడుతూ.. "సినిమా ప్రారంభోత్సవం ఒక పండగగా జరగడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు ధన్యవాదాలు. ఏప్రిల్ 20 నుంచి 10 రోజుల పాటు షెడ్యూల్ చేస్తాం. సబ్జెక్టు బాగా వచ్చింది. అరుణ్ ఆదిత్య అప్సరరాణి జంటగా చేస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా అందరికి నచ్చుతుంది. త్వరలోనే ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేస్తాం.." అని తెలిపారు. అప్సరరాణి మాట్లాడుతూ... "మంచి రోజు మంచి సినిమా ప్రారంభమైంది. సంతోషంగా ఉంది. నా కెరీర్‌కు ఈ సినిమా మంచి హెల్ప్ అవుతుందన్న నమ్మకంగా ఉంది. నాకు అవకాశం ఇచ్చిన ప్రొడ్యూస ర్‌కు, డైరెక్టర్‌కు ధన్యవాదా లు.." అని తెలిపారు.



## నీదారే నీ కథ మూవీ టీజర్

జె.వి ప్రొడక్షన్స్ బ్యానర్ పై వంశీ జొన్నలగడ్డ నిర్మాతగా, దర్శకుడుగా వ్యవహరిస్తూ తేజేష్ వీర, శైలజ సహనిర్మాతలుగా ప్రియతమ్, అంజన, విజయ్, అనంత్, వేద్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న సినిమా నీ దారే నీ కథ టీజర్ లాంచ్ ఈవెంట్ తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ గారు, సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారు మరియు క్రిటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ గారు చేతుల మీదుగా చాలా ఘనంగా జరిగింది. మొత్తం కొత్త టీం తో ఈ ఈవెంట్ ని ఇన్నోవేటివ్ గా కొత్తగా చేశారు. మ్యూజిక్ బ్యాక్ డ్రాప్ తో మొత్తం కొత్త వాళ్ళతో ఈ సినిమా యువతను ఆకట్టుకునే విధంగా ఉండబోతోంది. నిర్మాత తేజేష్ మాట్లాడుతూ : ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా ముగ్గురు కొత్త వాళ్ళం అందరూ కొత్త టీం తోనే ఈ సినిమాని నిర్మిస్తున్నాం. ఇది మా మొదటి సినిమా అయినా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా చాలా కొత్తగా మీ ముందుకు తీసుకొస్తున్నాం. తర్వాత వచ్చే సిని మాలు కూడా అంతే కొత్తగా ఉంటాయి. మాకు బ్యాక్ బోన్ సపోర్ట్ ఏమీ లేదు. మీ మీడియానే మాకు పెద్ద సపోర్ట్. మాకు మొదటి సినిమా అయినా ఇంత సపోర్ట్ చేస్తున్నా ప్రింట్ మరియు టెలివిజన్ మీడియాకు ప్రత్యేక కృఎతజ్ఞతలు అదేవిధంగా మమ్మల్ని సపోర్ట్ చేసి ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ గారికి మరియు క్రిటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ గారికి మరియు సీనియర్ జర్నలిస్ట్ ప్రభుగారికి ప్రత్యేక కృతజ్ఞతలు. నిర్మాత శైలజ జొన్నలగడ్డ గారు మాట్లాడుతూ : సినిమా మీద ఉన్న ప్యాషన్ తో ఈ సినిమాని నిర్మించాం. మంచి టెక్నికల్ వాల్యూస్ తో మ్యూజిక్ బ్యాక్ డ్రాప్ తో యువతను ఆకట్టుకునే విధంగా ఈ సినిమా ఉండబోతుంది. బుడాపెస్ట్ లో చేసిన మ్యూజిక్ ఆర్కెస్ట్రా థీమ్ సినిమాకి హైలైట్‌గా నిలుస్తుంది. అదేవిధంగా సినిమాటోగ్రఫీ హాలీవుడ్ నుంచి అలెగ్జాండర్ మ్యూజిక్ ఆర్కెస్ట్రా బుడాపెస్ట్ ఆర్కెస్ట్రా గతంలో మిషన్ ఇంపాజిబుల్, పరసైట్, స్క్విడ్ గేమ్ వంటి చిత్రాలకు ఆర్కెస్ట్రా అందించిన టీం అదేవిధంగా బాలీవుడ్ కి సంబంధించిన మ్యూజిషియన్స్ తో చాలా గ్రాండ్ గా చేసాం.



## బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్ చరణ్



ఆర్ఆర్ఆర్తో పాన్ ఇండియా రేంజ్లో సెన్సేషనల్ క్రియేట్ చేసిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా.. తొలి చిత్రం ఉప్పెనతో బ్లాక్ బస్టర్ సాధించిన బుచ్చిబాబు సానా కాంబినేషన్లో భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 16 బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో రామ్చరణ్ జతగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో సినిమా తెరకెక్కుతుంది. బిజినెస్‌లో తనదైన గుర్తింపు సంపాదించుకున్న నిర్మాత వెంకట సతీష్ కిలారుకి సినిమా రంగం అంటే ఎంతో ఆసక్తి. ఆ అభిరుచితోనే ఆయన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థతో కలిసి చాలా ఏళ్లుగా ట్రావెల్ అవుతున్నారు. తాజాగా 16 వంటి భారీ చిత్రంతో నిర్మాతగా ఆయన పరిచయం అవుతుండటం విశేషం. ఆర్సి 16 ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెగా స్టార్ చిరంజీవి, స్టార్ డైరెక్టర్ శంకర్, స్టార్ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, బోనీ కపూర్, ఎ.ఆర్.రెహమాన్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానా, చిత్ర సమర్పకులు సుకుమార్, దిల్ రాజు, శిరీష్, సాహూ గారపాటి, రామ్ ఆచంట, ఎమ్మెల్యే రవి గొట్టిపాటి, నాగవంశీ తదితరులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి మెగాస్టార్ చిరంజీవి క్లాప్ కొట్టగా బోనీ కపూర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ చేతుల మీదుగా చిత్ర యూనిట్ స్క్రిప్టును అందుకున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానా మాట్లాడుతూ చిరంజీవిగారికి, మా గురువుగారు సుకుమార్గారికి, ఇక్కడకు వచ్చిన పెద్దలందరికీ థాంక్స్. రంగస్థలం సినిమాకు నేను సుకుమార్ గారి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్ చేశాను. నాపై నమ్మకంతో చరణ్గారు నాకు అవకాశం ఇచ్చారు. దీన్ని నేను సరిగ్గా వినియోగించుకుంటాను. ఈ సినిమాకు ఎ.ఆర్.రెహమాన్గారు మ్యూజిక్ అందిస్తున్నారు. నా రెండో సినిమాకే నా కల నేరవేరుతుందని అనుకోలేదు. అయితే చరణ్‌గారు, సుక్కుగారు, నవీన్‌గారు, రవిగారు, సతీష్‌గారి వల్ల నా కల నేరవేరింది. అందరికీ మంచి సినిమా అవుతుంది. ఈ సినిమా జరగటానికి ప్రధాన కారణం మా గురువుగారు సుక్కుసార్. అందరికీ థాంక్స్ అన్నారు.

## కన్నప్ప కామిక్ బుక్ విడుదల

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప రెండో షెడ్యూల్ను ఇటీవలె పూర్తి చేశారన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ను త్వరలోనే ప్రారంభించనున్నారు. వెండితెరను మించిన కొత్త క్రియేటివ్ వెంచర్ను ఆవిష్కరించాడు విష్ణు మంచు. తన తండ్రి మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా మార్చి 19న కన్నప్ప స్టోరీ బుక్ వాల్యూమ్ 1ని లాంచ్ చేశారు. ఇది భక్త కన్నప్ప పురాణ కథను కామిక్ రూపంలో చూపిస్తుంది. ఈ వినూత్న ప్రాజెక్ట్ కన్నప్ప కథను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. కన్నప్ప కామిక్ బుక్ వాల్యూమ్ 1 ద్వారా భక్తి, త్యాగం వంటి భావనలు అందరికీ తెలుస్తాయి. ఇందులో కన్నప్ప సాహసం, భావోద్వేగం, ఆధ్యాత్మిక భావనలను చూపించనున్నారు. ఈ కామిక్ వుస్తకంతో విష్ణు మంచు భక్త కన్నప్ప చరిత్రను ఈ తరానికి అందు బాటులో ఉంచాలని లక్ష్యంగా పెట్టుకు న్నారు. సాంస్కృతిక వారస త్వంతో వినోదాన్ని మిళితం చేయడం ద్వారా, కన్నప్పపై ఆసక్తిని రేకెత్తించడానికి, కన్నప్ప పట్ల భక్తిని ప్రేరేపించడానికి ప్రయత్నించారు. కన్నప్ప స్టోరీ బుక్ వాల్యూమ్ 1 విడుదల అనేది భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని మాత్రమే కాకుండా, కన్నప్ప కథపై విష్ణు మంచు నిబద్ధతను కూడా ప్రదర్శించింది. ఇన్ స్టాగ్రాంలో డిఎమ్ చేసిన వారికి, వారి చిరునామాను మెసెజ్ చేసిన వారికి ఉచితంగా పుస్తకాలు అందుతాయి. ఈ మేరకు విష్ణు మంచు మాట్లాడుతూ.. ఈ కథ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని నేను కోరుకున్నాను. కామిక్ వుస్త కం.. సినిమాలానే ఉంటుంది. నేను చదివిన అత్యంత ఉత్తేజకరమైన కథను ప్రపం చానికి తెలియజేయాలనేది నా కల. యువత ఈ కథను, చరిత్రను తెలుసుకోవాలని అనుకున్నాను. మన చరిత్ర, మన మూలాలను తెలుసుకు నేలా చేయడంలో ఇది గొప్ప ప్రారంభం అని నేను భావించాను. ఇది నేను డబ్బు కోసం చేస్తున్న పని కాదు. ఈ కథ నా మనసుకెంతో దగ్గరైంది. కన్నప్ప భక్తి భావాన్ని ప్రపంచ మంతా తెలుసుకోవాలని అనుకుంటున్నాను అని అన్నారు.



## దిల్‌రాజు ప్రొడక్షన్స్‌లో సుహాస్



గత ఏడాది బలగం వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ చిత్రాన్ని నిర్మించిన ప్రెస్టీజియస్ బ్యానర్ దిల్‌రాజు ప్రొడక్షన్స్ ఇప్పుడు క్రేజీ చిత్రాలను నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలను రూపొందిస్తోన్న ఈ నిర్మాణ సంస్థలో డిపరెంట్ రోల్స్‌తో మెప్పిస్తూ వెర్సటైల్ యాక్టర్‌గా పేరు తెచ్చుకున్న సుహాస్ హీరోగా ఓ సినిమాను నిర్మిస్తున్నారు. దిల్‌రాజు ప్రొడక్షన్ బ్యాన ర్‌లో ప్రొడక్షన్ నెం.4గా గత ఏడాది డిసెంబర్‌లో ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభమైంది. సుహాస్ జతగా సంకీర్తన విపిన్ నటిస్తుంది. నిర్మాత శిరీష్ సమ ర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షితా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సలార్ చిత్రానికి డైలాగ్ రైట ర్‌గా వర్క్ చేసిన సందీప్ రెడ్డి బండ్ల ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. లేటెస్ట్ చిత్ర యూనిట్ ఈ సినిమా రిలీజ్ డేట్ను ప్రకటించింది. 'అందరూ మెచ్చే వినోదం ప్రారంభం అవుతుంది. మీ క్యాలెండర్లో మే 24ని గుర్తు పెట్టు కోండి. దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌లో నాలుగో చిత్రంలో నేను నటిస్తున్నాను. మేం అద్భుతమైన కామెడీతో వేడి పుట్టించటానికి సిద్ధంగా ఉన్నాం' అని సుహాస్ పేర్కొన్నారు. ఈ చిత్రం మే 24న థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. దీనికి సంబంధించిన పోస్ట ర్‌ను చిత్ర యూనిట్ విడుదల చసింది. అందులో చిన్న పాట మహిళ న్యాయమూర్తిగా కనిపిస్తోంది.

## పారిజాత పర్వం టీజర్



చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలలో వనమాలి క్రియేషన్స్ బ్యానర్ పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ పారిజాత పర్వం. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ టీజర్ ని విడుదల చేశారు. చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్.. ఇలా సినిమాలోని ప్రధాన పాత్రలని పరిచయం చేస్తూ ప్రారంభమైన టీజర్ చాలా ఆసక్తికరంగా వుంది. యాక్షన్, డ్రామా, ఫన్ ఇలా అన్నీ ఎలిమెంట్స్ తో టీజర్ ప్రేక్షకులని అలరించింది. టీజర్ చివర్లో వైవా హర్ష చెప్పిన డైలాగ్ నవ్వులు పూయించింది. చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్ పాత్రల ప్రజెన్స్ చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. సునీల్ చేతిపై జై చిరంజీవా అనే టాటూ ప్రత్యే కంగా ఆకర్షించింది.
దర్శకుడు సంతోష్ కంభంపాటి హిలేరియస్ క్రైమ్ కామెడీని ప్రేక్షకులకు అందించబో తున్నా రని టీజర్ చూస్తే అర్థమౌతుంది. టీజర్ కి కంపోజర్ రీ అందించిన నేపథ్య సంగీతం చాలా గ్రిపింగ్ గా వుంది. బాల సరస్వతి కెమరామెన్ పనితనం బ్రిలియంట్ గా వుంది. విజువల్స్, నిర్మాణ విలవలు ఉన్నతంగా వున్నాయి.
సశాంక్ వుప్పుటూరి ఎడిటర్ గా ఉపేందర్ రెడ్డి ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి అనంత సాయి సహా నిర్మాత. ఏప్రిల్ 19న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.